ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

23-1-2023 సోమవారం సంపుటి : 28 సంచిక : 353, పేజీలు : 10+4 వెల : 6.50


అసోం సిఎంకు షారుఖ్ ఫోన్

మోడీ సెక్యూరిటీలోకి బోగస్ ఎన్ఎస్‌జి గార్డు

5లో



కోనసీమ ప్రాంతంలో ప్రాచుర్యం పొందిన ప్రభల తీర్థం

## గణతంత్ర ఉత్సవాలకు 'ప్రభల తీర్థం'

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు మన పల్లె సం ప్రదాయాలకు, ఆచారాలకు అద్దం పట్టే ప్రభల తీర్థం ఒక శకటంగా ఎంపికైంది. అంబేద్కర్ కోనసీమలో సంక్రాంతి సందర్భంగా ప్రజలంతా వర్గ,వర్ణ సామాజిక రహితంగా పాలు పంచుకునే ఉత్సవం ప్రభల తీర్థం, ప్రభలన్ని మన ప్రకృతిని, సంప్రదాయక కళానైపుణ్యాన్ని ప్రతిబింబిస్తూ, మూర్తిత్వాన్ని సజీవకతను నిస్తూ తీర్థంలో పాల్గొంటాయి. ఈ ఏడాది రిపబ్లిక్ ఉత్సవాల సందర్భంగా ఢిల్లీలో జరిగే శకటాల ప్రదర్శనకు ప్రభ తీర్థం ఎంపికైంది.మొత్తం 17 శకటాలు గణతంత్ర ఉత్సవ కార్నివాల్‌కు ఎంపికైతే అందులో మన ప్రభల తీర్థం ఉండటంవిశేషం. సంక్రాంతి ఉత్సవాల ఇతివృత్తంగా, సహస్ర వృత్తుల సంఘటిత జీవనానికి ఈ శకటం ఆనవాలు.దగ్గర చూస్తే ప్రభ పారవశ్యానికి లోను చేస్తోంది.గణతంత్ర ఉత్సవాల్లో ప్రభల తీర్థం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కోనసీమ సంప్రదాయానికి కాదు,మొత్తం ఉమ్మడి తూర్పుగోదావరిలో ప్రభలతీర్థాలను తీసుకుని వెళ్లడం ఆనవాయితీ.

# నిరుద్యోగానికి ఇక ఫుల్‌స్టాప్

### ● రాష్ట్రంలో మానవవనరుల సద్వినియోగానికి అధిక ప్రాధాన్యం ● యువత ప్రతిభకు తగిన గుర్తింపు ● కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు: సిఎం జగన్



**విజయవాడ. జనవరి22, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మానవవనరులను సద్వినియోగం చేసే దిశలో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకుని వస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో ప్రపంచ దేశాల్లో ఉత్పత్తి అయ్యే యాంత్రీక,సాంకేతిక పరికరాలను కేవల అక్షర జ్ఞానం లేకున్నా ఒక్కసారి చూసి,తిరిగి రూపొందించగలిగే యువ పనితనపు నేర్పరులున్నారు, అటువంటి వారు తగిన అవకాశాలు లేక నిస్పృహ, నైరాశ్యానికి లోనవుతున్న పరిస్థితులున్నాయన్నారు. ఇక పరిస్థితి ఉండదన్నారు. పని నిపుణత ఉన్న వారికి మరింతగా శిక్షణను ఇస్తామన్నారు. సుశిక్షితులైన ఈ మానవ వనరులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పూర్తిగా నియంత్రిస్తామన్నారు. మహిళా సాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

నూతన పారిశ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించామన్నారు. ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు, పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం, అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం,వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ మానవ వనరులను, పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు.

స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒకనిర్దిష్ట కార్యచరణ ఉండాల న్నారు. సిల్క్ డెవలప్‌మెంట్ కళాశాలల కోసం ఇప్పటి వరకు 20స్థలాలను గుర్తించినట్లు సిఎం జగన్మోహనరెడ్డికి అధికారులు వివరించారు. వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నాయ ఉపాధి కోర్సులు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా 162 కోర్సులకి పైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్, 35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలపై సర్వేచేసి దాని ప్రకారం కోర్సులను

≫2

## సలహాదారులకు ఇక స్వస్తి!

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నలుగురైదుగురుకు మించి సలహాదారులను ఉంచి మిగిలిన వారిని తొలిగించే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో 40-50 మంది వరకు సలహాదారులు భారీవేతనాలపై పని చేస్తున్నారు. వీరిలో 4-6 మాత్రమే ప్రభుత్వానికి కొన్నిరంగాలకు మధ్య వారధులుగా తీసుకుంటున్నారు. పోనీ సలహదారుల పదవులు రాజకీయ పునరావాసాలను అనుకుంటే కొన్ని విభాగాలపై కనీస పరిజ్ఞానంలేని వారుంటున్నారు. ప్రభుత్వంనుంచి వేతనం తీసుకోవడం, ఇతర సదుపాయాలు,విఐపి ట్రీట్‌మెంట్‌లు తప్పించి వారి వల్ల ప్రభుత్వానికి ఒరిగిందిలేదు, ట్రబుల్ షూటరులైన, ఇతర కీలక పరిస్థితుల్లో నైనా ప్రభుత్వానికి 4-6గురు ఉపయోగ పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో దేవాదాయ శాఖకు సలహదారులను నియమించడంపై హైకోర్టులో కేసు నడు

≫2

# నిధులు కేంద్రానివి.. సోకులు రాష్ట్రానివి!



ఆదివారం పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి దేవాన్ష్ చౌహాన్

### కేంద్ర సమాచార శాఖ మంత్రి దేవాన్ష్ చౌహాన్

**పుట్టపర్తిటౌన్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పథకాలకు మరియు సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంటే రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తమ పేర్లతో ప్రచారం చేసుకుంటున్నదని కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి దేవాన్ష్ చౌహాన్ పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తిలోని సాయి అరామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో తనకు పలు విషయాలు తెలిశాయని, కేంద్రం మంజూరు చేస్తుంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రి పేరు మార్చి తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారే కానీ, చేస్తున్న అభివృద్ధి ఏమీ లేదన్నారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు, దిగువ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధికి ఏమాత్రం పొంతన లేదని, గరీబ్ కళ్యాణ్ ద్వారా ఒక్కొక్క ఇంటికి రూ.1,80,000లను కేంద్ర మంజూరు చేస్తుంటే వాటిని తాము అమలు చేస్తున్నట్లు జగనన్న గృహాల పేరు పెట్టుకోవడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఆరోగ్య సురక్ష బీమా క్రింద కేంద్రం రూ.5 లక్షలు ఇస్తుండగా, తమ పథకమని చెప్పుకోవడం సమంజసంగా లేదని, అన్నయోజన ద్వారా ఉచిత బియ్యం ఇస్తుంటే రాష్ట్రం ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ పంపిణీలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు.

కేంద్రం ఇస్తున్న నిధులు ప్రక్కదారి పడుతున్నాయని, శ్రీసత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి వందల కోట్లు కేంద్రం మంజూరు చేస్తే స్థానిక ప్రజా ప్రతినిధులు, తమ పథకాలుగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. వాలంటీర్ల ముసుగులో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నాశనం చేస్తున్నదని, అన్ని రకాలుగా ప్రజలను ప్రక్కదోవ పట్టిస్తోందన్నారు. రాష్ట్రంలో వాలంటీర్లు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలుగా మారారని, ప్రభుత్వం ద్వారా జీతాలు చెల్లిస్తుంటే పార్టీ కార్యక్రమాలకు వినియోగించు కుంటున్నారన్నారు. భారతీయ

≫2

## ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక మరో పదేళ్లు

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ సంక్షేమానికి ప్రత్యేక ఉప ప్రణాళిక (సబ్‌ప్లాన్)ను అమలు చేస్తోంది. పదేళ్ళుగా అమలు ఉన్న ఈ ప్లాన్‌ను మరో పదేళ్ల పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ ప్రణాళిక ద్వారా ఎస్సీ,ఎస్టీ పథకాలకు ప్రత్యేకించి నిధులు కేటాయిస్తారు. సంబంధిత సంక్షేమానికి వినియోగిస్తారు.గడువు ముగిసిన తరుణంలో ప్రణాళిక అమలును పొడిగించాలనే డిమాండ్‌లు సర్వత్రా వస్తున్న తరుణంలో సీఎం జగన్ సానుకూలరీతిలో స్పందించారు. ఈమేరకు ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ పొడిగిస్తూ తాజా ఆర్డినేన్స్‌ను ఏపీ ప్రభుత్వం జారీ చేసింది. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్‌ద్వారా నిధుల ప్రణాళిక, కేటాయింపు, వినియోగం ప్రభుత్వం చేయనున్నది. ఎస్సీ,ఎస్టీ సంక్షేమానికి ప్రత్యేక ఉప ప్రణాళికను అమలును మరో 10ఏళ్లు పెంచడం పట్ల వైఎస్సార్సీ రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షుడు,ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్ హర్షం వ్యక్తం చేసారు. పేద వర్గాల పట్ల ముఖ్య మంత్రి ప్రేమాపాయ్యతకు ఇది చిహ్నామని తెలిపారు.

## 'అమృత్' కింద పట్టణాలు, నగరాల్లో 239 ప్రాజెక్టులు

**విజయవాడ, జనవరి22, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.3,151 కోట్లతో 239 ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి సిఎం జగన్ ప్రభుత్వం పరిపాలనానుమతులను మంజూరు చేసింది. అమృత్-2.0 పథకం తొలి విడుతలో రాష్ట్రంలోని 106 పురపాలక సంఘాలు నగర పాలక సంస్థల పరిధిలో, నగర పాలక సంసకథల పరిధిలలో ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తారు. ఇందుకు సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనానుమతులు మంజూరు చేసింది. మొత్తం ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని అందిస్తోంది, ప్రాజెక్టు వ్యయంలో కొంత కేంద్రం, కొంత రాష్ట్రం, కొంత పురపాలక/ నగర పాలక సంస్థలు భరించాలి.ప్రస్తుత ప్రాజెక్టుల వ్యయాన్ని అనుసరించి కేంద్ర వాటాగా నిర్మాణ నిధులు 1,065.59 కోట్లుగా ఇస్తోంది, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.1,189,80 కోట్లు

≫2

## కాలిఫోర్నియాలో కాల్పులు 10మంది మృతి

**లాస్ ఏంజెల్స్, జనవరి 22:** అమెరికాలో కాల్పుల ఘటన జరిగింది. లాస్ ఏంజెల్స్ సమీపం లోని మాంటేరీ పార్క్‌లో శనివారం రాత్రి 10గంటల సమయంలో ఓ వ్యక్తి విచక్షణా రహితంగా మెషీన్ గన్‌తో కాల్పులకు పాల్పడ్డాడు. చైనీయుల లూనార్ న్యూ ఇయర్ ఫెస్టివల్ వేడుకలో ఈ ఘటన జరిగింది. 10 మందికిపైగా మరణించగా, మరో ఆరుగురు గాయపడినట్లు స్థానిక మీడియా తెలిపింది. కాల్పులకు పాల్పడిన వ్యక్తినిఇంకా గుర్తించలేదు. ఘటన జరిగిన వీధిలో సియాంగ్ వాన్‌చాయి అనే వ్యక్తి రెస్టారెంట్‌ను నిర్వహిస్తున్నారు. రాత్రి ముగ్గురు వ్యక్తులు ప్రాణభయంతో రెస్టారెంట్లోకి వచ్చి తలుపులు వేసుకున్నారని, బయట నుంచి ఓ వ్యక్తి కాల్పులు జరిపాడని సియాంగ్ తెలిపారు.

# నిఘాపై నీలినీడలు!



### ఆలయంపై డ్రోన్ కెమెరా చిత్రీకరణ నిజమే..

### టిటిడిలో దుమారం రేపుతున్న వివాదం

### ఆంక్షలు సాధారణ ప్రజలకేనా? అని ప్రశ్నిస్తున్న భక్తులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** "చేతులు కాలాక ఆకులు పట్టుకున్న" చందంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయభద్రత విషయంలో అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాల్సిన నిఘాభద్రత విభాగం పనితీరు తీసికట్టుగాతయారైంది. మూడునాలుగు నెలలక్రిందట ఆలయంముందుభాగం, ఆలయాన్ని ఓ డ్రోన్ కెమెరా సాయంతో వీడియో చిత్రీకరించినా భద్రత సిబ్బంది కంటపడకపోవడం, గుర్తించి చర్యలు తీసుకోలేకపోవడం టిటిడి నిఘాభద్రత విభాగం సిబ్బంది పనితీరును వెక్కిరిస్తోంది. వీడియో సామాజిక మాధ్యమాల్లో ప్రచారమై హల్‌చల్ చేయడంతో వెంటనే మేలుకున్న నిఘా భద్రత విభాగం అధికారులు, ఈ వ్యవహారం సాధ్యం కాదని కొందరు, ఒకవేళ ఆలయాన్ని చిత్రీకరించినా పాత గూగుల్‌ఫోటోను 3డి మార్పుచేశారని ఇంకొందరు కప్పిపుచ్చుకునే రీతిలో వ్యాఖ్యలు చేశారు. మరీ ఏకంగా వీడియో ఘటనను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి పరిశీలిస్తున్నామని, తదుపరి చర్యలు తీసుకుంటామని ఏకంగా టిటిడి ముఖ్యనిఘాభద్రత అధికారి ప్రకటించడం మరీ విశేషం. ఆలయం ముందు భాగంలో, ఆలయంపై డ్రోన్‌కెమెరా ఎగిరినా కనిపెట్టలేని భద్రత సిబ్బంది ఉన్నారంటే వీరి ఆగడాలు, పనితీరు ఎక్కడ వరకు ఉందనేది ఆలోచనచేయాల్సిన అవసరం ఉందని శ్రీవారి భక్తులు కోరుతున్నారు. అయితే ఈ డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరణ గత ఏడాది అక్టోబర్‌లో బ్రహ్మోత్సవాలు ముగిసినతరువాత గానీ, నవంబర్ నెలలో గానీ చేపట్టి

≫2



నాగబాబు రోడ్లను పరిశీలిస్తున్న దృశ్యం

## రాష్ట్రంలో రోడ్లలా సర్కార్ దుస్థితి

### వైఎస్సార్సీ వ్యతిరేక శక్తులన్నీ కలవాలి: నాగబాబు

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి ఎలా ఉందో ప్రభుత్వ పాలన కూడా అలాగే ఉందని జనసేన పిఎసి సభ్యుడు నాగబాబు అన్నారు. అనంతపురంలో పర్యటనలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా తాడిపత్రి రహదారిని పరిశీలించారు. ధ్వంసమైన చెరువు కట్ట రోడ్డులో శ్రమదానం కోసం ఏర్పాటు చేస్తున్నారు. రోడ్డు మరమ్మత్తు శ్రమదానం కోసం నాగబాబు పిలుపునివ్వడంతో ప్రభుత్వ అధికారులు నిన్నటి నుంచి హడావిడిగా ధ్వంసమైన చెరువు కట్ట రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా నాగబాబు మీడియాతో మాట్లాడుతూ.. రోడ్డు ఎలా ఉన్నాయో.. రాష్ట్ర పరిస్థితి అలాగే ఉందని ఎద్దేవా చేశారు. జనసైనికులు రోడ్డు

≫2






జమ్మూలోని కతువా ప్రాంతంలో ఆదివారం భారత్ జోడో యాత్రలో పాల్గొన్న రాహుల్

# నిరుద్యోగానికి ఇక ఫుల్‌స్టాప్

≫ నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు.పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.సింగపూర్ పాలిటెక్నిక్,జీఐజెడ్,వాన్ హాల్ లారెన్‌స్టెన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్,డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామన్నారు.మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు.ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు. ఎంఓ యూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ, టీసీఎస్, ఐబీఎం, బియోకాన్, టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు. వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం,వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సిఎం వైఎస్ జగన్ సమావేశంలో అధికారులను ఆదేశించారు.ఆర్థికశాఖ అధికారులతో కూర్చుని నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేసుకుని పనులు సత్వరం జరిపించాలన్నారు.హైఎండ్ స్కిల్స్‌తో పాటు ప్రతి కాలేజీలో కుడా ఎసిలు, ప్లంబింగ్, భవన నిర్మాణం తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ప్రత్యేక హోదా కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు.తద్వారా భారీగా ఉద్యోగవకాశాలు వస్తున్నాయన్నారు.ఆ ప్రక్రియను కొనసాగిస్తునే యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు... కళాశాల విద్యను పూర్తి చేసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో, ఉపాధి అవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు,ఇందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.



భారతమాతకు మహా హారతి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎం.వెంకయ్యనాయుడు. చిత్రంలో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

# నిఘాపై నీలినీడలు!

≫ వుండవచ్చనే అనుమానాలు తిరుమలలో భద్రత విభాగాల్లో చర్చమొదలైంది. ఆలయం పరిసరాల్లో సామాన్యభక్తుల సంచారంపై సవాలక్ష ఆంక్షలు, కట్టుబాట్లు,నియంత్రణలు అమలుచేసి ఉనికిచాటుకునే విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం, ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి విభాగం సిబ్బంది డ్రోన్‌చిత్రీకరణపై బాధ్యత వహించేదెవరనేది కూడా సంచలనంగా మారింది. ఆలయంపై డ్రోన్ ఎగరవేసి ఆలయాన్ని పూర్తిస్థాయిలో చిత్రీకరించడం, రెండురోజుల క్రిందట సామాజిక మాధ్యమాల్లో వీడియో బయటకు రావడంతో తిరుమలలో మరోసారి భద్రత డొల్లతనం వివాదాస్పదంగా మారింది. సాక్షాత్తు అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు.. ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి నిలయమైన తిరుమల ఆలయ పరిసరాల్లోనేగాక సప్తగిరులపై ఎలాంటి డ్రోన్ కెమెరాలుగానీ, హెలికాప్టర్లు, విమానాలు ప్రయాణించరాదని నిబంధనలు అమలులో ఉన్నాయి. కేంద్రప్రభుత్వం ఆధీనంలోని విమానయాన శాఖ కూడా ఈ నిబంధనలు పాటిస్తోంది.

తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా కఠిన నిబంధనలు అమలవుతున్నాయి. ఆలయం ముందు పరిసరాల్లో భక్తుల సంచారం, ఎవరు ఎలావస్తున్నారనే గుర్తించడం అత్యాధునిక సిసికెమెరాలు డేగకళ్లతో పర్యవేక్షిస్తున్నాయి. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించినా, ఇంకా ఏదేని చిన్నపొరబాటుచేసినా వెంటనే సిసికెమెరాల్లో రికార్డయ్యి కొండపైనే పిఎసి4లో ఉన్న కేంద్ర కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని సిబ్బందికి సమాచారం చేరుతుంది. దీంతో వెంటనే సిబ్బంది ఆయా పరిసరాల్లో ఉన్న భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసి అవాంఛనీయఘటనలు, అభద్రతకు కారణమైన వారిని పట్టుకునే వీలుంటుంది. అయితే ఇటీవల కాలంలో ఆలయం ముందు భాగంలో కొందరు టిటిడి నిఘాభద్రత సిబ్బంది చూసీచూడనట్లు ఉదాసీనంగా వ్యవహరించడంతో ఆలయం ముందు పరిసరాల్లో అనధికార హాకర్లు వ్యాపారాలు సాగించుకుంటూన్నా, నిర్భయంగా ప్రైవేటు ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీస్తున్నా అడిగేవారే లేరంటే రాజకీయ ఒత్తిళ్ల ఏ మేరకు ఉన్నాయో వేరేచెప్పవలసిన అవసరం లేదు.

**డ్రోన్ చిత్రీకరణపై నిర్లక్ష్యానికి బాధ్యులెవరు!?**

ఎప్పుడో నాలుగునెలల క్రిందట తిరుమలలో తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన ఓసంస్థ ప్రతినిధి కిరణ్ అనేవ్యక్తి డ్రోన్‌సాయంతో ఆలయాన్ని చిత్రీకరించినట్లు, తాజాగా అతని సామాజిక మాధ్యమం నుంచి వీడియో బయటకు రావడంతో ఈ తతంగం అతనే చేశాడనే అనుమానాలతో నిర్ధారణకు వచ్చారు. అయితే ఆదివారం సాయంత్రానికి డ్రోన్ చిత్రీకరణ నిజమేననే వార్తలు కూడా వెలుగుచూస్తున్నాయి. దీంతో ఇప్పటికే తిరుమల 1టౌన్‌పోలీసులకు టిటిడి విజిఒ బాలిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై సిఐ జగన్మోహన్‌రెడ్డి ఐపిసి 447 సెక్షన్ క్రింద కేసు నమోదు చేశారు. ఇంతకీ కిరణ్ ఎవరు, ఎక్కడ పనిచేస్తున్నాడు, ఈవీడియోను సామాజిక మాధ్యమాల్లో బహిరంగం చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది?దీనివెనుక ఉన్న అసలు దోషులెవరనే కోణంలో తిరుమల 1టౌన్ పోలీసులు ఆరాతీస్తూ ఇప్పటికే హైదరాబాద్‌కు చేరుకున్నారు. అయితే అతని ఆచూకీకోసం పోలీసులు తెలంగాణా ఐటివిభాగం పోలీసులను సంప్రదించి మరింత సమాచారంతో కిరణ్‌ను తిరుమలకు తీసుకువచ్చే ప్రయత్నాలులో నిమగ్నమయ్యారు. గత మూడునాలుగు నెలల క్రిందట ఈ వీడియో చిత్రీకరణ జరిగి ఉంటుందనే కోణంలో ఆలయం ముందు భాగంలో బేడిఆంజనేయస్వామి ఆలయంవద్దనుంచి ఆలయ మహద్వారం గేట్, ఆలయానికి వెనుకవైపు వరకు నిఘానేత్రాల (సిసిటివి)రికార్డింగ్ పుటేజీలను నిశితంగా తిరగేస్తున్నారు. సహజంగానే ఆలయం ముందు మహద్వారం గేట్‌వరకు సామాన్యభక్తులను కూడా అనుమతించకుండా విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది అతిప్రవర్తన మితిమీరిపోయింది. భక్తులు కూడా గొల్లమండపం వరకే అనుమతించి పూజా కార్యక్రమాలు చేసుకునేలా చూస్తుంటారు. అలాంటిది అంతపెద్ద డ్రోన్‌కెమెరా ఎగిరినా కనిపెట్టలేకపోవడాన్ని సాధారణంగానే విచా రణతో ముగిస్తే సెక్యూరిటీ సిబ్బందితప్పిదాలను సమర్థించినట్లవుతుందని పలువురు శ్రీవారి భక్తులు అభిప్రాయం వెలిబుస్తున్నారు. ఈనిర్లక్ష్యంలో ఎవరిపై వేటు పడుతుంది?ఎవరిని శిక్షిస్తారనేది ముందుముందు పోలీసుల విచారణలో వెలుగుచూడాల్సి ఉంది.

# ఇక స్వస్తి!

≫ స్తుంది. శాఖల వారిగా సలహాదారులు ఎందుకు,ప్రభుత్వానికి అందువలన ఉపయోగం ఏమిటని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రభుత్వానికి అవసరమైన సందర్భాల్లో సలహాదారులు కొందరిని తీసుకోవడంలో తప్పులేదని ఈ కేసు విచారణ సందర్భంలో హైకోర్టు వ్యాఖ్యానించింది. ఇంత మంది సలహాదారులుండటం ప్రభుత్వానికి ప్రమాదమని హెచ్చరించింది. సలహాదారుల అంశంపై ఇంకా హైకోర్టులో కేసు నడుస్తుంది. ఈ నేపథ్యంలో అనవరసమనుకున్న రంగాల్లో ఖాళీగా ఉన్న సలహాదారులను తొలిగించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందంటున్నారు.

# 239 ప్రాజెక్టులు

≫ అందిస్తోంది, ఆయా మున్సిపాలిటీలను ఇందులో నగరపంచాయతీలుంటాయి, కార్పోరేషన్లు రూ.1,189.80 కోట్లు ఆయాపట్టణ స్థానిక సంస్థల వాటా కింద రూ.697.74 కోట్లు చెల్లించాల్సి వుంటుంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత ప్రాజెక్టులన్నింటికి ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. నిధులను కుడా కేటాయించినట్లు సమాచారం. మిగిలినవి 15వ ఆర్థికసంఘం నిధుల చెల్లించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి ప్రణాళిక సిద్ధంగాఉందని పట్టణ, పురపాలకాభివృద్ధి సంస్థ స్పష్టం చేసింది.ఈ శాఖ ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేసారు.

# భారత మాతను, అమ్మ భాషను మరువకండి

## 'మహా హారతి'లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## గిన్నిస్ బుక్‌లోకి మహా హారతి

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 22 ప్రభాతవార్త :** ఎంతో ప్రతిష్టాత్మకం, మహాయజ్ఞంగా సాగిన భారత మాతకు మహాహారతి కుల మతబేధం లేదనే భావనను స్పష్టంచేస్తూ యావత్ భారతదేశం ఒక వసుదైక కుటుంబమని చాటిచెప్పిందన్నారు భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి నేతృత్వంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లోభాగంగా భారతదేశ 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగాఉందని ఆయనన్నారు. ప్రజాస్వామ్య భారతదేశ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేంద్ర సాంస్కృతికశాఖామంత్రి జి.కిషన్‌రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో భారతమాతకు మహాహారతి హాజరైన అశేష జనసందోహం, బిజెపి నేతలతోపాటు అనేమంది విద్యార్థుల దేశభక్తితో దేదీపమాన్యంగా సాగుతూ కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారతమాత భారీ విగ్రహం చూపరులను ఎంతగానో ఆకర్షిస్తూ కనుచూపు మరల్చకుండా చేస్తోందనడంలో ఏమాత్రం సందేహంలేదు. పీపుల్స్‌ప్లాజాలో నేత్రపర్వం, అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి డా. ముప్పవరపు వెంకయ్యనాయుడు, విశిష్ట అతిథిగా ఫౌండర్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, చింతల రామచంద్రారెడ్డి, గౌతమ్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.కిషన్‌రెడ్డి స్వాగతోపన్యాసంలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో ఒకటైన వసుదైక కుటుంబ స్ఫూర్తిని భారతమాత మహాహారతి మరోమారు ప్రపంచానికి కళ్లకుకట్టిందన్నారు. అనంతరం ఎం.వెంకయ్యనాయుడు ప్రసంగిస్తూ భారతీయులు ఏనాడూ దేశవిస్తీర్ణ కోసం యుద్ధాలు చేయలేదని, కళాసంపద ప్రపంచానికి ఒక తల్లిలాంటిదని, మన దేశానికి వ్యాపారం కోసం వచ్చిన బ్రిటిష్ వారు మన సంపదను దోచుకొని వెళ్లారని, ఆర్థిక సంబంధాలను, భారత గొప్ప సంస్కృతిని నాశనం చేశారని వాపోయారు. యువత భారతదేశ ఉన్నత సంస్కృతిని తెలుసుకొని స్ఫూర్తినిపొందాలని వెంకయ్య నాయుడు పిలుపునిస్తూ కన్న తల్లిని, పుట్టిన భారత భూమిని, అమ్మభాషను ఎప్పుడూ మరవవద్దని హితవు పలికారు. మన చరిత్ర వాస్తవ పరిస్థితికి అనుగుణంగా తిరగరాసుకోవాలని, కులమత వర్గ పేరుతో ఉండే దుర్మార్గశక్తులను దూరంపెట్టాలని, ఈ మహాహారతి 135కోట్ల జనాభాకు హారతి కార్యక్రమమని అభిర్ణించారు. మన మధ్య అసమానతలు విడనాడి సమైక్యంగా ముందుకుపోవడానికి అందరూ కృషిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి నగరంలో వివిధ విద్యాసంస్థల నుండి అధికసంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులు త్రివర్ణపతాకాన్ని చేతబూని ఎంతో ఆనందోత్సాహాలతో మహాహారతి కార్యక్రమంలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు. గత 5 సంవత్సరాలుగా జరుగుతున్న మహాహారతి కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా విశ్వవ్యాప్తంగా ఉన్న యావత్ హిందువులు పెద్దయెత్తున ప్రశంసలు కురిపిస్తున్న ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటుదక్కించుకోవడం విశేషం.

# సోకులు రాష్ట్రానివి!

≫ జనతాపార్టీ సంఘటన కార్యకర్తల ద్వారా హిందూపురం పార్లమెంట్‌లో బిజెపి పార్టీని అభివృద్ధి పరుస్తామన్నారు. అంతకుమునుపు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని పలు కులసంఘాలు కేంద్ర మంత్రిని కలిశారు. బెస్త సేవా సంఘంతో పాటు కురుబ సంఘ: నాయకులు, వడ్డెర్ల సంఘం, గిరిజనులు మరియు ఈడిగ కులస్తులు కేంద్ర మంత్రిని కలసిన వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ఐజెయు జాతీయ కమిటీ సభ్యుడు శ్రీనివాసులు విలేకరుల సమస్యలను వినతి పత్రం రూపంలో మంత్రికి వివరించారు. బెస్త సేవా సంఘం తరఫున మాజీ మున్సిపల్ ఛైర్మన్ బెస్తచలపతి, సంఘం అధ్యక్షులు జ్యోతి చంద్రశేఖర్, కురుబ సంఘం నాయకుడు సామకోటి ఆదినారాయణ, శివానంద, ఈడిగ కుల సంఘం నాయకుడు నీళ్ళ రమణలతో పాటు పలు కుల సంఘాల నాయకులు మంత్రిని కలిశారు.

# హైదరాబాద్‌లో ఎపి కాపునేతల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి22:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలన్నీ ప్రస్తుతం కాపుల చుట్టూనే తిరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ కాపు నేతల సమావేశం జరిగింది. ఈ భేటీకి బిఆర్‌ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్,టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు,బిజెపి నేత కన్నా లక్ష్మీనారాయణ తదితర కాపు ప్రముఖులు హాజరయ్యారు. వచ్చే ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఏపీకి సంబంధించి కెసిఆర్ విధానాలను తోట చంద్రశేఖర్ వివరించారు. అలాగే వైఎసీపీ, టిడిపి, బిజెపి, జనసేనల్లోని కాపు నేతల గురించి వీరంతా చర్చించినట్లుగా తెలుస్తోంది. కాగా, శనివారం కాపు సంక్షేమ నేత,మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్య కీలకవ్యాఖ్యలుచేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార వైఎసీపీని ఓడించాలంటూ పొత్తులు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోకుండా ఉండేందుకు పొత్తులు అత్యవసరమని ఆయన అన్నారు. వైసీసీని ఓడించే సత్తా టిడిపి,జనసేనకే ఉందని అభిప్రాయపడ్డారు.

**వారం - వర్జ్యం**

23-1-2023 సోమవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాషాఢ
విదియ రా.10-29; ధనిష్ఠ తె.04-35
వర్జ్యం ఉ.09-56 ల 11-25
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

**వార్తాఫలం**

**మేషం:** విద్యార్థులకు శుభ యోగం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృషభం:** సాహితీ మిత్రులను కలుస్తారు. ఆరోగ్య సలహాలు-సూచనలు పాటించండి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. శత్రువులు మిత్రులవుతారు.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఊహించని వార్తలు వింటారు.

**కన్య:** దేశాంతర ప్రయాణ సూచన. ఆలోచనలు స్థిరంగా ఉంటాయి. గృహ ప్రాప్తి.

**తుల:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. సాహిత్య సభల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. చిరకాల కోరిక తీరుతుంది.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం. దుర్వ్యసనాలకు దూరంగా వుంటే మంచిది.

**మకరం:** మొండి బకాయిలు వసూలు. వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ.

**కుంభం:** చిరు వ్యాపారులకు సామాన్యం. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**మీనం:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. విద్యార్థులకు శుభ యోగం. గృహ యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో లాస్ ఏంజెల్స్ పిజ్జాకు చోటు

## 14 వేల చదరపు అడుగులు ఆక్రమించిన పిజ్జా!

**లాస్ ఏంజెల్స్, జనవరి 22:** అమెరికాలోని లాస్ ఏంజెల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రదర్శించిన అతి పెద్ద పిజ్జాకు గిన్నిస్ ప్రపంచ రికార్డ్స్‌లో చోటు దక్కింది. 13,990 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ పిజ్జాను రూపొందించారు. యూట్యూబర్ ఎరిక్ అయిర్రాక్ డెక్కర్.. గ్లోబల్ ఫుడ్‌చైన్ సంస్థ పిజ్జా హట్‌తో కలిసి దీనిని తయారు చేయించారు. ఈ పిజ్జాను 68 వేల ముక్కలు చేసి ఫుడ్ బ్యాంక్‌కు ఇవ్వనున్నట్లు తయారీదారులు తెలిపారు. ఈ పిజ్జా తయారీ కోసం 13,653 పౌండ్ల(6193) కిలోల పిండి, 4948 పౌండ్ల పిజ్జా సాస్, 8800 పౌండ్ల ఛీస్‌ను వినియోగించారు. ఇటలీకి చెందిన చెఫ్స్ 2012లో తయారు చేసిన పిజ్జా ఇప్పటివరకూ గిన్నిస్ రికార్డ్స్‌లో ఉంది. ఆ పిజ్జాను 1261 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రూపొందించారు. ఒకప్పుడు పిజ్జాలను ఇటలియన్లు బాగా ఇష్టపడేవారు. దాంతో, దీనికి ఇటాలియన్ డిష్‌గా పేరుంది. అయితే, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పిజ్జాలను ఇష్టంగా తినేవారున్నారు.

# సర్కార్ దుస్థితి

≫వేస్తారని వైఎస్సార్సీ ప్రభుత్వం వెంటనే పనులను మొదలు పెట్టిందన్నారు. వారాహి యాత్ర ఎక్కడ నుంచి ప్రారంభిస్తారో.. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ నిర్ణయిస్తారని నాగబాబు తెలిపారు. డెమోక్రసీలో ఇల్లీగల్ చట్ట వ్యతిరేక పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఎవరైనా ఎప్పుడైనా చేయవచ్చు అన్నారు. పొత్తుల గురించి మాట్లాడే సమయం ఇప్పుడు కాదన్నారు. సభలు, సమావేశాలు జరగకుండా ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ ఒకటిపై హైకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం, పోలీసులు ఇబ్బందులు పెట్టినంత మాత్రాన తమ కార్యక్రమాలు ఆగవని నాగబాబు స్పష్టం చేశారు. వైఎస్సార్సీ వ్యతిరేక శక్తులన్ని ఏకాం కావాలి అప్పుడే వైఎస్సార్సీ అరాచకాలు, దౌర్జన్యాలను అడ్డుకోగలం. ఎవరెవరు కలుస్తామన్నది భవిష్యత్తులో నిర్ణయిస్తామని, ఇప్పటికైతే బిజెపితో కలిసే ఉన్నామన్నారు. రోజా వ్యాఖ్యలపై రియాక్ట్ కావాల్సిన అవసరం లేదన్నారు. వారు భవిష్యత్తులో ఉంటారో లేదో అనే అనుమానం వారికుందన్నారు. పవన్‌కళ్యాణ్ వారాహి వాహన యాత్ర నిబంధనల ప్రకారమే ఉటుందన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించము, కానీ జనం వస్తే ఎవరు ఆపలేరు కదా.. మమ్మల్ని అడ్డుకుంటే పవన్ కళ్యాణ్ పాదయాత్ర చేస్తారు. అప్పుడు పరిస్థితి ఇంకా దారుణంగా ఉంటుందని జనసేన నేత నాగబాబు పేర్కొన్నారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:22/01/23

DAY - SINGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 573548
2nd Prize Rs.7000/- 88607
3rd Prize Rs.3500/-
00538 16216 18113 39070 51368
56652 56929 60165 65961 70592
4th Prize Rs.200/-
0491 1474 2862 3905 6065 6528 6889
8700 9400 9711
5th Prize Rs.100/-
0844 0894 3152 4532 4683 4942 5875
6391 7291 9779
6th Prize Rs.50/-
0292 1794 3860 4997 6135 7328 9442
0312 1989 3940 5085 6157 7871 9518
0537 2065 3958 5087 6337 8144 9564
0547 2175 3991 5102 6350 8296 9715
0715 2262 4106 5200 6354 8308 9748
0883 2340 4214 5356 6447 8470 9757
1016 2341 4252 5453 6498 8570 9840
1038 2578 4256 5552 6862 8635 9865
1191 2728 4356 5643 6880 8691 9894
1225 2827 4394 5701 6985 8750 9986
1286 3042 4464 5704 7100 8768
1319 3144 4494 5720 7122 9125
1530 3286 4584 5801 7146 9172
1625 3442 4776 5848 7189 9288
1764 3638 4876 5923 7259 9310

DAY - KUIL SERIES Dr No:170
1st Prize Rs.100000/- 156195
2nd Prize Rs.7000/- 97867
3rd Prize Rs.3500/-
00969 15088 21286 30370 40005
50135 62648 72880 77101 87908
4th Prize Rs.200/-
0085 0733 2390 5921 6055 6188 6597
7685 9191 9490
5th Prize Rs.100/-
1860 2228 2826 3303 4439 6661 7547
8815 9200 9858
6th Prize Rs.50/-
0115 1679 3277 5365 6379 7847 9242
0229 1835 3279 5427 6462 7991 9387
0357 1902 4243 5584 6816 8043 9468
0390 2045 4259 5585 6879 8053 9529
0433 2369 4331 5628 6893 8059 9572
0876 2421 4503 5655 6904 8387 9637
0955 2625 4572 5825 6924 8482 9839
1007 2661 4695 5903 7085 8540 9922
1010 2712 4824 5904 7170 8560 9964
1181 2768 4975 5973 7385 8736 9980
1261 2807 5040 5976 7420 8740
1278 2814 5129 6186 7506 8976
1314 3126 5180 6191 7597 9002
1474 3133 5247 6262 7629 9092
1554 3149 5296 6362 7799 9168

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:22/01/23

DAY - ROSA SERIES Dr No:170
1st Prize Rs.100000/- 475337
2nd Prize Rs.7000/- 82126
3rd Prize Rs.3500/-
01360 18958 21600 34736 41577
62340 75664 78198 83907 84537
4th Prize Rs.200/-
0623 1191 1272 1458 1502 2098 4951
5444 8672 9362
5th Prize Rs.100/-
0732 1432 2199 2698 4901 5021 7397
8014 9608 9876
6th Prize Rs.50/-
0071 1429 2828 4785 6163 7464 9263
0115 1628 3200 5026 6263 7516 9264
0251 1630 3272 5053 6276 7655 9301
0253 1715 3305 5075 6484 7774 9412
0408 1727 3442 5106 6525 7807 9578
0626 1932 3511 5107 6621 7904 9655
0697 1995 3533 5275 6700 7916 9663
0738 2019 3634 5385 6732 7947 9673
0771 2114 3644 5490 6802 8211 9785
0953 2189 4041 5543 7109 8328 9912
0954 2556 4163 5587 7198 8412
1003 2612 4375 5599 7212 8433
1059 2614 4492 5721 7254 8662
1159 2660 4539 5849 7323 9128
1372 2705 4643 6131 7416 9195

DAY - DEAR SERIES Dr No:170
1st Prize Rs.100000/- 176275
2nd Prize Rs.7000/- 82354
3rd Prize Rs.3500/-
02576 13539 27451 41396 46807
47054 52636 54237 76326 88629
4th Prize Rs.200/-
1223 1277 2502 2727 2748 6103 6646
7727 8994 9789
5th Prize Rs.100/-
1187 1229 1727 2866 4055 7261 7678
7988 8037 9802
6th Prize Rs.50/-
0010 2026 3421 4331 5898 7331 8929
0026 2062 3488 4518 5929 7472 8941
0150 2144 3498 4620 5989 7553 8961
0349 2324 3580 4650 6023 7650 9162
0371 2360 3732 4737 6110 7947 9302
0477 2430 3778 4740 6116 7986 9456
0708 2538 3827 4751 6318 8181 9533
1154 2612 3882 4761 6407 8380 9764
1237 2851 3920 4824 6433 8403 9779
1439 2944 3957 4983 6531 8475 9877
1591 2975 4127 5017 6730 8547
1699 3233 4177 5137 6739 8575
1729 3345 4209 5242 6968 8650
1759 3357 4273 5429 7121 8711
1875 3374 4317 5521 7166 8776

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:22/01/23

DAY - THANGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 874281
2nd Prize Rs.7000/- 72243
3rd Prize Rs.3500/-
03914 08832 17570 21458 27507
34545 41507 55755 67781 84634
4th Prize Rs.200/-
1457 2096 2321 2366 3007 4806 5203
5697 6137 7116
5th Prize Rs.100/-
2728 4660 4687 7018 7077 7244 7490
8270 8658 8915
6th Prize Rs.50/-
0012 1542 2881 4633 6324 7743 9041
0066 1564 3011 4711 6326 7874 9167
0098 1659 3027 4858 6373 7905 9437
0115 1719 3066 4924 6382 7926 9538
0419 1746 3112 4966 6384 8054 9587
0429 1756 3206 5219 6443 8074 9762
0438 1787 3811 5230 6541 8203 9843
0442 1801 4011 5340 6564 8242 9864
0460 1872 4034 5367 6644 8540 9898
0479 1980 4208 5413 6669 8577 9918
0499 2001 4261 5640 6677 8667
0790 2125 4262 5818 6700 8827
1018 2287 4336 6003 7015 8831
1332 2459 4509 6022 7270 8952
1337 2569 4607 6144 7563 9028

DAY - VAIRAM SERIES Dr No:29
1st Prize Rs.50000/- 768624
2nd Prize Rs.7000/- 94148
3rd Prize Rs.3500/-
06352 09173 12164 12186 12945
31389 54368 66144 74792 85509
4th Prize Rs.200/-
2054 2067 2300 2683 2915 6270 7608
7990 8887 8895
5th Prize Rs.100/-
0860 2102 2853 4093 4701 4983 5146
5978 7896 8815
6th Prize Rs.50/-
0034 1439 3286 4993 6318 7425 9021
0128 1592 3321 5054 6408 7578 9058
0209 1630 3492 5104 6619 7701 9116
0257 1798 3543 5167 6634 7709 9294
0285 2000 3721 5183 6696 7967 9427
0306 2220 3741 5219 6762 8069 9471
0595 2570 3751 5372 6947 8072 9656
0672 2772 3772 5542 7061 8234 9826
0800 2847 4058 5656 7131 8254 9855
0815 2865 4100 5663 7140 8296 9966
0863 2963 4308 5696 7160 8647
0901 2981 4343 5922 7176 8661
0985 2984 4493 5973 7204 8732
1041 3140 4561 6007 7246 8753
1312 3165 4819 6128 7304 8883

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:22/01/23

DAY - NALLANERAM SERIES Dr No:170
1st Prize Rs.50000/- 977277
2nd Prize Rs.7000/- 33786
3rd Prize Rs.3500/-
01010 25031 29399 29777 32184
45301 48414 59917 60596 92017
4th Prize Rs.200/-
0654 3752 3893 4035 4189 4479 7257
7617 7875 9579
5th Prize Rs.100/-
1603 3167 5296 5798 6272 6790 7790
7897 8649 9098
6th Prize Rs.50/-
0066 1861 3267 5170 6528 8504 9452
0069 1870 3312 5231 6619 8624 9465
0165 1992 3481 5277 6722 8692 9472
0312 2028 3518 5303 6780 8748 9562
0353 2149 3625 5383 6787 8759 9710
0374 2170 3629 5451 6826 8885 9733
0427 2198 3856 5473 6999 8920 9764
0634 2199 4096 5676 7173 8946 9885
0646 2388 4132 5838 7550 8964 9906
1490 2601 4289 5847 7561 9024 9993
1563 2670 4338 5956 7692 9156
1593 2756 4375 5997 7730 9169
1651 2845 4599 6232 8039 9202
1695 2911 4910 6420 8422 9249
1830 3027 4942 6484 8466 9354

DAY - MANI SERIES Dr No:29
1st Prize Rs.50000/- 492285
2nd Prize Rs.7000/- 01124
3rd Prize Rs.3500/-
00411 00711 14137 14704 15926
29981 40361 86041 90762 97322
4th Prize Rs.200/-
0093 3393 3861 5350 6744 7293 7296
9109 9255 9772
5th Prize Rs.100/-
0312 1112 1180 2953 3532 3779 5212
5484 5796 9177
6th Prize Rs.50/-
0046 1650 3092 4817 6355 7699 8775
0339 1678 3499 4879 6376 7717 8778
0348 1873 3523 4911 6501 7800 8820
0372 2155 3548 4995 6604 8036 8825
0423 2184 3549 5010 6606 8146 9014
0570 2194 3868 5063 6709 8163 9182
0774 2345 3907 5314 6814 8294 9184
0859 2501 3937 5416 7116 8311 9252
0937 2772 4003 5455 7256 8394 9289
1007 2777 4061 5672 7316 8411 9795
1172 2925 4122 5685 7457 8441
1210 2932 4124 5739 7603 8580
1290 2985 4380 5776 7616 8600
1470 2998 4400 5962 7673 8612
1550 3005 4513 6254 7683 8772

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:22/01/23

DAY - KUMARAN SERIES Dr No:170
1st Prize Rs.50000/- 737164
2nd Prize Rs.7000/- 34123
3rd Prize Rs.3500/-
21304 27587 30584 31963 34903
42602 48512 48621 68516 95366
4th Prize Rs.200/-
3404 5450 5726 7645 7917 8130 8286
8411 9445 9956
5th Prize Rs.100/-
2133 2705 4117 4712 5120 6326 7022
7429 8244 9785
6th Prize Rs.50/-
0129 1564 3183 4718 6113 7568 8975
0232 1578 3202 4849 6245 7924 9010
0385 1645 3234 4976 6349 8004 9085
0487 1651 3361 5012 6446 8033 9243
0523 1680 3372 5030 6447 8055 9332
0537 1825 3673 5173 6552 8239 9359
0613 2005 3970 5236 6651 8280 9385
0660 2088 4079 5327 6654 8370 9772
0678 2608 4099 5493 6664 8562 9892
0699 2670 4354 5522 6801 8622 9904
0885 2739 4404 5548 6914 8627
1166 2762 4467 5584 6994 8678
1219 2824 4469 5922 7356 8754
1247 3013 4474 6081 7382 8760
1314 3124 4557 6096 7524 8903

DAY - VISHNU SERIES Dr No:170
1st Prize Rs.50000/- 638330
2nd Prize Rs.7000/- 47298
3rd Prize Rs.3500/-
06062 24650 37488 40296 54450
56514 59623 64360 90000 91708
4th Prize Rs.200/-
0423 0476 2182 2540 3715 3753 5959
8243 9165 9336
5th Prize Rs.100/-
0570 2005 3445 3643 3680 4897 5172
5483 7439 9121
6th Prize Rs.50/-
0056 1239 1946 3664 4794 6556 8635
0256 1240 2174 3703 4938 6597 8695
0395 1310 2253 3746 4950 6755 8792
0443 1361 2327 3788 5397 6872 8965
0451 1405 2374 3807 5744 6962 9149
0474 1426 2536 3960 5809 7133 9213
0533 1522 2697 3986 5815 7299 9220
0610 1560 2785 4004 5828 7345 9453
0712 1564 2999 4219 5838 7486 9749
0982 1622 3155 4227 5953 7631 9916
1030 1655 3199 4344 6248 8103
1041 1682 3514 4508 6299 8226
1078 1709 3551 4565 6364 8297
1172 1788 3580 4619 6439 8494
1197 1911 3602 4656 6525 8520

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:22/01/23

SWARNALAXMI SERIES Dr No:170
1st Prize Rs.50000/- 258954
2nd Prize Rs.7000/- 71526
3rd Prize Rs.3500/-
14536 25628 36930 47145 58444
69323 69829 71216 82445 93346
4th Prize Rs.200/-
2120 3751 4339 4919 5544 6502 6862
7475 7732 8021
5th Prize Rs.100/-
0782 1464 1618 1981 3930 4148 5319
8701 9557 9700
6th Prize Rs.50/-
0006 1369 2578 4756 6054 7476 8915
0181 1474 2759 4814 6069 7559 8984
0331 1586 2833 4879 6157 7850 9118
0484 1616 2959 4918 6213 7880 9306
0648 1659 3133 4943 6230 7901 9324
0716 1852 3143 4955 6492 7935 9463
0783 1985 3214 5147 6521 7983 9492
0910 2170 3222 5197 6723 7988 9834
0940 2194 3372 5202 6838 8095 9954
1038 2283 3390 5244 6854 8101 9957
1046 2311 3404 5482 6949 8343
1191 2452 3410 5682 6973 8484
1212 2474 3927 5771 7108 8611
1333 2475 4173 5810 7269 8824
1366 2524 4708 5989 7359 8907

DAY - LION SERIES Dr No:29
1st Prize Rs.50000/- 135766
2nd Prize Rs.7000/- 68102
3rd Prize Rs.3500/-
13959 24378 35377 46315 46944
57666 68364 79619 81521 92432
4th Prize Rs.200/-
0222 0752 2166 4045 4189 4320 4750
4972 5509 9380
5th Prize Rs.100/-
0457 0895 4267 4482 5294 5405 6450
7414 7652 8663
6th Prize Rs.50/-
0066 1393 2890 4306 5679 7135 9149
0140 1556 2931 4384 5757 7164 9163
0159 1692 3060 4405 5817 7345 9165
0723 1698 3070 4634 5959 7503 9192
0900 1713 3239 4638 6050 7539 9263
1076 1725 3269 4668 6145 7596 9405
1167 1794 3332 4708 6327 7738 9454
1171 1937 3507 4744 6356 7777 9638
1191 2360 3527 4745 6492 8535 9732
1194 2456 3650 5018 6549 8641 9798
1207 2471 3902 5046 6809 8694
1291 2545 3971 5430 6825 8859
1297 2582 4011 5549 6834 8979
1305 2840 4098 5567 6996 9057
1378 2878 4238 5571 7064 9124

# అణచివేతలతో ఉద్యమాలను ఆపలేరు



జిల్లా ఎస్టీయు కౌన్సిల్ సమావేశానికి హాజరైన నాయకులు

## రాష్ట్ర ఎస్టీయు అధ్యక్షుడు సాయి శ్రీనివాస్

**చిత్తూరు, జనవరి 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాలను అణచివేతలు, నిర్భందాలతో ఎవరు ఆపలేరని రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లా ఎస్టీయు వార్షిక కౌన్సిల్ సమావేశం స్థానిక విజయం విద్యాసంస్థల సమావేశమందిరంలో జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు దేవరాజులురెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ఎస్టీయు అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ కొందరు అధికారుల వైఖరి వల్ల విద్యారంగంలో తీవ్ర గందరగోళం నెలకొంటుందని విమర్శించారు. ప్రతి అంశంలోను ఉపాధ్యాయులు తీవ్ర నిరాశ నిస్పృహాలతో వున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆ విషయంను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికీ సిపిఎస్ విధానం రద్దు చేసి మధ్యంతరంగా మరొక కొత్త విధానంను అమలు చేయడానికి చేస్తున్నామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ ఇప్పటి వరకు దానిపై స్పష్టత లేదన్నారు.

సిపిఎస్ విధానం రద్దుచేసేవరకు ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేయడానికి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సిద్ధంగా వున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు కావచ్చినా ఇప్పటివరకు ఒక్క ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయలేదన్నారు. అధికారంలోకి రాక ముందు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఏడాది డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని ఆయన ధ్వజమెత్తారు.

ప్రభుత్వం పదోన్నతులు, సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులకు నష్టం కలిగేలా చేస్తోందని ఆరోపించారు. పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్లు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఉపాధ్యాయ నియామకాలను సత్వరం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశం ప్రారంభానికి ముందు సీనియర్ నాయకులు బాలచంద్రారెడ్డి ఎస్టీయు పతాకంను ఆవిష్కరించి మృతి చెందిన ఉపాధ్యాయులకు సంతాపం తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు దేవరాజులురెడ్డి, ఉపాధ్యాయవాణి పత్రికా సంపాదకులు నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు గంటామోహన్, పురుషోత్తం, లోకనాధరెడ్డి, హేమచంద్రారెడ్డి, శ్రీదేవి, జనార్ధన్‌రెడ్డిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడేమోహన్, ఆర్థిక కార్యదర్శి మదన్‌మోహన్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, తిరుపతి జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి యువశ్రీ మురళి, నాయకులు బిక్కా మురళి, రమేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, యువరాజు, శంకర్, ఇలియాజ్, మునియప్ప, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# 28న మినీబ్రహ్మోత్సవం

## తొలుతగా ఉదయం 5.30గంటలకే సూర్యప్రభవాహానం

**తిరుమల, జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసంలో సప్తమికి విశిష్టత ఉంది. ఆరోజు సూర్యజయంతి, రథసప్తమి పర్వదినాలు కావడంతో భక్తులు కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలు జరుపుకుంటారు. 28వతేదీ శనివారం కలియుగ వైకుంఠం తిరుమలలో ఉదయం 5.30గంటలకే తొలివాహనంగా సూర్యప్రభ వాహనం ఊరేగనుంది.

మినీబ్రహ్మోత్సవాన వాహనసేవల వీక్షణకు భక్తులు అశేషసంఖ్యలోతిరుమలకు చేరుకోనున్నారు. ఆలయ మాఢవీధుల్లో దాదాపు 1.50లక్షలమంది భక్తులు కూర్చుని వాహనసేవలువీక్షించేందుకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటు, భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకు అల్పాహారం, అన్నప్రసాదాలు, తాగు నీరు. కాఫీ, పాలు, టీ నిరంతరాయంగా పంపిణీ చేసేలా ప్రణాళికలుసిద్ధం చేసుకుంటున్నారు.

**ఉదయం 5.30గంటలకే సూర్యవాహానం:**
సూర్యజయంతి పర్వదినం పురస్కరించుకుని 28న ఉదయం 5.30గంటలకే మలయప్పస్వామి ఉభయ నాంచారులతో కలసి వాహన మండపం నుంచి తొలివాహనంగా సూర్యప్రభవాహనాన్ని అధిరో హించి ఊరేగుతారు. ఆ తరువాత వరుసగా ఉదయం 9గంటలకు చిన్నశేష వాహనం, ఉదయం 11గంటలకు గరుడవాహనం, మధ్యాహ్నం 1గంటకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటలకు చక్రస్నానం, సాయంత్రం 4గంటలకు కల్పవృక్ష వాహన, సాయంత్రం 6గంటలకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహన సేవలుజరుగుతాయి. ప్రతి వాహనంలోనూ శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కోవాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగిభక్తులను కటాక్షించనున్నారు.

## యువగళాన్ని అడ్డుకుంటే యువతను అడ్డుకున్నట్లే - యనమల రామకృష్ణుడు

**మంగళగిరి, జనవరి 22, ప్రభాతవార్త :** జగన్మోహనరెడ్డి ప్రతిపక్షంలో ఉండగా చేసిన పాదయాత్రలో యువతకు అనేక హామీలిచ్చి వాటిని గాలికొదిలేశాడు. అధికారంలోకి వచ్చాక యువత సంక్షేమాన్ని భవితవ్యాన్ని పూర్తి గా నిర్లక్ష్యం చేశాడని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. ప్రతియేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి పోస్టులు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని విస్మరించాడు. జగన్ అధికారంలలోనికి రాకముందు 3లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని ఎన్నికల సమయంలో హామీలిచ్చి వాటి ఊసెత్తలేదు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ యువత జగన్‌రెడ్డి దోపిడి విధానాలతో తీవ్రంగా నష్టపోయారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి యువతే తగిన బుద్ది చెప్పాలని ఆశగా ఎదురు చూస్తున్నారు. జగన్‌రెడ్డి తన దొంగల ముఠా ఈ పాదయాత్రను అడ్డుకోవాలని కుట్రలుచేస్తుంది. కుట్రలో భాగమే జీవో 1 అదికాస్తా హైకోర్టులో పెండింగ్‌లో ఉండేసరికి డిజిపిని అడ్డుపెట్టి పాదయాత్రను ఆపాలని జగన్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నాడు. యువతతో పెట్టుకున్న ఏ ప్రభుత్వము అధికారంలో కొనసాగిన దాఖలాల లేవని జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. జగన్‌రెడ్డి యువత దృష్టిలో దొంగలా మిగిలిపోయాడు. తన తప్పులను తనపై యువతలో ఉన్న వ్యతిరేకత బయటపడకూడదనే యువగళాన్ని జగన్‌రెడ్డి అడ్డుకుంటున్నాడు. శాంతి యుతంగా ర్యాలీలు, పాదయాత్రలు, సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు రాజ్యాంగం భారత పౌరులకు స్వేచ్చనిచ్చింది. రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వ విధానాలు చూస్తూ_ంటే మనం భారతదేశంలో, ప్రజాస్వామిక దదేశంలో ఉన్నామా? లేక అటవిక రాజ్యంలో ఉన్నామా అని ఒక్కోసారి అనుమానం కలుగుతోంది. జగన్‌రెడ్డి పాలనలో భావప్రకటనక హక్కు, శాంతియుతంగా సభలు. సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అడుగడుగునా ఆటంకాలు, నిర్భందాలు, హౌస్ అరెస్టులు, అక్రమ కేసులు, బెదిరింపులు వంటి ఘటనలు చూస్తూంటే రాజ్యాంగం మన రాష్ట్రానికి అమలు కాదా? అనే అనుమానం కలుగుతుంది. యువగళం కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అనుమతులు కోరితే, డిజిపి అడ్డదిడ్డమైన ప్రశ్నలు అడగడం వైసీపీ పతనానికి తొలిమెట్టులా కనిపిస్తుంది. ప్రభుత్వం డిజిపి ఇప్పటికైనా స్పందించి రాజ్యాంగ యుత, ప్రజాస్వామ్యయుత పాలన అందించాలని, యువగళాన్ని అడ్డుకునే ప్రయత్నాలు ఆపాలని కోరుతున్నారు.

## ఉద్యోగులపట్ల చులకన భావంతో మాట్లాడితే

# తీవ్ర మూల్యం చెల్లించాల్సిందే!

### ఎపి ఉద్యోగ జెఎసి అధ్యక్షుడు బొప్పరాజు




**విజయవాడ, జనవరి22, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల పట్ల చులకన భావంతో మాట్లాడితే వారు ఎవ్వరైనా సరే తీవ్ర మూల్యం చెల్లించాల్సి వస్తుందని అమరావతి ఉద్యోగులు ఐక్య కార్యచరణ సమితి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఎవ్వరికి తొచినట్లు వారు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడటం సరికాదన్నారు. ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనల్లో ఉద్యోగులు వారి శ్రమకు తగిన వేతనాలు కోరుతున్నారన్నారు. తమకు రావాల్సిన బకాయిలను అడుగుతున్నామన్నారు. అది కుడా గౌరవంగా అడుగుతున్నామన్నారు.

ఉద్యోగ సంఘాలల్లో ఐక్యత లేదన్నది నిజం కాదన్నారు. వేతనాలు. పెన్షన్లు సకాలం ఇవ్వాలన్నారు. ఉదో యగులు ప్రతి నెలా ఒక నిర్దిష్ట ప్రణాళికతో జీవితాలు సాగిస్తారన్నారు. వేతనాలు, పెన్షన్లు సకాలంలో ప్రభుత్వం చెల్లించకుంటే తెగ ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ఇందుకు ప్రభుత్వ బాధ్యత వహిస్తుందా అన్నారు. ఒక అంశంపై ఉద్యోగ సంఘాలు కలసి పనిచేస్తాయని, కొన్ని సందర్భాల్లో వీడిగా ప్రయత్నం జరగవచ్చునన్నారు. డిమాండ్ ఒక్కటైనప్పుడు తామంతా ఎందుకు విడిగా పనిచేస్తామన్నారు. ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలన్నారు. తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలన్నారు, ఉద్యోగులుంతా కలిసి సమస్యలపై కలిసి ఉద్యమిస్తామన్నారు. మాకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. మా డబ్బులు ప్రభుత్వ వాడుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆ డబ్బు చెల్లించాలన్నారు. గతంలో పండగ సమయాల్లో ముందే జీతాలు ఇచ్చేవారరు. ఇప్పుడు పండుగయి పోయినా జీతాలు ఇవ్వడం లేదన్నారు.

పండుగల రోజుల్లో అందులో సంక్రాంతికి డబ్బు లేకుంటే ఎలా ఉంటుందో ఆలోచించాలన్నారు ఒకటోవ తేదిన మేము జీతాలు, పెన్షన్లు ఆడుక్కోవడం ఏమిటన్నారు. ఇదేక్కడన్నా ఉందా అన్నారు. కొత్త జీవోల ఊసులేదన్నారు. సీపీఎస్ రద్దు చేస్తామన్నారు. ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదన్నారు. ఎవ్వరికి మినిమం టైమ్ స్కేల్ ఇవ్వట్లేదు, ఆర్టీసీ ఉద్యోగులకు ఇప్పటికి అలవెన్సులు ఇవ్వలేదు. ఒప్పంద ఉద్యోగులను ఎందుకు క్రమబద్ధీకరించలేదు. ఎన్ని కమిటీలకు చెప్పినా ఫలితం ఎంతవరకు లేదన్నారు. కరోనా బారినపడిన వందల మంది చనిపోతే ఒక్క రుపాయి ఇవ్వలేదన్నారు, విశ్రాంత ఉద్యగులకు బెనిఫిట్‌లు ఇవ్వలేదన్నారు, ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించకుంటే అంత తెలికగా వదిలి పెట్టమన్నారు.

# స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణకు రూ.54 కోట్లు

## ఫలించిన శాసనసభ్యుని కృషి



**శ్రీకాళహస్తి, జనవరి 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణకు ప్రభుత్వం రూ.54కోట్లు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారి చేసింది. ఈ మేరకు ఇరిగేషన్‌శాఖకు ఉత్తర్వులు అందాయి. ఇక టెండర్ల ప్రక్రయను ప్రారంభించాల్సి ఉంది. శ్రీకాళహస్తిలో 1954లో అప్పటి ముఖ్య మంత్రి, శ్రీకాళహస్తి శాసనసభ్యుడు నీలం సంజీవరెడ్డి రైతుల సంక్షేమానికి స్వర్ణముఖి నదిపై ఆనకట్టనిర్మించి పొట్టిశ్రీరాములు జిల్లా పెళ్ళకూరు మండలం లోని 34 చెరువులకు సుమారు 10,400 ఎకరాలకు సాగునీరందించుటకు ఆనకట్ట నిర్మించారు. తరువాత అభివృద్ధికి నోచుకోలేదు. 2010లో జపాన్ నిధులు రూ.18కోట్ల మంజూరు కాగా కుడికాలువ మరమ్మత్తుల పేర ఖర్చు చేసారు.

**ఫలించిన ఎంఎల్ఏ కృషి:**
శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా బియ్యపు మధుసూధనరెడ్డి 2019లో పోటీ చేసినపుడు స్వర్ణముఖి పరివాహాక ప్రాంత ప్రజలకు భూగర్భ జలాలు అభివృద్ది చేయటానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ మేరకు మధుసూధనరెడ్డి స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణకు పట్టువదలని విక్రమార్కుని వలే కృషి చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిసరాల్లో గల ఆనకట్ట ఆధునీకరణకు తుడా (తిరుపతి అభివృద్ది సంస్థ) సారధ్యంలో రూ.7.5కోట్ల నిధులతో ఆధునీకరణకు చర్యలు తీసుకున్నారు. ఈ నేపధ్యంలో పనులు ప్రారంభించారు. వర్షాలతో పనులు ఆలస్యం అయ్యాయి. అయితే రెండవ వైపు ఆనకట్ట, ప్రాజెక్టును అభివృద్ధికి సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం రూ.54కోట్లు మంజూరు చేస్తూ ఇరిగేషన్ శాఖకు ఉత్తర్వులు అందాయి.

**శాసనసభ్యుని కల ఫలించిన వేళ:**
పట్టణ నడిబొడ్డులోని స్వర్ణముఖి నది ఓవైపు ఆధునీకరణ పనులు పూర్తి చేసుకోనున్నాయి. ఇక మరో వైపు ఆనకట్ట ఆధునీకరణకు నిధులుమంజూరు అయ్యాయి. ఇక ఈ నిధులతో ఆనకట్ట వద్ద కవర్ ఇన్వెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఒక కిలో మీటర్‌మేరకు గోడను నిర్మిస్తున్నారు. ఆనకట్టను ఆధునీకరణ చేసినతరువాత సుమారు ఒకటిన్నర నుంచి రెండు మీటర్ల వరకు అంటే ఆరు అడుగుల నీరు నిల్వఉంచుతారు. అంటే శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి ఆలోచన ఇక్కడ బోట్‌క్లబ్‌ను ఏర్పాటు చేయాలన్నది. అంతేకాక ఇక్కడ వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటుచేస్తే సాయంత్రం వేళల్లో ఉదయం వాకింగ్‌చేయటానికి వీలుగా ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం. ఇక ఇక్కడ నిత్యం నీళ్లు నిల్వ ఉంటే ఇక భూగర్భ జలాల అభివృద్ధికి అడ్డు ఉండదని భావిస్తున్నారు.



# ధార్మిక క్షేత్రంలో ఇక ప్రతినెలా హోమాలు

## ప్రపంచ ప్రజల సంక్షేమం కాంక్షిస్తూ ధార్మిక కార్యక్రమాలు

**తిరుమల, జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ధార్మికక్షేత్రం తిరుపతి నగరంలో ఇకపై ప్రతినెలా హోమాలు చేపట్టే దిశగా పాలక మండలి నిర్ణయించింది. ఆ దిశగా తిరుమల, తిరుపతిలో పలు హోమాలు, యాగాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. గత రెండున్నర సంవత్సరాల క్రిందట ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి నుంచి ప్రజలను కాపాడేందుకు, ఆయురారోగ్యాలతో ఉండేలా కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమలలో అనేక ధార్మిక, భక్తి కార్యక్రమాలు, పారాయణాలు చేపట్టారు. నిర్వహిస్తున్నారు. వీటితోబాటు దేశంలోని ప్రజలతో బాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, కరోనాలాంటి మహమ్మారి ఇకపై రాకుండా ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తూ విశ్వశాంతి హోమం చేపట్టారు. తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో ఐదురోజులపాటు శాస్త్రోక్తంగా ఆగమోక్తంగా ఈ హోమాలు నిర్వహించారు.

ఇదేగాక ప్రపంచ క్షేమాన్ని కాంక్షిస్తూ ఇకపై ప్రతినెలాతిరుపతిలోని ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో యాగాలనిర్వహణకు శాశ్వతంగా యాగశాల ఏర్పాటుజరిగింది. ప్రతినెలా అక్కడే యాగాలు చేపట్టనున్నారు. లోకకల్యాణం కోసం ఈ యాగాలు చేపట్టడం అవసరమని పాలకమండలి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి కూడా విశ్వాసం వ్యక్తం చేశారు. పూర్వం ప్రజలందరూ కూడా ఆధ్యాత్మిక భక్తికార్యక్రమాలు, పురాణాల పఠనం, నిరంతరం భగవంతుని ధ్యానం తోనే ఆయురారోగ్యాలతో ఉండేవారని తెలుస్తోంది.

# ప్రశాంతంగా పోలీసు ఉద్యోగాల రాత పరీక్షలు


పోలీసు రాత పరీక్షలకు హాజరైన విద్యార్ధినిలు

**విజయవాడ, జనవరి22, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసు కానిస్టేబుల్ ప్రాథమిక(ప్రిలిమినరీ) రాత పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. ఆదివారం జరిగిన ఈ పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించమని ప్రకటించడంతో దాదాపు అభ్యర్ధులంతా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయమ 8.30 నిమిషాలకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించడంతో పరీక్ష 10 గంటలకైనా అభ్యర్ధులు అక్కడికి చేరుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల మందికిపైగా అభ్యర్ధులు 997 కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షలకు హాజరయ్యారు. 6,100 పోస్టులకు 5.03 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఈ పరీక్షలు జరిగాయి, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసారు. సీసీ కేమెరాలతో పర్యవేక్షించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసారు. ఆఖరు నిమిషంలో పరీక్ష కేంద్రాలకు అభ్యర్ధులు పరుగులు తీశారు. తిరుపతిలో పరీక్షా కేంద్రాలు తెలియక ఇబ్బంది పడ్డ అభ్యర్ధులకు పోలీసు కానిస్టేబుళ్లు సహకరించారు. వారే స్వయంగా కొందరిని పరీక్షా కేంద్రాలకుచేర్చారు.

విజయవాడ, విశాఖ, గుంటూరు, కాకినాడ తదితర నగరాల్లో కానిస్టేబుళ్ల అభ్యర్ధులను సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేర్చడంలో పలువురు స్వచ్ఛంధంగా సహకరిం చారు. కొన్ని కేంద్రాల్లో ఈ పరీక్షలకు హాజరైన ఆటో డ్రైవరులు తమతోపాటు సహా పోటీ అభ్యర్ధు లను కేంద్రాలకు తీసుకుని వెళ్లారు. ప్రాథమికంగా లభించిన సమాచారాన్ని అనుసరించి 97శాతం వరకు అభ్యర్ధులు ఈ పోటీ పరీక్షలకు హాజరయ్యారు.

# అనాలోచిత నిర్ణయాలు, ఆచరణ సాధ్యం కాని పథకాలు

## ప్రత్యేకాశీర్వచనంలో ప్రసాదాలు మాయం

## అంతరాలయ దర్శనానికి మార్గదర్శకాలేవి?



**శ్రీకాళహస్తి, జనవరి 22 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల పరిపాలన గాడితప్పింది, ఆలయంలోపల దళారుల అడ్డాగా మారింది. అడ్డదారి దర్శనాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక ఓ వైపు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్, మరో వైపు దేవాదాయశాఖ నుంచి వచ్చే ఆదేశాలు ఇక్కడ చెత్తబుట్టదాఖలుగా మారింది. ఇక్కడకు వచ్చిన భక్తులు ఆలయంలో జరుగుతున్న దోపిడిపై పెదవి విరుస్తున్నారు. ఆలయంలో ఉచిత సేవకుల హావా పెచ్చుపెరిగింది. పాలకులు ఇదో ఉపాధి కల్పనా కేంద్రంగా మార్చుకున్నారు. దాంతో ఉచిత సేవకులు ఇక్కడ అడుగుపెట్టింది మొదలు సాయంత్రానికి ఎలా కనీసం ఐదువేల రూపాయలు తీసుకెళ్లాలి అనే దృష్టితోనే ఉంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి నిత్యం కనీసం 20వేలమంది శివభక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడ ఆలయాధికారిగా ఆర్‌జెసికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన పరిపాలనా సమర్ధుడే కానీ ఆయనకు శ్రీకాళహస్తి ఆలయం ఒక బాధ్యత మాత్రమే కాక రాష్ట్రంలోని 7 జిల్లాలలో ఉన్న దేవా లయాలను పర్యవేక్షించాల్సి ఉంది. దాంతో ఆయన నిత్యం క్యాంపుల్లో ఉంటారు. దాంతో రెగ్యూలర్ ఇఒ లేక ఇక్కడ పరిపాలన పూర్తిగా గాడితప్పు తోంది. ఈ సమస్యను ప్రజా ప్రతినిధి ఎందుకు గుర్తించటం లేదో పరమేశ్వరునికే ఎరుక.

**ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి గత ఏడాది మార్చి 1న ధర్మకర్తల మండలి నియమించారు. సుమారు పది నెలలకాలంలో కేవలం రెండుసమావేశాలు మాత్రమే జరిగాయి. అక్టోబర్ 2022లో సమావేశానికి చైర్మెన్ అజెండా అంశాలను అధికారికి అందిస్తే వచ్చే నెల నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఉన్నాయి కాబట్టి ఈ నెల 21న మొక్కుబడిగా సమావేశం నిర్వహించారు. ఇక ఈ సమావేశంలో పలు తీర్మానాలు పరిశీలకులను ఆశ్చర్యపరిచాయి. ముఖ్యంగా అంతరాలయ దర్శనానికి సంబంధించి రూ.500లు టిక్కెట్లు ఖరారుచేస్తున్నట్లు తీర్మానించారు. అయితే ఆలయానికి శివయ్య ఆదాయానికి గండికొడుతున్న వారి దోపిడిని అరికట్టుటకు టిక్కెట్టు ఖరారు చేయటం అభినందనీయమే. అయితే అంతరాలయంలో ప్రత్యేక దర్శనం కోసం టిక్కెట్టు ఖరారు చేస్తే ప్రతి ఒక్కరు కొనుగోలు చేస్తే సామాన్య భక్తుల మాటేమిటి? అనేది ఒక సారి ప్రతిపాదించిన వారు అంతర్గతంగా సిబ్బంది, ఆలయార్చకులతో చర్చించి ఉంటే బాగుండేది. ఈ నిర్ణయం స్వామి అమ్మవార్ల గేట్ల వద్ద పని చేసే సిబ్బందికి కత్తిమీద సాములా మారనుంది. అయితే చైర్మెన్ విధి విధానాలు రూపొందిస్తామని చెబుతున్నారు. ఇది ఎంత వరకు సాధ్యమో మరోసారి పరిశీలించుకుంటే బాగుంటుంది. ప్రస్తుతం అంతరాలయ దర్శనం అంటూ తప్పనిసరిగా పంచె ధరించాల్సి ఉంది. అధికారికంగా టిక్కెట్లు ఖరారు చేస్తే శివయ్యకు ఆదాయాలు చేకూరుతాయి కానీ సిబ్బందికి సంకట పరిస్థితి చోటు చేసుకుంటుంది. ఈ పరిస్థితిని అధికారులు, పాలకులు ఎందుకు గుర్తించరనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.

**ఆశీర్వచనం ఒక చోట టిక్కెట్లు బయట!**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో గతంలో కూడా ప్రత్యేకాశీర్వచనం ఉండేది. అయితే ఈ టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులచే అశీర్వదించి తీర్థ ప్రసాదాలను కండువాలను అందించే వారు. ప్రస్తుతం మళ్లీ ప్రత్యేకాశీర్వచనం టిక్కెట్లు జారి చేస్తున్నారు. ఈ టిక్కెట్లును స్తుపద మండపం సమీపంలోని పిఆర్‌ఓ కార్యాలయం వద్దఏర్పాటు చేసిన శ్రీఘ్రదర్శనం కౌంటర్ వద్ద టిక్కెట్లు జారి చేస్తున్నారు. అయితే ఆశీర్వచనాలు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఒక వేళ ఎవరైనా విఐపిలు వస్తే టిక్కెట్లు కోసం బయటకు వెళ్లాలి. అప్పటి వరకు విఐపి ఆగుతారా? ఇక ప్రస్తుతం ఆశీర్చనం టిక్కెట్లు రూ.500ల వెచ్చించి కొనుగోలు చేసే వారికి కేవలం ఒక కండువా మాత్రం ఇస్తున్నారు. ప్రసాదాలు ఇవ్వటం లేదు. ఆశీర్వచన టిక్కెట్లును ప్రస్తుతం గురుదక్షిణామూర్తి ఆలయం సమీపంలోనే ఉన్న కౌంటర్‌వద్ద ఏర్పాటు చేస్తే ఎంతో అనుకూలంగా ఉంటుంది ఈ దిశగా అధికారులు ఎందుకు పరిశీలించలేకపోతున్నారో ఎవ్వరికి అంతుపట్టడం లేదు. ఏదో అమలు చేయాలనే తీరే తప్ప చిత్తశుద్ధితో అమలు చేయాలనే ఆలోచన లేదు. దాంతో సంస్కరణలు కేవలం రికార్డులకే పరిమితమౌతున్నాయి.

## లోకేష్ పాదయాత్ర ఆపితే వైఎస్సార్సీకి పుట్టగతులుండవు

### మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

**కుప్పంరూరల్, జనవరి 22 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27న కుప్పంనుంచి తలపెట్టిన పాదయాత్రను వైఎస్సార్సీ ప్రభుత్వం ఆపితే వారికి పుట్టగతులు ఉండవని ప్రజలే ఇంటికి పంపిస్తారని మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో నారా లోకేష్ బహిరంగసభలో పాల్గొనే ప్రాంతాన్ని ముఖ్యనేతలు పరిశీలించి అక్కడే పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు పాదయాత్రకు పోలీసులు అనుమతి ఇవ్వలేదన్నారు. గతంలో చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు సిఎం జగన్‌రెడ్డి పాదయాత్రకు ఎలాంటి ఆటంకం కలిగించలేదన్నారు. బ్రిటీష్ కాలం నాటి జిఒ నెం 1ను వైకాపా ప్రభుత్వం అమల్లో తెచ్చి ప్రతిపక్షాలను అడ్డుకోవాలని చూడడం దారుణమన్నారు.

వార్త

మేధ అనేది నది వంటిది. నది ఎంత లోతుగా ఉంటే అది అంత గంభీరంగా సాగిపోతుంది.
-హాలిఫాక్స్

# భారత పాస్‌పోర్టుకు పెరుగుతున్న గుర్తింపు

ప్రపంచదేశాల్లో అత్యున్నతస్థాయిలో గౌరవింపబడేది, పౌరులను ధృవీకరించేదికూడా ఆదేశ పౌరసత్వం లేదా ఆ వ్యక్తికి ఉన్న పాస్‌పోర్టు కారణం అనిచెప్పుకోవచ్చు. దేశవిదేశాల్లో ఒక వ్యక్తికి ఉన్న పాస్‌పోర్టు సాయంతో లెక్కకు మించిన దేశాల్లో పర్యటించే అవకాశం ఉంటుంది. వీసా ఆన్ అరైవల్, వీసారహిత ప్రయాణాలకు కూడా కొన్ని దేశాలు అనుమతిస్తున్నాయి.ప్రపంచంలో ఈదిశగా చెప్పాలంటే ఇపుడు భారత్ పాస్‌పోర్టు అత్యంత విలువైనదిగానే పరిగణింపబడుతోంది.మరో రెండేళ్లకు ఐదులక్షలకోట్ల ఆర్థికవ్యవస్థగా రూపొందించేక్రమంలో భారత పాలకులు ఆదిశగా పావులు కదుపుతున్నారు. ఉత్పత్తిరంగ హబ్‌గా మార్చేందుకు మేకిన్‌ఇండియా వచ్చింది. విదేశీ పెట్టుబడులకు ఊతం ఇస్తూ పలుసంస్కరణలు,సడలింపులు కూడా తెచ్చినభారత్‌పై ఇపుడు ఆసియా, యూరోప్‌దేశాలు ఎక్కువ ఫోకస్‌పెట్టాయని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. పాస్‌పోర్టు విలువలను సర్వేచేసే హెన్లీ పాస్‌పోర్ట్ సర్వే ప్రకారంచూస్తే భారత్ రెండుస్థానాలు ఎగబాకి 85వ స్థానంలోకి వచ్చింది. అలాగే భారత్ పాస్‌పోర్టుతో 60 దేశాల్లో పర్యటించే వెసులుబాటు ఉంది. ఆదేశానికి చేరుకున్న తర్వాత వీసాపొందడం,కొన్ని దేశాలకు వీసారహిత ప్రయాణాలకు అనుమతులు వస్తున్నాయంటే భారత్‌కు ప్రపంచదేశాల్లో పెరుగుతున్న ప్రతిష్ట అని చెప్పుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం జపాన్ పాస్‌పోర్టు అత్యంత విలువైనదిగా పరిగణింపబడుతోంది. 193దేశాల్లో ఈ పాస్‌పోర్టుకు గుర్తింపు ఉంది. ఆ తర్వాత సింగపూర్, దక్షిణకొరియా దేశాల పాస్‌పోర్టులుంటే జర్మనీ, స్పెయిన్ వంటి అగ్రరాజ్యాల పాస్‌పోర్టులకు 190దేశాల్లో గుర్తింపు ఉంది. ఇక ఫిన్‌ల్యాండ్, ఇటలీ, లగ్జెంబర్గ్ వంటి దేశాల పాస్ట్‌పోర్టులతో 189 దేశాల్లో పర్యటించే వెసులుబాటు ఉంది. ఆస్ట్రేలియా, డెన్‌మార్క్, నెదర్లాండ్స్, స్వీడన్ దేశాల పాస్‌పోర్టులను ఇపుడు 188 దేశాలు గుర్తిస్తున్నాయి.ఈ పాస్‌పోర్టులపరంగా జపాన్ అగ్రస్థానంలో ఉంటే అఫ్ఘానిస్థాన్ చివరిస్థానంలో నిలిచింది. కేవలం 27 దేశాలకు మాత్రమే వెళ్లే వీలుంటుంది. ఇక భారత్‌పరంగా చూస్తే 87వ స్థానంలోఉంది. ఇప్పటివరకూ భారత్ పరంగా చూస్తే59దేశాల్లో పర్యటించవచ్చు. ప్రపంచదేశాల్లో అత్యధిక విలువలున్న పాస్‌పోర్టులపరంగాచూస్తే జపాన్‌కే చెందుతుంది. 193 దేశాలకు ప్రయాణించే వీలుంది. ఈపాస్ట్‌పోర్టు ఉన్నవ్యక్తులు ఆదేశాలకు వెళ్లిన తర్వాత, లేదా ఉచిత వీసాప్రయాణాలు కూడా వెసులుబాటు ఉంది. అంటే ప్రపంచంలోని 85శాతం ప్రాంతాన్ని జపాన్‌వాసులు చుట్టేసిరావచ్చు. కనీసం 185 దేశాలకు తగ్గకుండా పాస్‌పోర్టులు జారీచేసే దేశాలు యూరోపియన్ కూటమి దేశాల్లో ఎక్కువ ఉన్నాయి.ఆసియాలోనే అగ్రరాజ్యంగా భాసిల్లుతూ కరోనాతో సతమతం అవుతూ ప్రపంచాన్ని సైతం వైరస్‌తో సతమతం చేస్తున్న చైనాను చూస్తే టాప్ పది దేశాల్లో ఎక్కడా చోటు సాధించలేకపోయింది. వివిధ దేశాలతో ఉన్న దౌత్యసంబంధాలు, చొరబాట్లు,ఆక్రమణలు, సరిహద్దుల్లో సైనికీకరణ వంటి చర్యలతో చైనా ఇపుడు ప్రపంచానికి అనుకూల శత్రువుగా మారుతోంది. పెట్టుబడులతో విదేశాల్లో పాదం మోపుతున్నప్పటికీ చైనా పాస్‌పోర్టుకు అంతగా ప్రాముఖ్యత లభించకపోవడం ఆదేశంలో ఉన్న పరిమితులు, ఆంక్షలేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇక రష్యా, ఉక్రెయిన్ దేశాల పరంగా చూస్తే ఉక్రెయిన్‌పై దండయాత్ర ప్రారంభించిన తర్వాత రష్యా పర్యాటకులపై ఆంక్షలు కూడా పెరిగాయి. దుబాయి, ఇస్తాంబుల్ వంటి ప్రాంతాల్లో మినహాయింపులున్నా ఎక్కువదేశాల్లో రష్యాపౌరుల ప్రయాణాలపై ఆంక్షలు ఉన్నాయి. ప్రపంచంలో ఇపుడు ఉక్రెయిన్ పౌరులకు సడలింపులు కూడా పెరిగాయనే చెప్పాలి. యూరోపియన్ యూనియన్ దేశాల్లో ఉక్రెయిన్‌పౌరులు తమకున్న పాస్‌పోర్టులతో కనీసం మూడేళ్లపాటు నివసించవచ్చు. అత్యవసర ప్రణాళికకింద ఐరోపాకూటమి ఈ వ్యక్తులను అనుమతిస్తోంది. యూరోపియన్‌యూనియన్‌లో కొనసాగిన పక్షంలో ఉక్రెయిన్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పది పాస్‌పోర్టులున్న దేశాల్లో ఒకటిగా మారుతుంది.ఇక భారత్‌పరంగా మరిన్నిదేశాల్లో తమ సంబంధాలను సమీక్షించుకోవాల్సిన అవసరాన్నిఇపుడు నొక్కిచెపుతోంది. కేవలం 59దేశాల్లోమాత్రమే స్వేచ్ఛగా పర్యటించే అవకాశం ఉన్నభారత్‌పౌరులకు ప్రపంచంలో ఎక్కడఉన్నాఏమూలన ఉన్నాకూడా వివిధ వీసాలపై నివసిస్తున్నారు.మేధావులు, ఆర్థికరంగ నిపుణులు,సాఫ్ట్‌వేర్,న్యాయశాఖ ఇలా ఏరంగంలో చూసినా ప్రపంచంలో ఎక్కడ ఏదో ఒకదేశంలో భారతీయుల మూలాలున్నాయి.అత్యంత ఉన్నతస్థాయి పదవుల్లోను భారతీయులే కొనసాగుతున్నారు.అయితేపాస్ట్‌పోర్టు విలువల గుణాత్మకతపై మరింతగా పెరగాల్సిన అవసరం ఎంతోఉంది. ఐక్యరాజ్యసమితి లెక్కలప్రకారం ప్రపంచంలోని 199 దేశాల్లో ఇపుడు భారత్‌కు ఉన్న 85వస్థానం మరింత మెరుగుపరుచుకుంటే భారతీయ యువత మేధాశక్తి ప్రపంచనలుదిశలా వ్యాపింపచేసే అవకాశాలు మరింతగా అందిపుచ్చుకుంటారని చెప్పవచ్చు.కొన్ని అగ్రరాజ్యాల్లో ఉన్న వెసులుబాటు నుచూస్తే పాస్‌పోర్టు ఉండి వీసా లేకున్నా ఆదేశానికి వెళ్లి అక్కడ వీసాపొందే సౌకర్యాలను కూడా అనుభవిస్తున్నారు. ఇలాంటి దేశాల్లో క్షుణ్ణంగా, సమగ్ర తనిఖీల తర్వాతనే వీరికి వీసా వెసులుబాటు,ఆ పౌరుడి స్వదేశం పాస్‌పోర్టును అనుమతిస్తున్నారు. ఈ పాస్ట్‌పోర్టుల ర్యాంకింగ్ పరంగాచూస్తే గల్ఫ్‌దేశాల్లో ఏ ఒక్కటి కూడాటాప్ పదిజాబితాలో లేకపోవడంగమనార్హం. అయినా కూడా ఎక్కు వగాఉపాధి నిమిత్తం గల్ఫ్‌దేశాలకే వలసలుపోతున్నారు. ప్రపంచంలో అమెరికా తర్వాత ఎక్కువగా గల్ఫ్‌దేశాలకే వలసలు ఎక్కువ అన్న సంగతి తెలిసిందే. మొత్తంగా చూస్తే భారతీయ పాస్‌పోర్టుకు ఉన్న వివిధ దేశాల సన్నిహితత్వాన్ని మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సూచీలు తేటతెల్లం చేస్తున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

గతాన్ని సమీక్షించుకొననివాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



ప్లేటో

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు



### అనుమతి పరిశ్రమలపై చర్యలేవి?

సికింద్రాబాద్ డెక్కన్‌స్టోర్స్‌లో నిన్నఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగి ముగ్గురు మృత్యువాత పడడం జరిగిందని వార్తలు వస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బంది కొన్ని గంటలుగా మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు శ్రమిస్తున్న మంటలు అదుపులోకి రాలేదు. మంత్రులు,సహాయక చర్యలను పర్యవేక్షించారు. అగ్నిప్రమాదం ఘటనలో ఇప్పటివరకు ఎవరూ గాయపడలేదని వారుచెప్పారు. భవనంపై చిక్కుకున్న ఐదుగురిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా కాపాడారు. అనుమతులు లేకుండా నిర్వహించడం వల్లనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతూ ఉన్నాయి. ఇండ్లమధ్య గోదాములు,పరిశ్రమలు ఉండడం దురదృష్టకరం.వీటితో ప్రజలప్రాణాలకు ముప్పువస్తోంది. అక్రమ గోదాములు, పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపలిజిల్లా

### క్షమాపణలకు హేతుబద్ధత ఉందా?

పలువురు రాష్ట్రప్రభుత్వ అధికారులు కోర్టు ధిక్కరణకు పాల్పడడం, ఆపైన న్యాయమూర్తుల చివాట్లతో క్షమాపణలు చెప్పడం నిత్యం జరుగుతున్నది. అసలుకోర్టుకు రావడమే అన్యాయానికి గురైన వారుమరల వారికి న్యాయస్థానం తీర్పుచెప్పిన తర్వాత కూడా తీర్పుఅమలుకాకపోతే వారు కోర్టుకురావడం ఎందుకు? మరల అమలు జరగలేదని మొరపెట్టుకోవడం,ఎంత వ్యయ ప్రయాసాలకు లోనవుతున్నారో ఊహకందదు. ఒకటి, రెండు కాదు,ఇలా కోర్టుధిక్కారం వ్యాజ్యాలు వేలసంఖ్యలో ఉన్నాయి. అసలు కోర్టుకు రాని వ్యధలుఎన్నో తెలియదు? మంచం దిగలేని అనారోగ్యంతో ఉన్నాని కోర్టుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారంటే ఈ అధికారులు ఎంతగా బరి తెగించారో అర్థం చేసుకోవచ్చు. వారు క్షమార్హులు కాదు. కోర్టు ఖర్చులతో పాటు భారీ జరిమానాలు వేసి రాబట్టాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పుస్తకాల కొరత లేకుండా చూడండి

తెలంగాణ ప్రభుత్వం వివిధ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. వివిధ నోటిఫికేషన్లకు సంబంధించి ప్రామాణికంగా తెలుసు అకాడమీ పుస్తకాలను ప్రామాణికంగా తీసుకోబడుతుంది.కానీ చాలావరకు తెలుగుఅకాడమీలో పుస్తకాలను నిరుద్యోగులకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు తెలుగు అకాడమీ పుస్తకాలను కొనడానికి వెళ్లినప్పుడు అందుబాటులో లేవు. కావున నిరుద్యోగులు, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి పుస్తకాలు కొనుగోలు చేస్తామంటే అకాడమీ పుస్తకాలు లేనందున చాలా ఇబ్బంది పడవలసి ఉంటుంది.

-దేవులపల్లి రమేష్, నంగునూరు, సిద్దిపేట జిల్లా

### పిల్లల చదువుకు గ్రహణం?

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పఠనాసామర్థ్యం చాలా పేవలంగా ఉన్నట్లు ప్రథమ్ సంస్థ సర్వేలో వెల్లడయింది.అలాగే పాఠశాలల్లో మౌలికసదుపాయాలు, నిర్వహణ కూడా అధ్వాన్నంగా ఉన్నట్లు తేలింది. ఇప్పటివరకు పాలకులు చెబుతున్న దానికి వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉన్నట్లు మరోసారి ధృవపడింది. నాడు-నేడు, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు, ఆంగ్ల బోధనతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు అంటూ భారీ ప్రకటనలతో రంగుల ప్రపంచాన్ని చూపించారు మన పాలకులు. నిజానికి తగినంత మంది ఉపాధ్యాయులు లేరు. పుస్తకాలు సకాలంలో అందవు. బడ్జెట్ కేటాయింపులు అంతంత మాత్రమే. చిత్తశుద్ధి లేని ఆర్భాటపు ప్రచారం మాని విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకుండా తరగతి గదుల్లో గట్టి పునాదికి తగు చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఆర్‌బికెల మూణ్ణాళ్ల ముచ్చట!

కేంద్రప్రభుత్వ నిధులతో ఏర్పాటు అయిన ఆర్‌బికెలు (రైతు భరోసా కేంద్రాలు)ఆశించిన ఫలితాలు ఇవ్వని పరిస్థితి నెలకొంది. పలుచోట్ల భవన యజమానులకు నెలల తరబడి అద్దె చెల్లించకపోవడంతో మూతపడుతున్నాయి. సిబ్బంది సేవలు కూడా అంతంత మాత్రమే. కర్షకుల పంట నమోదులో కూడా ఘోరంగా విఫలం అయ్యారు. ఎరువులు, విత్తనాల సరఫరా మాటలకే పరిమితం. సిబ్బంది కొరత, ఆ ఉన్న సిబ్బంది కూడా అమూల్ పాల సేకరణకు పరిమితమయ్యారు. పాలకుల ప్రచారానికి తప్పితే ఈ ఆర్‌బికెల వలన రైతులకు ఒనగూడిన ప్రయోజనం శూన్యం అనే చెప్పాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### పరీక్షల తర్వాత బోధనా?

రాష్ట్రవ్యాప్తంగా గిరిజన గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీచేయాలని ఉపముఖ్యమంత్రిరాజన్నదొర, తాపీగా విద్యార్థులకు పరీక్షలు దగ్గరపడుతున్న సమయంలో ఆదేశాలు జారీ చేశారు. ఈ భర్తీ ప్రక్రియ ముగిసి,వారువిధుల్లో చేరేసమయానికివిద్యాసంవత్సరం ముగుస్తుంది. ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థుల పఠనా సామర్థ్యం చాలా తక్కువగా ఉన్నట్లు తాజా సర్వే ఫలితాలు ధృవపరుస్తున్నాయి.ఒక్కగురుకులాలే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి. పాలకుల తప్పిదాలతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం కాకూడదు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం

*ప్రభుత్వ విద్యుత్పత్తి, పంపిణీ విధానాలతోపాటు తెలంగాణ రాష్ట్ర విద్యు చ్ఛక్తి రెగ్యులేషన్ కమిషన్ నిర్వహణా తీరును సైతం ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ వాటిని మెరుగుపరచడానికి అవసరమైన చర్యలతో లాభాల బాటపట్టిస్తూ ముందుకు సాగాలే తప్ప విద్యుత్ రంగ నష్టాన్ని పదేపదే ఛార్జీల పెంపుదల రూపంలో వినియోగదారులపై రుద్దితే గాంధేయ మార్గంలో విద్యుచ్ఛక్తి ఛార్జీల పెంపుదలకి వ్యతిరేకంగా మరోసారి ఓ విస్తృతమైన ప్రజా ఉద్యమ నిర్మాణం తప్పకపోవచ్చునే విద్యుచ్ఛక్తిరంగ నిపుణుల అభిప్రాయం ఏ మేరకు నిజమవుతుందో కాలమే తేల్చి చెప్పాల్సి ఉంది.*



నీలం సంపత్

వర్తమాన ప్రపంచంలో చీకటి తెరలను చీల్చుకుంటూ వెలుగు విరజిమ్మే శక్తితోపాటు ఈ దేశానికి, రాష్ట్రానికి వెన్నెముకగా కొనసాగుతున్నవ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి అవసరమైన మోటివ్ పవర్‌గా, వాటిఅభివృద్ధి ఓ వాహకంగా విద్యుచ్ఛక్తి నిర్వర్తిస్తున్న పాత్ర లోకవిదితమే. మానవ మనుగడను సుస్థిరం చేస్తున్న వివిధ రంగాలతో పోల్చినప్పుడు విద్యుచ్ఛక్తిరంగం వాటికి ఎంతో భిన్నంగా కన్పడుతోంది.విద్యుత్‌ను ఉత్పత్తిచేసి నిల్వచేయలేం. అదే విధంగా దాని వినియోగం పెరిగి ఉత్పత్తి తగ్గితే కోతలు అనివార్యమై అభివృద్ధి ఆగిపోతుంది. వినియోగదారులు సమస్యల్లో చిక్కుకుపోతారు. ఒకవేళ వినియోగంకన్నా ఉత్పత్తి ఎక్కువ జరిగితే దానికి సంబంధించిన స్థిర వ్యయాలను అనివార్యంగా భరించకతప్పదు. ఈ నేపథ్యంలో విద్యుచ్ఛక్తి డిమాండ్‌నూ,దానిని సంతృప్తి పరచాల్సిన స్థాయిలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని సమన్వయం చేస్తూముందుకు సాగడం ద్వారానే విద్యుచ్ఛక్తి రంగం తన మనుగడను సుస్థిరం చేసుకుంటూ రాష్ట్రాభివృద్ధికి మూలంగా మారుతుందని చెప్పకతప్పదు.దేశంలో సరళీకరణ విధానాల అమలుకన్నా ముందు ప్రభుత్వ విద్యుత్‌ఉత్పత్తి సంస్థలైన జెన్‌కోలు తక్కువ స్థిర వ్యయాలతోనే అత్యంత సమర్థవంతంగా,చౌకగా విద్యుత్‌ని ఉత్పత్తి చేసి పంపిణీ చేసేవి.విద్యుత్‌ఉత్పత్తిలో రాజకీయనాయకుల బినామీలు ప్రవేశించి వారి స్వార్థప్రయోజనాల కోసం జెన్‌కోల పనితీరుకు నష్టాన్ని చేకూరుస్తూ పరోక్షంగా ప్రభుత్వరంగ విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన జెన్‌కోలు సామర్థ్యంలేమితో నిర్వీర్యమవుతున్నందున ప్రైవేట్ రంగంలోనే కరెంట్ ఉత్పత్తి చేయాల్సివస్తోందని ప్రచారం చేస్తున్న వైనం బహిరంగ రహస్యమే.ప్రభుత్వం ప్రజాసంక్షేమ కార్యక్రమాలలో అనునిత్యం బిజీగా ఉండాల్సిన నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి తోసహా అన్ని ఉత్పత్తిరంగాల నుండి ప్రభుత్వం వైదొలుగుతూ సదరు ఉత్పత్తిరంగాలను ప్రైవేట్‌పరం చేస్తున్నామనే ప్రభుత్వాల వాదన దురదృష్టకరమేకాదు గుప్పెడు పెట్టుబడిదారుల చేతుల్లోకి గంపగుత్తగా ఈ దేశ ఆర్థికవ్యవస్థను అప్పగించడమేనని మేధావులు అనుకుంటున్నారు. వినియోగదారుల విద్యుత్ వినియోగం ఒక స్లాబ్‌నుండి మరొక శ్లాబ్‌లోకి మారినప్పుడు టెలిస్కోపిక్ పద్ధతిలో గతంలో అదనపు ఛార్జీలను అదనపు వినియోగానికే వర్తింప చేసేవారు. కాని నేడు తెలంగాణ ఈ.ఆర్.సిమాత్రం అలా కాకుండా నాన్ టెలిస్కోపిక్ పద్ధతిలో మొత్తం వినియోగించుకున్న యూనిట్లపై అదనపు ఛార్జీల వసూలు చేస్తుండడం మధ్యతరగతి వినియోగదారులకు నిస్సందేహంగా నష్టాన్ని కలిగించేదేనని చెప్పక తప్పదు. ఈ నేపథ్యంలో 100నుండి 200 యూనిట్లలోపు విద్యుచ్ఛక్తిని 200 నుండి300 యూనిట్ల విద్యుఛక్తిని వాడుకునే వినియోగదారులు నాన్‌టెలిస్కోపిక్ పద్ధతి పుణ్యమామని 28.70 శాతం నుండి 23.66శాతం అధికఛార్జీల వలలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం విద్యుత్ సంస్థలు 45వేల కోట్లరూపాయల నష్టాలతో కొట్టుమిట్టాడుతున్నవి. అందులో దాదాపు 21వేల కోట్లరూపాయలు తెలంగాణ ప్రభుత్వ సంస్థల నుండే రావాల్సినవి కావడం బాధాకరం. దీనికి అదనంగా సబ్సిడీల రూపంలో డిస్కంలకు చెల్లించాల్సిన వేలకోట్ల రూపాయలను చెల్లించకపోవడం, వ్యవసాయ రంగానికి పంపిణీ చేస్తున్న ఉచిత కరెంట్‌ని లెక్కలోకి తీసుకోకపోవడం కూడా నష్టాలకు కారణమవుతున్నాయి. విద్యుచ్ఛక్తి చట్టం 2003 అమలులోకి వచ్చిన తర్వాత విద్యుత్ సంస్థలకు అధిక ఆదాయాన్ని సమకూర్చే పరిశ్రమలు, వ్యాపార సంస్థలు డిస్కంల నుండి కాకుండా నేరుగా బహిరంగ మార్కెట్లో విద్యుత్‌ని కొనుగోలుచేసే వెసులుబాటు ఫలితంగా ఛార్జీల పెంపుదలతో సదరు వినియోగదారులు డిస్కంలకు దూరమవడంతో వాటి నష్టాలు మరింత పెరిగే అవకాశముంది. మరోవైపు నిఘాలోపంతో భారీమొత్తంలో కొనసాగుతున్న విద్యుత్ చౌర్యాన్ని అరికట్టలేకపోవడం కూడా విద్యుత్ రంగంలో నష్టాలకు



కారణమవుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. విద్యుత్ సంస్థల ఖర్చుల్లో 85శాతం కొనుగోలు ఖర్చే కావడంతోపాటు గత కొన్ని సంవత్సరాలుగా ఇది శరవేగంగా పెరుగుతోంది. తక్కువ ధరకు నాణ్యమైన విద్యుత్‌ను పొందేవీలుని కలిగించే పోటీ బిడ్డింగ్ పద్ధతి స్థానంలో నామినేషన్ పద్ధతితో కమిషన్ల కక్కుర్తికోసం యమ్.ఓ.యూలు చేసుకోవడం ద్వారా కరెంట్‌కొనుగోలు ప్రక్రియతో ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయనే విద్యుత్ రంగ నిపుణుల నిశ్చితాభిప్రాయాన్ని తోసిరాజనడానికి వీల్లేదు.మరోవైపు పిట్-హెడ్‌ప్లాంట్ల నిర్మాణంపై దృష్టి పెట్టకపోవడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి కరెంట్ ఉత్పత్తి కాస్లీగా మారుతోంది. వ్యవసాయ రంగానికి ఉచిత కరెంట్‌పథకంలో భాగంగా రైతులకు ఎన్నిగంటలు కరెంట్ అవసరమో తెలుసుకోకుండా సప్లయ్‌చేయడం మూలాన దుబారా పెరుగుతుందనే అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకతప్పదు. ఈ క్రమంలో యేటా విద్యుచ్ఛక్తిశాఖ తయారు చేసే అగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్‌లో భాగంగా కాబోయే ఖర్చులు, రాబోయే ఆదాయం. ఒకవేళ రెవెన్యూలోటు ఎదురైతే దాన్ని పూడ్చుకోవడానికి సామర్థ్యాన్ని పెంచుకోవడం, ప్రభుత్వ సబ్సిడీలు చివరగా ఛార్జీలపెంపుదలపై ఆధారపడడం గమనార్హం. ఈక్రమంలో మొదటి రెండు వర్గాలను వదిలేసి ఛార్జీలపెంపుదలతో వినియోగదారుల నడ్డివిరుస్తున్న వైనం బాధాకరం.ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిన్నటికి నిన్న ఇక నుండి ఇంధన సర్దుబాటులో భాగంగా డిస్కమ్, ఈ.ఆర్.సి.లకు ఎలాంటి అనుమతి లేకుండానే వినియోగదారుల నుండి నెలనెలా విద్యుచ్ఛక్తి ఛార్జీలను పెంచుకునే వెసులుబాటును కలిగించడం రాబోయే కాలంలో వారిపై విద్యుచ్ఛక్తి ఛార్జీల పెంపు పెనుభారం పడే ప్రమాదముందని చెప్పకతప్పదు. ఈ నేపథ్యంలో 12 శాతం నష్టాలతో కునారిల్లుతున్న డిస్కమ్‌లను లాభాలబాట పట్టించడానికి టారిఫ్ పెంపుదలతో వినియోగదారులను బలిపశువులుగా మార్చడం సహేతుకం కాదని బుద్ధిజీవులనుకుంటున్నారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెల్లించాల్సిన వేలకోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా వాయిదావేస్తున్నందున విద్యుచ్ఛక్తి సరఫరాను నిలుపుదలచేసే అవకాశం లేకపోలేదు. అదే జరిగితే మళ్లీ విద్యుత్ కోతల ప్రమాదం తప్పదు. ప్రభుత్వం గత ఏడాది ఈ.ఆర్.సి అనుమతి లేకుండానే ట్రాన్స్‌ఫార్మర్లతోసహా, కరెంట్ స్తంభాలు, క్రాసారాలు,విద్యుత్ లైన్లలాంటి విద్యుత్‌ని నిరంతరం వినియోదారులకు అందించే వివిధ పరికరాలను కాలానుగుణంగా మార్చి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటుచేయడం కోసం అవసరమైన ఆర్థిక వనరుల సేకరణలో భాగంగానే డెవలప్‌మెంట్ ఛార్జీలు వసూలు చేయాలనే నిర్ణయాన్ని తీసుకొని చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఆరువేల కోట్లరూపాయలను వినియోగదారుల ముక్కుపిండి వసూలు చేసినవైనం బహిరంగరహస్యమే.దీనికి కొనసాగింపుగా 'ట్రూ-అప్ పేరుతోఈ సంవత్సరంలో మరో16వేల కోట్ల రూపాయలను ఛార్జీల పెంపుదలతో వినియోగదారుల నుండి వసూలు చేయడానికి ఈ.ఆర్.సి సిద్ధమవుతున్నవైనం ఆందోళనకలిగిస్తోంది. ఓవైపు కరోనా కల్లోలంతో ఉన్న ఉపాధిఅవకాశాలను కోల్పోయి, జీరో ఆదాయంతో జీవితాన్ని గడుపుతున్న సందర్భంలో సగటు విద్యుచ్ఛక్తి వినియోగదారులపై డెవలప్‌మెంట్‌ఛార్జీల విధింపు అశనిపాతంగా అభివర్ణించకతప్పదు.ఆ షాక్ నుండి తేరుకోక ముందే ఇదివరకు కేవలం కమర్షియల్ వినియోగదారుల నుండి మాత్రమే వసూలు చేస్తున్న ఎ.సి.డి.ని ఈ నెల నుండి డొమెస్టిక్ వినియోగదారుల నుండివసూలు చేయాలనే ఈ.ఆర్.సి నిర్ణయం గోరుచుట్టుపై రోకటిపోటు లాంటిదే.ఎ.సి.డి రూపంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఛార్జీల రెగ్యులేటరీ కమిషన్ అత్యున్నత అధికారి సదరు డిపాజిట్ వసూళ్లకు సంబంధించి 6-2004 సర్క్యులర్‌ను ఉటంకిస్తూ విద్యుచ్ఛక్తి వినియోగదారులు గత సంవత్సరకాలంలో వాడుకున్న విద్యుత్‌వినియోగం ఆధారంగానే ఈఎ.సి.డి వసూలు చేస్తున్నామని,ఇది రీఫండబుల్ డిపాజిట్‌మాత్రమే అయినందున సదరు మొత్తాన్ని కరెంట్ కనెక్షన్ రద్దు చేసుకున్నప్పుడు లేదా వెనక్కితీసుకున్నప్పుడు తిరిగి వాపస్‌చేస్తామని చెప్పడంగమనార్హం. ఏ వినియోగదారుడైనా ఒకసారి విద్యుత్ కనెక్షన్ తీసుకుంటే ఆయన జీవిత కాలపర్యంతరం ఆ కనెక్షన్ కొనసాగడమే కాకుండా ఆయన మరణానంతరం కూడా ఆయన లీగల్ హేర్‌కు బదిలీ అవుతుంది. కరెంట్ కనెక్షన్‌వాపస్ లేదా రద్దు ఊహాజనితమే తప్ప నిజంకాదు. అలాంటప్పుడు ఎ.సి.డి తిరిగి వాపస్ చేయబడేదేనని టి.యస్.ఇ.ఆర్.సి ఉన్నతాధికారుల మాటలు సత్యదూరాలేనని బుద్ధిజీవుల మాటలతో ఏకీభవించకతప్పదు.ప్రత్యేక రాష్ట్రఆవిర్భావసమయంలో వేరు పడితే తెలంగాణ చీకటి పాలే అనే సవాల్‌ను స్వీకరించి కరెంట్‌కోతలే లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడం అభినందనీయ మే. కానీ అందుకు కొనసాగింపుగా భరించలేని స్థాయిలో మధ్యతరగతి వినియోగదారులపై విద్యుచ్ఛక్తి ఛార్జీలు విధించడమే బాధాకరం. ●

# నేరస్తులకు సరైన కౌన్సెలింగ్ అవసరం

ప్రసాదరావు

ప్రస్తుత ఆధునిక కాలంలో కూడా భారతదేశంలో నేరస్తులు పెరగడం అటు న్యాయస్థానాలకు, ఇటు పోలీసుజైళ్ల యంత్రాంగానికి పనిభారం పెరుగుతుంది. శిక్షపడిన ఖైదీలు కంటే, నేరారోపణ ఎదుర్కొంటున్న ఖైదీలే సుమారు77 శాతం మంది జైల్లో మగ్గుతున్నారు. నేరాలకు పాల్పడుతున్న వ్యక్తుల్లో ముఖ్యంగా సమాజంలో కుల,మత, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారే అధికంగా ఉండుట జరుగుతుంది. జైల్లో ఉన్నవారిలో 20.9శాతం ఎస్సీలు,11.24 శాతం ఎస్టీలు, ఓబిసి వర్గాలకు చెందిన వారు 35.06 శాతం, ముస్లింలు 20 శాతం, క్రైస్తవులు 2.47 శాతం, సిక్కు మతానికి చెందిన వారు 3.24 శాతం ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. నూతన జైళ్ల నిర్మించాలి అనేమాటలు వినబడుతున్నాయి.అసలు ఈ ఆధునిక కాలంలో జైళ్లు, ఖైదీలసంఖ్య రోజురోజుకు తగ్గుముఖం పట్టాలి. కానీ పెరుగుదల పట్లఆందోళన కలిగిస్తుంది.లోటుపాట్లు సరిచేసుకోవాలి. 2020 నుంచి 2021 కాలానికి సుమారు 15 శాతం నేరాలు, నేరస్తుల సంఖ్య పెరగడం బాధాకరం. దీనికి ప్రధాన కారణం విద్యలేకపోవడం. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం.రాజ్యాంగం ప్రకారం ప్రతీఒక్కరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అందరికీ అందేటట్లు, అందుబాటులో ఉండేటట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలుచేయాలి.కానీ రకరకాల జీవోలు, యన్‌ఈపి-2020 ద్వారా నాణ్యత కలిగిన విద్యను దూరం చేస్తున్నారు. అందరికీ అందుబాటులోకి వచ్చేటట్లు చేయడం లేదు. రాష్ట్రంలో ఇంగ్లీష్ మీడియం, మెర్జింగ్ పేరుతో ప్రాథమిక విద్యదూరంగా ఉండబోతుంది.బాలికలను పై చదువులకుదూరం చేస్తుంది.నూతన విద్యాప్రణాళిక ప్రకారం చిన్నతరగతుల నుండి పరీక్షలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా డ్రాప్ అవుట్స్ పెరుగుతారు.సంస్కృతం, వృత్తివిద్యలు,వాస్తు విద్యలకుఎక్కువగా చోటు కల్పించారు. దీంతో డ్రాప్ అవుట్స్ పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దాంతో సరైన విజ్ఞానం లేక ఉపాధి కోసం వక్రమార్గాలు పడుతూ,అసాంఘిక శక్తులుగా మారే అవకాశం కనపడుతుంది. పేదరికం, కుటుంబ, ఆర్థిక, సామాజిక, ఆరోగ్య పరిస్థితులు కూడా కొన్ని సందర్భాల్లో నేర ప్రవృత్తి పెరగడానికి కారణం అవుతున్నది. అలాగే సెల్‌ఫోన్లు, సోషల్ మీడియా ద్వారా హింసా ప్రవృత్తి, మహిళలపై అఘాయిత్యాలు, సైబర్ క్రైమ్ వంటివి పెరుగుతూ జైళ్లు, ఖైదీలు, నేరారోపణ ఎదుర్కొంటున్న వారితో కిక్కిరిసిపోతున్నాయి. దీంతో ఖైదీల్లో అనారోగ్యాలకు గురవుతున్నారు.2020లో కొన్ని జైలల్లో ఉన్న ఖైదీలు మరణించారు అని నివేదికలు చెబుతున్నాయి. ఖైదీల సంఖ్య తగ్గుముఖం పట్టాలి అంటే ముఖ్యంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులపాత్ర కీలకం. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు ఎక్కువ సమయం కేటాయించాలి. వారి జీవన విధానంపై పిల్లల స్నేహాలు, పిల్లలు చూసే వెబ్‌సైట్ల మీద దృష్టిసారించాలి. టీచర్స్ చక్కటి కౌన్సిలింగ్ ఇవ్వాలి. చదువు పూర్తయిన యువతకు ప్రభుత్వాలు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలి. ●

# జాతిని నడిపించిన నేతాజీ ఉద్యమం

డా. దేవులపల్లి పద్మజ

ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ప్రభావతీదేవి, జానకీనాథ్‌బోస్ దంపతులకు 1897 జనవరి 23న భారతదేశంలోని కటక్ ప్రాంతంలో జన్మించెను. తండ్రి జానకీనాథ్ ధనవంతుడు, తీవ్రమైన జాతీయ వాది. బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి కూడా ఎన్నికైనాడు. బోస్ బాల్యం,విద్యాభ్యాసం కటక్‌లో, రావెన్షా కాలేజియేట్ స్కూలులోను, కోల్‌కత్తాలోని స్కాటిష్ చర్చి కాలేజీలోను, ఫిడ్జ్ విలియమ్ కళాశాలలోను, జి.కె యూనివర్సిటీలోను సాగింది.1920లో బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై నాల్గవస్థానంలో నిలిచారు. ఆంగ్లం అత్యధిక మార్కులతో సాధించినా 1921 ఏప్రిల్‌లో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంవైపు అడుగులువేశారు.తండ్రి నుంచి వచ్చిన జాతీయవాదం బోసును స్వాతంత్ర్యసంగ్రామంలో ప్రధాన పాత్ర వహించేలా చేసింది. బ్రిటిష్ తమ యుద్ధ సమస్యలు పరిష్కారమైనాక స్వాతంత్ర్యం ఇచ్చెదరని గాంధీ, నెహ్రూ వంటివారు భావించారు. అయితే 2వ ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్‌వారి పరిస్థితిని అవకాశంగా తీసుకొని త్వరగా స్వాతంత్ర్యం సంపాదించాలని బోసు బలంగా వాదించారు.ఈ వాదనలకు ఇటాలియన్ రాజనీతిజ్ఞులు గారిబాల్డీ, మాజినీ సమర్థించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశం ముస్తఫా కమాల్ పాషా అతాతుర్క్ నాయకత్వంలోని టర్కీదేశం వలె కనీసం రెండు దశాబ్దాల కాలం సోషలిస్ట్ నియంతృత్వ పాలనలో ఉండాలని కూడా బోస్ అభిప్రాయం. ఈ సందర్భంగా బోసు అనేకమంది బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకులను కలుసుకొనెను.అయితే అప్పుడు అధికారంలో ఉన్న కంజర్వేటివ్ పార్టీ నాయకులెవరూ బోసుతో సమావేశానికి సుముఖత చూపలేదు. తరువాతకాలంలో అట్లీ నాయకత్వంలోని లేబర్‌పార్టీ ప్రభుత్వ కాలంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినదని మనం గమనించవలసిన విషయం. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో సుభాష్‌చంద్రబోసు భారత స్వాతంత్ర్యసమరానికి మద్దతు కూడగట్టుకునేందుకు జర్మనీ వెళ్లారు.ఆ సమయంలో జర్మనీ - బ్రిటన్ యుద్ధం జరుగుతోంది. బోసు రెండుసార్లు భారతీయ జాతీయ కాంగ్రెసుకు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయబేధాల వలన ఆ పదవికి రాజీనామా చేశారు. అహింస, సంఘీభావాలతో భారతదేశం దాస్యశృంఖలాల నుండి విముక్తి కాలేదని గ్రహించి పోరుబాట కూడా ముఖ్యమని, దానికి తగిన మద్దతు పొరుగుదేశాల నుంచి సంపాదించుటకు విరామమెరుగని కృషి చేశారు. ఆ సమయంలో 'ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్' దేశభక్తి జాతీయవాదం సుభాష్ రక్తంలో జీర్ణించుకుపోయి ఎటువంటి ఒత్తిడులైనా వెరవకుండా ఎదురునిలిచేవాడు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైన కారణంగా ఆంగ్లేయులను దెబ్బతీయుటకు సువర్ణావకాశంగా భావించాడు. తన మద్దతుకు రష్యా,జర్మనీ, జపాను దేశాలలోని భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు,ఔత్సాహికులతో భారత జాతీయసైన్యాన్ని ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేశారు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక,దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ఫౌజ్‌ను సింగపూరులో ఏర్పాటు చేశారు. బోసు రాజకీయ అభిప్రాయాలు, జర్మనీ, జపానుతో అతని మిత్రత్వంపై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు విమర్శిస్తే మరికొందరు వాస్తవిక దృష్టితోచేసిన ప్రయత్నాలుగా బోసును అభిమానిస్తారు. మాతృదేశం నుండి బ్రిటిష్ పాలకులను తరిమికొట్టేందుకు సాగిన సుదీర్ఘ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చివరి దశలో ఆజాద్ హింద్ ఫౌజ్ భారతజాతీయసైన్యం సాగించిన సాయుధ పోరాటంలో ఆదినుండి అంతంవరకు ముస్లిం పోరాట యోధులు ప్రధానపాత్ర పోషించారు.1941లో జనవరి 16,17 తేదీలలో సుభాష్ ఆంగ్ల ప్రభుత్వ గూఢాచారి వ్యవస్థకు కళ్లుగప్పి మహమ్మద్ జియావుద్దీన్ పేరుతో కోల్‌కత్తాలోని తన గృహం నుండి తప్పించుకున్నప్పుడు ఆ 'గ్రేట్ ఎస్కేప్' కోసం అవసరమైన ఏర్పాట్లను నేతాజీసహచరుడు మియా అక్బర్‌షా స్వయంగా నిర్వహించారు.పఠాన్ వేషంలో నేతాజీ అఫ్ఘాన్ గుండా ప్రయాణం సాగించాల్సి వచ్చినప్పుడు ఆంగ్ల గుఢాచారులు,వారి తొత్తులు ఆయనను ఏమాత్రం గుర్తుపట్టకుండా ఆజాద్ ఖాన్ తోడ్పడ్డారు. ఆ తరువాత సుభాష్ అఫ్ఘాన్ సరిహద్దులు దాటేవరకు మియా అక్బర్ షా ఏర్పాటుచేసిన పఠాన్‌యువకులు,చంద్రబోసు అంగరక్షకులుగా కళ్లలో పెట్టుకుని కాపాడుతూ ముందుకు తీసుకెళ్లగా,ఆయనజర్మనీ చేరేంతవరకు మహమ్మద్ షరీఫ్ వంటి ప్రముఖులు తోడ్పాటునిచ్చారు.దీంతో ముస్లింలతో బోసుకు ఎంతటి అవినాభావ సంబంధం ఉందో పరస్పర సహకార మైత్రివుండేదో మనం తెలుసుకోవచ్చును. 1941 మార్చి 27వ తేదీన జర్మనీ రాజధాని బెర్లిన్ చేరుకున్న నేతాజీ తొలుత స్వేచ్ఛా భారత కేంద్రం (ఫ్రీ ఇండియా సెంటర్)ను ప్రారంభించారు. ఆ క్రమంలో నేతాజీకి పరిచయం అయిన ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్‌కు చెందిన అబిద్ హసన్ సఫ్రానీ 1941 నవంబరులో సుభాష్ ఏర్పాటు చేసిన భారతీయ కమాండో దళంశిక్షకులుగా వ్యవహరించారు.ఆజాద్ హింద్ రేడియో ద్వారా నేతాజీచేసిన ప్రసంగాల ప్రసారంలో బహుభాషలలోప్రవేశం ఉన్న అబిద్ సహకరించేవారు. స్వాతంత్ర్యోద్యమ సాహిత్య చరిత్రలో చిరస్మరణీయంగా నిలచిపోయిన నేతాజీ -జైహింద్ పదాలు అబిద్ సృజనాత్మక సామర్థ్యంనుండి జనించినవే. బ్రిటిష్ ప్రభుత్వం ఏకపక్షంగా కాంగ్రెస్‌నుసంప్రదించకుండా భారతదేశం తరపున యుద్ధాన్ని ప్రకటించింది.కనుక బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్‌లిన్ విత్‌గోనిర్ణయం పట్ల బోసు పెద్దఎత్తున నిరసనప్రదర్శనలు ప్రారంభించారు.వెంటనే బ్రిటిష్ వారు బోసును కారాగారంలో నిర్బంధించారు.ఏడు రోజుల నిరాహార దీక్షఅనంతరం విడిచిపెట్టారు. కానీ అతనిని ఇంటి పర్యవేక్షణలో ఉంచారు. ఇక అప్పట్లో తనను దేశం వదలి వెళ్లనివ్వరని గ్రహించిన బోసు 1941 జనవరి 19న ఒక పఠాన్‌వేషంలో తన మేనల్లుడు శిశిర్‌కుమార్ బోసుతోడుగా ఇంటినుండి తప్పించుకున్నాడు. ముందుగా పెషావర్ చేరుకున్నాడు. అక్కడ అతనికి అక్బర్ షా,మొహమ్మద్ షా,భగత్ రామ్ తల్వార్ మొదలైనవారితో పరిచయమైంది.1941జనవరి 26న గడ్డంపెంచి ఒక మూగ, చెవిటివానిలాగ నటిస్తూ, అఫ్ఘానిస్థాన్ వాయువ్య సరిహద్దు ప్రాంతం ద్వారా మియా అక్బర్ షా, ఆగాఖాన్ సహకారంతో అఫ్ఘానిస్థాన్ సరిహద్దులకు చేరుకున్నాడు.రష్యాకు, బ్రిటన్‌తో ఉన్న వైరం వల్ల బోసును మాస్కోకుపంపి జర్మనీ రాయబారిఘూలెన్‌బర్గ్కి అప్పగించారు.అక్కడ విదేశీవ్యవహారాల శాఖాధిపతుల వద్ద కొంత సఖ్యత దొరికింది.తమ శతృవుల కూటమి అయిన అగ్రరాజ్యాల సహకారంతో బోసు తప్పించుకున్నాడని తెలియగానే అతనిని జర్మనీ చేరకముందే హత్యచేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం తమ రహస్యఏజెంట్లను నియమించింది. బ్రిటిష్ గూఢాచారి దళానికి చెందిన స్పెషల్ ఆపరేషన్స్ఎగ్జిక్యూటివ్ ఈ పనిని చేపట్టింది.1945 ఆగస్టు18,19 తైవాన్ విమానప్రమాదంలో మరణించినట్లు ప్రకటించారు. ఈ మహనీయుని దేశభక్తిని గుర్తించి సుభాష్ చంద్రబోసు జన్మదినాన్ని పరాక్రమ్ దివస్‌గా ప్రకటించడం సంతోషించవలసిన విషయం. ●



నేడు నేతాజీ సుభాష్ చంద్రబోసు జయంతి

# వారంరోజుల్లో 13 వేల మందికి కరోనా కాటు!

## అంతకుముందు వారంలోనే 60వేల మంది మృత్యువాత, చైనాలో పతాకస్థాయికి చేరిన కరోనా మరణమృదంగం




**బీజింగ్, జనవరి 22:** చైనాలో ఈనెల 13నుంచి 19 తేదీలమధ్య వారంరోజుల్లోనే 13 వేలకుపైగా కొవిడ్ మరణాలు సంభవించినట్లు తేలింది. జనాభాలో అత్యధిక శాతానికి కొవిడ్ వైరస్ సోకిందని వైద్యరంగ అధికారులే చెపుతున్నారు. చైనాలో ఒక వారం రోజులకుముందు సుమారు 60వేలమంది కొవిడ్ ఆసుపత్రుల్లో చనిపోయినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈనెల 12వ తేదీనే ఈ మరణాల సంఖ్య వెలుగులోకి వచ్చింది. గతనెలనుంచి వైరస్ కట్టడి కార్యాచరణ మరింత కఠినంగా అమలుచేయడంతో బీజింగ్ఈ గణాంకాలను అంగీకరించడంలేదు.చైనాకు చెందిన సెంటర్ఫర్ డిసీజ్ కంట్రోల్(సిడిసి)ఒక ప్రకటనచేస్తూ శనివారం ఒక్కరోజే 681 మంది ఆసుపత్రుల్లో చేరారని, వీరంతాకూడా శ్వాసకోశ ఇబ్బందులతో వైరస్కారణంగా మృతిచెందారని వెల్లడించింది. అంతేకాకుండా 11,977 మంది కొవిడ్ తోపాటు ఇతరత్రా వ్యాధులతోమృతిచెందినట్లు వెల్లడించింది. ఇవికాకుండా ఇళ్లవద్దనే ఉంటూ మృతి చెందిన వారు కూడా ఉన్నట్లు తేలింది. ఎయిర్ఫినిటి అనే స్వతంత్ర అధ్యయనసంస్థ చైనాలో రోజువారి కరోనా మరణాలు కొత్త సంవత్సరం రోజునే 36వేలుగా ఉన్నట్లు వెల్ల డించింది. జీరోకొవిడ్ పాలసీని డిసెంబరులో సడలించిన తర్వాతనుంచి ఇప్పటివరకూ సుమారు ఆరులక్షలమందికిపైగా చనిపోయి ఉంటారని అంచనా వేసింది. ఇటీవలికాలంలోనే కోటిమందికిపైగా దేశవ్యాప్తంగా రాకపోకలు సాగించారు. దీర్ఘకాలంపాటు తమ కుటుంబానికి దూరంగా ఉన్నవీరంతా కొత్తసంవత్సరం సందర్భంగా ఆదివారం ఇళ్లకువెళ్లేందుకు భారీ సంఖ్యలో రాకపోకలు సాగించారు. దీనివల్లనే వైరస్ మరోసారి విజృంభించిందని వైద్యనిపుణుల అంచనా. దేశంలోని వైద్యనిపుణులు మాత్రం చాంద్రామన కొత్తసంవత్సరం సందర్భంగా ఇళ్లకుభారీ సంఖ్యలో వస్తున్నప్పటికీ మరోవేవ్ కొవిడ్ ఉండకపోవచ్చునిచెపుతున్నారు. ఈ శీతాకాలం వేడుకలకోసం భారీ సంఖ్యలో వస్తుండటంవల్ల మరోసారి కరోనావేవ్ ఉంటుందన్న భయాలున్నాయి. ఈమహమ్మారి ఇప్పటికే దేశంలోని 80శాతం మందికి సోకిందని సిడిసి వ్యాధినిర్ధారణ నిపుణుడు వూ జున్యోయు తెలిపారు. అయితే రానున్న రెండుమూడు నెలల్లో మరో వేవ్ వస్తుందన్నది మాత్రం ఊహాజనితమేనని ఆయన అన్నారు. ఫిబ్రవరి ఒకటవ తేదీనాటికి ఇళ్లకు చేరుకునేందుకుగాను అత్యధికసంఖ్యలోప్రజలు రాకపోకలుసాగించారు. చైనా రవాణాఅధికారులు కూడా కనీసం 200 కోట్ల ట్రిప్పులు నడిపించవచ్చని అంచనా వేసారు. అయితే దీనివల్ల కరోనా వేవ్కూడా మరోసారి ఉధృతం అవుతుందన్న భయాలు కూడా లేకపోలేదు.

## న్యూజిలాండ్ ఉపప్రధానిగా కార్మెల్ సెపులోని



**వెల్లింగ్టన్,జనవరి 22:** న్యూజిలాండ్ కొత్తప్రధానమంత్రిగా క్రిస్హిప్కిన్స్ నియామకం ధృవీకరించిన తర్వాత ఆయన తన ఉప ప్రధానమంత్రిగా కార్మెల్ సెపులోనిని ఎంపిక చేసినట్లు ప్రకటించారు. 44 ఏళ్ల హిప్కిన్స్ ప్రధానిగా జెసిండా ఆర్థర్న్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఆయనపేరును అధికార లేబర్పార్టీ ప్రకటించిన తర్వాత నిర్వహించిన మీడియా సమావేశంలో కార్మెల్ సెపులోనిని ఉపప్రధానిగా ఎంపికచేసినట్లు వెల్లడించారు. ప్రధానిగా జెసిండా ఆర్థర్న్ ఎన్నికలకుముందే తాను రాజీనామాచేస్తున్నట్లు ప్రకటించారు. ఎనిమి దినెలల్లో ఎన్నికలకు వెళుతున్న న్యూజిలాండ్లో ఎదురయ్యే రాజకీయ సం క్షోభం అధిగమించేందుకు అధికారంలోని లేబర్పార్టీ చాకచక్యంగా అడుగులు వేసింది. ప్రతిపక్షంలోని నేషనల్పార్టీకి ఎంతమాత్రం అవకాశం ఇవ్వకుండా వెనువెంటనే సమావేశం నిర్వహించి 44 ఏళ్లక్రిస్ హిప్కిన్స్ ను ఎంపిక చేసింది. జెసిండా కేబినెట్లో విద్యాశాఖ, ప్రజావ్యవహారాలు, పోలీస్శాఖలను పర్యవేక్షించిన అనుభవంతో లేబర్పార్టీ అయన్నే ప్రధాని అభ్యర్థిగా ఎంపికచేసి ప్రకటించింది.



## జమ్మూలో మూడో పేలుడు, గాయపడ్డ ఓ పోలీస్

**జమ్ము, జనవరి 22:** జమ్మూలో జంట పేలుళ్ల ఘటన మరువకముందే మూడో పేలుడు జరిగింది. శనివారం అర్ధరాత్రి తర్వాత జమ్మూలోని బజల్తాలోని సిద్ధా చౌక్వద్ద మూడో పేలుడు జరిగింది. ఈ ఘటనలో పోలీస్ ఒకరు గాయపడ్డారు. సిద్ధా చౌక్ వద్ద సురేంద్రసింగ్ అనే కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తుండగా..ఓ ఇసుక ట్రక్కు అక్కడికి వచ్చింది. తనిఖీల్లో భాగంగా ఆ ట్రక్కును ఆపగా..దానిలోని యూరియా ట్యాంక్ ఒక్కసారిగా పేలింది. ఈ ఘటనలో కానిస్టేబుల్ గాయపడ్డారు. ఆ తర్వాత అక్కడికి చేరిన అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అది ప్రమాదవశాత్తూ జరిగిన ఘటన కాదని, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో ఈ పేలుడుకి పాల్పడి ఉంటారని నిర్ధారించారు.

### సర్వాల్లో ఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన ఎన్ఐఎ

దీనికన్నా ముందు శనివారం ఉదయం జమ్మూలోని నర్వాల్ పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన జంట బాంబు పేలుళ్లలో 9మంది గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనల్లో అక్కడి గ్యారేజీలో నిలిపి ఉంచిన ఎస్యువి, ఆ పక్కనే ట్రాన్స్పోర్టునగర్లో ఆపిన మరో వాహనం పేలిపోయాయి. ఈ పేలుళ్లకు ఐఇడి వాడినట్లు అనుమానిస్తున్నారు. ఈ పేలుళ్ల వెనక ఎవరున్నారన్నది తెలుసుకునేందుకు జాతీయ దర్యాప్తు ఏజెన్సీ(ఎన్ఐఎ) అధికారులు ఆదివారం నర్వాల్ ప్రాంతానికి చేరుకున్నారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 140, ముగ్గురు మృతి

### దేశంలో మొత్తం బాధితులు 4,46,81,921

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి22:** భారత్లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 140 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,81,921కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,228 మంది కోలుకోగా 1960మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,733కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగాఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనాపాజిటీవ్ కేసులసంఖ్య 81,37,045కి చేరగా, 79,88,505 మంది వరకు కోలుకున్నారు.1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 68,29,426కి చేరింది. అందులో 67,56,620మంది కోలుకున్నారు.71,571మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,677 చేరింది.అందులో 40,32,222మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య35,94,598కి చేరింది. అందులో 35,56,509 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# 67.33కోట్లకు పైగా పెరిగిన కరోనా కేసులు

## 67.45లక్షలకు చేరుకున్న వైరస్ మరణాలు

**జెనీవా, జనవరి 22:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ తన ఉనికిని చాటుకుంటూ వస్తోంది పూర్తిగా తొలగిపోయిందనడానికి వీలులేకుండా రకరకాల వేరియంట్లతోప్రజలను భయపెడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 67.33 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.45 లక్షలమందిచనిపోయారు. మరో 44,636 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.17కోట్లమంది ఇప్పటికీ వైరస్తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 20 లక్షలమందిచనిపోయారు. మరో 6801 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.97 కోట్లకుపైగా నమోదయితే మరో 26.99 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.29 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.91 లక్షలమందిచనిపోయారు. మరో 9332 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.77 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.32 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో 21.79 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.24 లక్షలమందిచనిపోయారు. మరో 17,264 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ వైరస్తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.75 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.46 లక్షలమందిచనిపోయారు. మరో 10,293 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.37 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 2,58,440 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,53,994 మంది ఇప్పటికీమృత్యువుతోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.38 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 24,604 మందిచనిపోయారు. రికవరీలు 1.36 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.69 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# కారుబానెట్పై 8 కిలోమీటర్లు ఈడ్చుకెళ్లి వృద్ధుడి హత్య



**పాట్నా, జనవరి 22:** కారుబాన్నెట్పై కిలోమీటరుదూరం ఈడ్చుకువెళ్లిన బెంగళూరు సంఘటన మరువకముందే బీహార్లో కూడా అదే సంఘటన చోటుచేసుకుంది. 70 ఏళ్ల వ్యక్తిని ఒక కారుఢీకొట్టి ఆతడిని బాన్నెట్పై వేసుకుని ఎనిమిది కిలోమీటర్ల దూరం పరుగులుతీసింది. ఆతర్వాత డ్రైవరు బ్రేకులు వేయడంతో ఆ వృద్ధుడు బానెట్పైనుంచి కిందపడి మృతిచెందాడు. మృతుడు 70 ఏళ్ల శంకర్చౌదరిగా గుర్తించారు. కోత్వాపోలీస్ స్టేషన్పరిధిలోని బాంగ్రా గ్రామస్తుడని పోలీసులు గుర్తించారు. కోత్వాసమీపంలోని ఎన్హెచ్27పై చౌదరి బాంగ్రా రోడ్డును దాటుకుని వెళుతుండగా ఈస:గటన జరిగింది. తన సైకిల్పై వెళుతుండగానే ఈసంఘటన జరిగింది. బాధితుడు బాన్నెట్పైనుంచి డ్రైవర్ను కారును నిలపాలని పదేపదే ప్రాధేయపడినా డ్రైవర్ అదే స్పీడులో పోవడం కూడా సిసిఫుటేజిలో కనిపించింది. రోడ్డుపై వెళుతున్నవారు ఈసంఘటన చూసి అడ్డుకట్టకు ప్రయత్నించడంతో డ్రైవర్ బ్రేకులువేసాడు. దీనితో బానెట్పై ఉన్న శంకర్ వెంటనే కిందపడిపోయాడు. డ్రైవర్ ఆప్రాంతం నుంచి పరారీ కావడానికి వృద్ధుడిపైనుంచి కారునుపోనిచ్చాడు. దీనితో శంకర్చౌదరి చనిపోయాడు. కోత్వాపోలీస్ హెడ్ అనుజ్కుమార్ మాట్లాడుతూ కారును పిప్రాకోఠిపోలీసులు పట్టుకున్నారని, డ్రైవరు, కారులోని అందరుప్రయాణీకులు తప్పించుకున్నారని తెలిపారు. శంకర్ ఘోరమృతికి తీవ్రనిరసన తెలిపిన గ్రామస్తులు,స్థానికులు ఎన్హెచ్27ను దిగ్బంధించి బైఠాయింపు జరిపారు. కొన్నిరోజులక్రితమే 29 ఏళ్ల బిజినెస్మాన్ను ఎస్యువి బాన్నెట్పైనే మూడు కిలోమీటర్ల దూరం ఈడ్చుకుపోయారు. అదే బెంగళూరునగరంలో ఒక బైకర్ 71 ఏళ్ల వృద్ధుడిని కిలోమీటరు దూరంమేర ఈడ్చుకుపోయాడు. అలాగే ఢిల్లీలో అంజలిసింగ్ అనే 20 ఏళ్ల యువతి తెల్లవారుతున్న సమయంలో కొత్తసంవత్సరం ప్రారంబంలోనే ఇదేరీతిలో చనిపోయింది. తన స్కూటర్పై ఆమె ఇంటికి వస్తుండగా ఒక కారుఢీకొట్టి ఆమెను సుమారు 12 కిలోమీటర్లు దూరం ఈడ్చుకుపోయవడంతో మృతిచెందింది. ఈ కారును సుల్తాన్ఫూర్నుంచి కంఝివాలావరకూ పోనిచ్చాడు. ఇలాంటి సంఘటనలు ఇపుడు ఎక్కువగా ఉత్తరభారతంలోనే జరుగుతున్నాయి.

## అసెంబ్లీ ఎన్నికలకు రాజకీయ వలసలు షురూ



### బిజెపి గూటికి నాగాలాండ్లో సిట్టింగ్ ఎమ్మెల్యే

**కోహిమా,జనవరి 22:** ఈశాన్యరాష్ట్రాల్లో ఎన్నికల నగారా మోగడంతో రాజ కీయ పార్టీల్లో చురుకుదనం పెరిగింది. అవగాహనలు, పొత్తులతోపాటు పార్టీ ఫిరాయింపులు కూడా ప్రారంభం అయ్యాయి. నాగాలాండ్లో కూడా పార్టీ ఫిరాయింపులు ప్రారంభం అయ్యాయని చెప్పవచ్చు. మేఘాలయ, త్రిపుర ఎమ్మెల్యేలు అసెంబ్లీనుంచి రాజీనామాచేసి ఇతర పార్టీల్లోచేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం అవుతున్నారు. సొంతపార్టీనుంచి ఇతర పార్టీలకు వలసలు పోతున్నారు. నాగాలాండ్లోకూడా ఈ ఫిరాయింపులు షురూ అయ్యాయి. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన సిట్టింగ్ ఎమ్మెల్యే ఇంకాంగ్ ఎల్ ఇంచెన్ అసెంబ్లీస్థానానికి రాజీనామాచేసి తన ఎన్డిపిపి సభ్యత్వానికి కూడా రాజీనామాచేసారు. ఈసారి ఎన్నికల్లో ఆయన భారతీయ జనతాపార్టీతరపున పోటీచేస్తున్నారు. నాగాలాండ్పార్టీ ఫిరాయింపులపరంగా మొట్టమొదటి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఇంకాంగ్ నిలిచారు. మోకాక్చంగ్జిల్లాలోని కొరిడాంగ్ నియోజ కవర్గంనుంచి ఆయన ఎన్నికవుతూ వస్తున్నారు. ఆయన మాజీ మంత్రికూడా. తాను ఎన్డిపిపికి రాజీనామాచేసి బిజెపిలో చేరానని, బిజెపి విధానాలు తనకు ఎంతో నచ్చాయని, ప్రధానిమోడీ ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృద్ధిపథకాలే తమ నియోజకవర్గానికి కావాలని, ఆయన అధ్వర్యంలోనే తాను పనిచేయాలని నిర్ణయించుకున్నానని, ఒక చిత్తశుద్ధికలిగిన పార్టీకార్యకర్తగాపనిచేస్తానని తెలిపారు. రాష్ట్రంలో 60 నియోజకవర్గాలున్నాయి. ఎన్డిపిపి, బిజెపి మిత్ర పక్షాలుగా కొనసాగుతున్నాయి. 2018 ఎన్నికల్లో అదే విధంగా నడిచింది. ఎన్డి పిపి 40 స్థానాలకు, బిజెపి 20స్థానాల్లో పోటీచేసింది. ఈసారి ఎన్నికల్లో కూడా ఇదేవిధానం అనుసరిస్తోంది. ఏఏస్థానాల్లో ఏఏ పార్టీ అభ్యర్థులు పోటీచేస్తారన్నది స్పష్టతలేకపోయినా ఇంకాంగ్మాత్రం తాను బిజెపి అభ్యర్థిగా కొరిడాంగ్స్థానంనుంచేపోటీచేస్తానని చెప్పారు. కొరిడాంగ్స్థానం బిజెపికి ఇస్తారని చెప్పారని, అయితే బిజెపి ఇప్పటివరకూ తనకు టికెట్ ఇస్తామన్న హామీ ఇవ్వలేదన్నారు. 2018 ఎన్నికల్లో నాగా పీపుల్స్ ఫ్రంట్ ఏకైక అతిపెద్దపార్టీగా అవతరించింది. 26 స్థానాలు గెలిచింది. అయితే బిజెపని ఎన్డిపిపి ఆధ్వర్యంలోని సంకీర్ణం ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఎన్పిఎఫ్ అభ్యర్థిగా ఇంచెన్ గెలిచారు. గత ఏడాది ఏప్రిల్లో 21 మంది ఎన్పిఎఫ్ ఎమ్మెల్యేలు ఇంచెన్తో సహా ఎన్డిపిపికి ఫిరాయించారు. దీనితో ఆపార్టీ ప్రస్తుతం ఒక్క ఎమ్మెల్యేకూడా లేరు. అలాగే ప్రతిపక్షం అనేదే కనిపించకుడా పోయింది. ముఖ్యమంత్రి నైఫ్యూ రియో ఎన్డిపిపి ప్రభుత్వాన్ని ప్రతిపక్షమే లేకుండా నడపగలిగారు. అధికా రపార్టీకిచెందిన బిజెపి, ఎన్డిపిపి, ఎన్పిఎఫ్లు అందరూ అధికారాన్ని పంచుకున్నారు. గత ఏడాదే ఎన్పిఎఫ్ను కూడా ప్రభుత్వంలో చేర్చుకున్నారు.వచ్చేనెల 27వ తేదీ ఎన్నికలు జరగనున్న సందర్భంగా నాగాలాండ్లో ఇపుడిపుడే రాజకీయవలసలు ప్రారంభం అయ్యాయి.

# పటిష్ట భద్రత మధ్య కథువా జిల్లాలో పునఃప్రారంభమైన భారత్ జోడో యాత్ర



**కథువా/జమ్మూ, జనవరి 22:** జమ్మూకాశ్మీర్లోని కథువా జిల్లా హీరానగర్ నుంచి ఆదివారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో యాత్ర పటిష్ట భద్రత మధ్య పునఃప్రారంభమైంది. జమ్ములో రెండు పేలుడు సంఘటనలు జరిగిన దృష్ట్యా జోడోయాత్రకు గట్టి భద్రత కల్పించారు. ఒకరోజు విరామం తర్వాత హీరానగర్ నుంచి ముందుగా నిర్ణయించిన సమయం ప్రకారం ఉదయం ఏడు గంటలకు రాహుల్ గాంధీ పాదయాత్ర మొదలైంది. జమ్మూ-పఠాన్కోట్ జాతీయ రహదారి పొడవునా ఉన్నా అంతర్జాతీయ సరిహద్దును పోలీసులు, ఇతర భద్రతా సిబ్బంది మూసివేశారు. ఈ అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలోని హీరానగర్ ఉన్నది. జమ్మూ కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు వికార్ రసూల్వని, వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్భల్లాలు సహా వందలాది మంది పార్టీ కార్య కర్తలు త్రివర్ణపతాకాలను చేబూని వెంట నడవగా రాహుల్గాంధీ దాదాపు 8 గంటలకు లోండి చెక్పాయింట్ దాటి సాంబ జిల్లాలోని తప్యాల్- గగ్వాల్లోకి ప్రవేశించారు. అప్పటికే ఆ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు జోడో యాత్రకు స్వాగతం పలికారు. కాగా, జోడో యాత్ర దాదాపు 25 కి.మీ. దూరం చేరిన తర్వాత చక్నానక్ వద్ద రాత్రిపూట ఆగుతారు. తర్వాత సాంబాకు చెదిన విజయ్పూర్ నుంచి జమ్మూకు బయలుదేరే పాదయాత్ర అక్కడికి సోమవారం నాటికి చేరుతుంది. జోడోయాత్ర శాంతియుతంగా జరిగేందుకు గట్టి నిఘాతోపాటు పోలీసులు, సిఆర్పిఎఫ్, ఇతర భద్రతా బృందాలు రాహుల్గాంధీకి తగిన విధంగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. శనివారం జమ్మూ నగర శివార్లలోని నర్వాల్ ప్రాంతంలో రెండు బాంబుపేలుడు ఘటనలు జరిగిన దృష్ట్యా జమ్మూ కాశ్మీర్ అంతటా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కాగా ఈ బాంబుపేలుడు ఘటనల్లో తొమ్మిది మంది గాయపడిన విషయం విదితమే. కారు రిపేరు షాప్ ద్ద పార్కు చేసిన ఎస్యువి వాహనం, నర్వాల్ ప్రాంతంలోని ట్రాన్స్ పోర్టు నగర్ సమీపంలోని జంక్యార్డ్ వద్ద ఓ వాహనం వద్ద జరిగిన రెండు పేలుడు ఘటనల్లో ఐఇడి పేలుడు పదార్థాలు ఉపయోగించి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. రాహుల్గాంధీ జోడోయాత్ర, త్వరలో జరగనున్న గణతంత్ర దినోత్సవాల నేపథ్యంలో ఈ ప్రాంతంలో భద్రతా సంస్థలు కట్టుదిట్టమైన ఏర్పాటు చేసినప్పటికీ ఉగ్రదాడి జరిగింది.

గత యేడాది సెప్టెంబరు 7న కన్యాకుమారి నుంచి ప్రారంభమైన రాహుల్గాంధీ జోడో యాత్ర గురువారం నాడు పంజాబ్ నుంచి జమ్మూ కాశ్మీర్లోకి ప్రవేశించింది. షెడ్యూల్ ప్రకారం.. జోడో యాత్ర ఈ నెల 30న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో రాహుల్గాంధీ జాతీయ పతాకాన్ని ఎగురవేయడంతో శ్రీనగర్లో పరిసమాప్తం అవుతుంది.

## అసోం సిఎంకు షారుఖ్ ఫోన్



### ఆందోళన వద్దని సిఎం హామీ

**గువాహతి, జనవరి 22:** బాలివుడ్ మెగాస్టార్ షారూఖ్ ఖాన్ నటించిన పఠాన్ విడుదలసందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగనీయబోమని అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ షారూఖ్కు హామీ ఇచ్చారు. ఎలాంటి సంఘటనలు, ఉద్రిక్తతలకు తావులేకుండా శాంతిభద్రతలు పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని, ఆందోళన వద్దని ఆయన భరోసా ఇచ్చారు. అంతకుముందురోజే షారూక్ ఎవరు, పఠాన్ ఏమిటి అని ప్రశ్నించిన అస్సాం ముఖ్యమంత్రి అదేరోజు రాత్రి షారూఖ్ ఖాన్ తనతో ఫోన్లో మాట్లాడారని, తన చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్వద్ద కొనసాగుతున్న అలజడులను ప్రస్తావించారని ట్వీట్చేసారు. థియేటర్వద్ద జరిగిన ఒక సంఘటనపై ఆయన మాట్లాడారని, తాను ఎలాంటి ఆందోళన వద్దని భరోసాచ్చినట్లు తెలిపారు. తాము విచారణజరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు. షారూక్ ఎవరు, ఆయన చిత్రం పఠాన్గురించి కూడా తనకు ఏమీ తెలియదని, అస్సాంలోని ప్రజలు కేవలం అస్సామీ చిత్రాలపైనే ఆందోళన వ్యక్తంచేస్తారని, బాలివుడ్పై కాదని అన్నారు. షారూక్నుంచి తనకేమీ ఫోన్రాలేదని వస్తే పరిశీలిస్తామని శాంతిభద్రతలు ఉల్లంఘిస్తేఎవరిపైన అయినాచర్యలు తీసుకుంటామని చెప్పారు. గువాహతిలోని చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్వద్ద భజరంగ్దళ్కు చెందిన కార్యకర్తలు చిత్రంపోస్టర్లను చించిఉద్రిక్తతలు సృష్టించారని బాద్షాకు తెలిసింది. దీనిపై ఆయన అస్సాం ముఖ్యమంత్రితో ఫోన్లో మాట్లాడి సహకారం కోరారు. సినిమా థియేటర్ యజమానికూడా తనకు షారుక్నుంచి ఫోన్కాల్ వచ్చిందని చెప్పారు. థియేటర్వద్ద ఏం జరిగిందన్నది అడిగి తెలుసుకున్నారని, ఆయన ఆందోళనతో ఉన్నట్లుగోల్డ్సినిమా సిఇఒ రాజీవ్బోరా తెలిపారు. పఠాన్చిత్రంలోని బేషరమ్రంగ్పాటకు సంబంధించి దేశవ్యాప్తంగా నిరసనలు ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ చిత్రం ఈనెల 25వ తేదీ విడుదలకావాల్సి ఉంది. విహెచ్పి అయితే ఈచిత్రాన్ని నిషేధించాలని పట్టుబడుతోంది.

## శ్రద్ధావాకర్ హత్యకేసులో 3 వేల పేజీల ఛార్జిషీట్



**న్యూఢిల్లీ, జనవరి 22:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన శ్రద్ధా వాకర్ హత్య కేసులో మూడువేల పేజీల ఛార్జిషీట్ను పోలీసులు సిద్ధం చేశారు. అందులో ఫోరెన్సిక్, ఎలక్ట్రానిక్ ఆధారాల గురించి పేర్కొన్నారు. 100 మంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేశారు. వీటి ఆధారంగా తుది ఛార్జిషీట్ను రూపొం దించనున్నారు. ఈ హత్య కేసులో నేరస్తుల్ని గుర్తించేదిశగా దర్యాప్తు సాగు తున్నదని భావిస్తున్నారు. పోలీసులు ఇప్పటికే కీలక ఆధారాలను సేకరించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో నిందితుడైన ఆఫ్తాబ్ అంగీకార వాంగ్మూలం, నార్కో పరీక్షల నివేదికను కూడా ఛార్జిషీట్కు జత చేయనున్నారు. ప్రస్తుతం అది న్యాయ నిపుణుల సమీక్షలో ఉంది. ఈ నెలాఖరుకు ఛార్జిషీట్ను దాఖలు చేసే అవకాశాలున్నాయి. ఆఫ్తాబ్ నుంచి రాబట్టిన వివరాల ఆధారంగా దక్షిణ ఢిల్లీలోని పలు ప్రాంతాల నుంచి 13 మానవ ఎముకలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటి డిఎన్ఎలు శ్రద్ధా తండ్రి డిఎన్ఎతో సరిపోలాయి. ఆఫ్తాబ్ ఎప్పటి నుంచో తమ కుమార్తెను హింసిస్తున్నాడని, తాము ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోలేదని శ్రద్ధా తండ్రి వికాస్ ఆరోపించారు. 2020లో శ్రద్ధా తొలిసారి ఫిర్యాదు చేసినపుడే చర్యలు తీసుకొని ఉంటే ఈ పరిస్థితి తలెత్తకపోయేదని ఆయన అన్నారు. శ్రద్ధా అదృశ్యంపై తాను కూడా మనిక్పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా..పోలీసులు స్పందించలేదని ఆయన వాపోయారు. ఈ అంశాల్ని ఉటంకిస్తూ వికాస్ పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

## లీలాప్యాలెస్ బిల్లు ఎగ్గొట్టిన బోగస్ బిజినెస్మ్యాన్

### ఎట్టకేలకు దక్షిణకన్నడలో పోలీసులకు చిక్కిన నిందితుడు



**న్యూఢిల్లీ, జనవరి 22:** యునైటెడ్ అరబ్ఎమిరేట్స్ ప్రభుత్వ అధికారిగా పేర్కొంటూ దేశరాజధాని ఒక స్టార్ హోటల్లో బసచేసి 23 లక్షలు బిల్లు ఎగ్గొట్టిన ఘరానా మోసగాడిని పోలీసులు అరెస్టు చేసారు. హోటల్ జనరల్ మేనేజర్ అనుపమ్దాస్ గుప్తా ఇచ్చిన ఫిర్యాదుమేరకు పోలీసులు గాలింపు చేపట్టారు. ఐపిసి 419/420/380 సెక్షన్లకింద కేసునమోదుచేసి సరోజిని నగర్పోలీసులు వెంటనే గాలింపు బృందాలు ఏర్పాటుచేసారు. ది లీలా హోటల్ పాలెస్లో బసచేసిన ఈ ఆగతంకుడిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టుచేసారు. మహ్మద్షరీఫ్ పేరుతో ఈ వ్యక్తి గత ఏడాది ఆగస్టు 1వ తేదీనుంచి నవంబరు 20వ తేదీవరకూ బసచేసాడు. బిల్లులపరంగా 23 లక్షలరూపాయలు బకాయి పడ్డాడు. అంతేకాకుండా హోటల్లో విలువైన వస్తువులను కూడా దొంగిలించుకుపోయినట్లు తేలింది. కర్ణాటకలోని దక్షిణ్కన్నడ ప్రనాంతానికి చెందిన షరీఫ్ బోగస్ బిజినెస్ కార్డునుచూపించి లీలాప్యాలెస్ హోటల్లో మూడు నెలలపాటు బసచేసి 23,46,413 రూపాయలు ఎగ్గొట్టాడు. యుఎఇలో అత్యున్నతస్థాయి ప్రభుత్వ ఉద్యోగిగా బోగస్ బిజినెస్కార్డునుచూపించి హోటల్లోకి ప్రవేశించాడు. యుఎఇకి సంబంధించి రెసిడెంట్కార్డును కూడా చూపించాడు. 2022 ఆగస్టు ఒకటవ తేదీ వచ్చినట్లుతెలిపాడు. 3.5 నెలలపాటు హోటల్లోబసచేసిన నిందితులు హోటల్లో విలువైన వాటిని తీసుకుని మరీ ఉడాయించాడు. అంతేకాకుండా ఒకపోస్టు డేటెడ్ చెక్కును ఇచ్చాడు. చెక్కుపై 20లక్షలకు మొత్తంరాసారు. అయితే చెక్కు క్లియరెన్స్ కు పంపిస్తే నిల్వసరిపడా లేదని బౌన్స్ అయింది. దీనితో నిందితుడు ఉద్దేశ్యపూర్వకంగానే ఇలా వ్యవహరించాడని తెలిసి హోటల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదుచేసారు.

# మోడీ హైసెక్యూరిటీ జోన్లోకి బోగస్ ఎన్ఎస్జి గార్డు

## వెంబడించి పట్టుకున్న ముంబయి పోలీసులు

**న్యూఢిల్లీ, జనవరి 22:** నేషనల్ సెక్యూరిటీ గార్డ్ కమాండో వేషంలో ఒక ఆగంతకుడు ప్రధాని నరేంద్రమోడీ భద్రతకు సంబంధించిన హైసెక్యూరిటీజోన్లోకి ప్రవేశించేందుకుప్రయత్నించి పట్టుబడ్డాడు. పోలీసులు భద్రతా సిబ్బంది అప్రమత్తం అయి ప్రధాని మోడీ పర్యటనకు 90 నిమిషాలముందే ఆతడిని అరెస్టుచేసారు. బాంద్రాకుర్లా కాంప్లెక్స్ లోని హైసెక్యూరిటీ వివిఐపి జోన్లోకి రామేశ్వర్మిశ్రా అనే వ్యక్తిప్రవేశించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు నవీముంబయి ప్రాంతానికి చెందినవాడని, ఎన్ఎస్జి గార్డుగా నటిస్తూ ప్రధానిమోడీకి భద్రత కల్పించిన బికెసి ప్రాంతంలోకి ప్రవేశించే యత్నంచేసాడని చెప్పారు. భారత సైన్యంలో నాయక్ కేడర్లోపనిచేస్తున్నట్లు నిందితుడు చెప్పాడు. ఆతడి వద్ద నకిలీ ఎన్ఎస్జి ఐడి కార్డునుకూడా స్వాధీనంచేసుకున్నట్లు అదికారులు తెలిపారు. సెక్యూరిటీజోన్వద్ద ఆతని వైఖరి అనుమానాస్పదంగా కనిపించడంతో కాసేపు అనుసరించి అదుపులోకి తీసుకున్నట్లు ముంబయి పోలీసులు తెలిపారు. రామేశ్వర్మిశ్రాను ఐపిసి సెక్షన్ 171, 465, 468, 471 కింద అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. బాంద్రాకోర్టులో హాజరుపరిచి కస్టడీ కోరినట్లు తెలిపారు. కోర్టు ఆతడిని జనవరి 24వరకూ పోలీస్కస్టడీకి అనుమతించింది. ఆతడు చెప్పిన వివరాలను మరింతలోతుగా పరిశీలన చేస్తున్నట్లు ముంబయి పోలీసులు తెలిపారు.



## త్రిపురలో కాంగ్రెస్, సిపిఎం కూటమితో కలిసేది లేదు : టిఎంసి స్పష్టీకరణ

**అగర్తలా, జనవరి 22:** త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ(ఎం)..కాంగ్రెస్ కూటమితో పొత్తుపై మమతాబెనర్జీనేతృత్వంలోని టిఎంసి స్పష్టతనిచ్చింది. సిపిఐ(ఎం), కాంగ్రెస్ కూటమితో ఎలాంటి అవగాహన కుదుర్చుకునేది లేదని టిఎంసి త్రిపుర అధ్యక్షుడు పీయూష్కాంటీబిశ్వాస్ తెలిపారు. కమ్యూనిస్టుల హయాంలో త్రిపురలోని కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, వారిపుడు కాంగ్రెస్కు కూడా ఓటువేయరని ఆయనఅన్నారు. సిపిఐ(ఎం), కాంగ్రెస్కూటమికి 2021లో బెంగాల్లో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి ఫలితాలువచ్చాయో, అలాంటి ఫలితాలే త్రిపురలోనూఉంటాయన్నారు.అందుకే తాము ఆకూటమిలో చేరబోమని స్పష్టం చేశారు.తమ పార్టీఅధినేత్రి మమతాబెనర్జీ ఫిబ్రవరి 6న త్రిపురకు వస్తారని, రెండు రోజులపాటు ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. తమ పార్టీ ఆలిండియా కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఫిబ్రవరి 2న ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని బిశ్వాస్ తెలిపారు. త్రిపుర అసెంబ్లీకి ఫిబ్రవరి 16న ఎన్నికలు జరగనున్నాయి.

# ప్రత్యేక రైళ్లు ఫిబ్రవరి వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జనవరి 22 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల రద్దీ, డిమాండ్‌ల మేరకు దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న పలు వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఫిబ్రవరి వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి ఘోరఖ్ పూర్‌కి ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 02575 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ఫిబ్రవరి 24వ తేది వరకు, అలాగే గోరఖ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కి ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 02576 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ఫిబ్రవరి 26 వరకు పొడిగించారు. హైదరాబాద్ నుంచి జైపూర్‌కి ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07115 ఎక్స్‌ప్రెస్‌ను ఫిబ్రవరి 24 వరకు, జైపూర్ నుంచి హైదరాబాద్‌కి ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్07116 ఎక్స్‌ప్రెస్‌ను ఫిబ్రవరి 26వరకు పొడిగించారు. సికింద్రాబాద్ నుంచి అగర్తలకి ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్ 07030 ఎక్స్‌ప్రెస్‌ను ఫిబ్రవరి 27 వరకు, అగర్తల నుంచి సికింద్రా బాద్‌కి ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07029 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మార్చి3 వరకు పొడిగించారు. సికింద్రాబాద్ నుంచి రామనాథపురంకి ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్07695 ఎక్స్ ప్రెస్‌ను ఫిబ్రవరి 22 వరకు, రామనాధాపురం నుంచి సికింద్రాబాద్‌కి ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్07696 ఎక్స్‌ప్రెస్‌కి ఫిబ్రవరి 24 వరకు పొడిగించారు.

తిరుపతి నుంచి జాల్నాకి ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్07413 ఎక్స్ ప్రెస్‌ను ఫిబ్రవరి 28 వరకు, జాల్నా నుంచి తిరుపతికి ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 07414 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 5 వరకు పొడిగిం చారు. జాల్నా నుంచి ఛాప్రాకి ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 07651 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 1 వరకు ఛాప్రా నుంచి జాల్నాకు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07652 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 3 వరకు పొడిగించామన్నారు.

# జీఎస్టీపై అవగాహన సదస్సు సంతోషకరం




## ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరక్టర్ శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్‌కుమార్

### ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జీఎస్టీ అవగాహన సదస్సు

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరక్టర్ శిద్దా రాఘవరావు, శిద్దాసుధీర్‌కుమార్ నేతృత్వంలో ఒంగోలు ఆపిల్ హోటల్స్ రిసార్ట్స్‌లో ఆదివారం జీఎస్టీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ప్రముఖ ఆడిటర్ చుండూరు సుధీర్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పైడా కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఛాంబర్ ఆఫ కామర్స్ ప్రెసిడెంట్ పైడా కృష్ణ ప్రసాద్, డైరక్టర్ సుధీర్ కుమార్ జ్యోతి ప్రజ్వలన నిర్వహించి సదస్సు ప్రారంభించారు. అనంతరం శిద్దా రాఘవరావు మాట్లాడుతూ ఒంగోలులో ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ జీఎస్టీ అవగాహన సదస్సు నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. వ్యాపార వాణిజ్య రంగాలకు చెందిన జీఎస్టీ సమస్యల పరిష్కారం కోసం అందరూ రావడం సంతోషంగా ఉందన్నారు.. దేశంలో వన్ నేషన్ వన్ ట్యాక్స్ విధానంతో 17 పరోక్ష పన్నులు పోయి దేశం అంతా 2017 నుండి జీఎస్టీ మనకి అమల్లోకి వచ్చిందని అన్నారు. జీఎస్టీ వలన దేశానికి, ప్రజలకు, వ్యాపారులకు లాభం చేకూరిందని అన్నారు. జీఎస్టీ టాక్స్ పేయర్స్ 2017లో సుమారు 90వేల కోట్లు ఉంటే ఇప్పుడు సుమారు రూ.1.50 కోట్లు దాటిందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అండతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక పురోభివృద్ది సాధించడం జరిగిందని అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యక్రమాల నిర్వహణలో తమ వంతు సహకారం తప్పక ఉంటుందని శిద్దా రాఘవరావు తెలిపారు. ఛాంబర్ ఆఫ్ కామర్ ్స ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, వ్యాపార వర్గాలకు వారధిగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవహారిస్తోందని, జీఎస్టీ సమస్యలపై ప్రతి జిల్లాలో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఒంగోలులో ఈ సదస్సు ఏర్పాటుకు సహకారాన్ని అందించి డైరక్టర్ శిద్దా సుధీర్‌కుమార్, మాజీ మంత్రి శిద్దా రాఘవరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. జీఎస్టీ వల్ల ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ప్రాతినిధ్యం ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ మహిళా ఎంటర్ ప్రెన్యూర్ వింగ్ ఏర్పాటు చేసినట్లు కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఎంఎస్ఎం ఈ పెండిగ్ ఇంటెన్సీవ్ సుమారు 942 కోట్లు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రిలీజ్ చేసినట్లు కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరక్టర్ శిద్దా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ జీఎస్టీ అవగాహన కార్యక్రమం విచ్చేసి విజయవంతం చేసినందుకు అందరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. అనంతరం ప్రముఖ ఆడిటర్ చుండూరు సుధీర్ జీఎస్టీ సమస్యలపై పలు సందేహాలను నివృతి చేశారు. ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ సాధించిన విజయాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు ఛాంబర్స్‌లో సభ్యుడుగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలపై వీడియో ప్రజెంటేషన్ ప్రదర్శించారు. రాయలసీమ జోన్ విజయకుమార్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్యప్రకాష్‌రావు, స్పీకర్ చుండూరు సుధీర్, ఒంగోలు, చీమకుర్తికి చెందిన గ్రానైట్ పారిశ్రామిక వేత్తలు, ఒంగోలు నగర వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు.

# ఫిష్ మార్కెట్ విషయంలోనూ బిఆర్ఎస్ నేతలవి అబద్ధాలే

## ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో బేగంబజార్ ఫిష్ మార్కెట్ విషయంలో టిఆర్ఎస్ నాయకులు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టుసాయికుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బేగంబజార్ అభివృద్ధి ముఖేష్‌గౌడ్ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన చొరవతోనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిందన్నారు. టిఆర్ఎస్ నాయకులతో మాటలతో మూటలు గట్టి ఆ పేరును తమ నాయకులకు వచ్చే విధంగా నిత్యం పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. బేగంబజార్ మార్కెట్‌లో ఉన్న వ్యాపారులను అధికార పార్టీకి సంబంధించిన నేతలు మోసం చేయాలని చూస్తున్నారన్నారు.

# ఎపికి బదలాయించిన సిఎస్ఎస్ నిధులు
# రూ.495 కోట్లు ఇప్పించండి



## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 22:** సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ (సిఎస్ ఎస్) కింద 2014-15లో తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిదులు రూ.495.20 కోట్లు పొరబాటున ఆంధ్రప్రదేశ్‌కు జమ చేశారని, వాటిని తిరిగి ఇప్పించాలని ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కేంద్రాన్ని మరోసారి కోరారు. ఈ విషయంలపై ఇప్పటికే పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు ఇప్పించాలని ఆదివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మరోసారి లేఖ రాశారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మొదటి సంవత్సరంలో (2014-15) కేంద్రం నుంచి వచ్చే నిధులను ఆంధ్రప్రదేశ్,తెలంగాణ మధ్య జనాభా ప్రాతిపదికన విభజించారని,అయినా పొరపాటున మొత్తం సిఎస్ఎస్ నిధులను ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేశారని గుర్తు చేశారు.దీంతో తెలంగాణ నష్ట పోయిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు అకౌంటెంట్ జనరల్ దృష్టికి తీసుకువెళ్లిందని పేర్కొన్నారు. ఎనిమిదేళ్లు గడుస్తున్నా రూ. 495.20 కోట్లను తెలంగాణకు ఇంకా సర్దుబాటు చేయలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై అనేకసార్లు కేంద్రానికి ఉత్తరాలు రాశామని చెప్పారు. ఇప్పటికైనా ఎపికి పొరబాటున విడుదలచేసిన రూ.495కోట్లను తిరిగి తెలంగాణకు విడుదల చేసేలా కృషి చేయాలని నిర్మలా సీతారామన్‌ను కోరారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 22:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 2 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,474పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3011 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,66,736 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,341మంది కోలుకోగా (99.51శాతం) ఆదివారం ముగ్గురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 22కు చేరింది.ఆదివారం జిహెచ్ఎంసి పరిధిలో ఒక్క పాజిటీవ్ కేసు నమోదైంది.

# గంగమ్మ తల్లి.. నా బిడ్డను నాకివ్వు

## తల్లి కళ్లముందే గోదావరిలో మునిగి మృతి చెందిన యువకుడు

## కాపాడుకోలేకోయిన కుటుంబసభ్యులు

**హాజీపూర్, ప్రభాతవార్త :** తల్లి, తండ్రి కండ్ల ముందే కొడుకు గోదావరిలో గల్లంతై, మృతి చెందిన ఘటన హాజీపూర్ మండలంలోని ముల్కల్ల పుష్కర ఘాట్‌లో చోటుచేసుకుంది. కొడుకు మునిగి పోతున్న కాపాడుకోలేని నిచ్చల స్థితిలో తల్లిదండ్రులు... పూర్తిగా మునిగిన కొడుకు కనపడకపోయేసరికి ఓ గంగమ్మ నా కొడుకును నాకీయమ్మ అంటూ తల్లి రోదించిన తీరు అక్కడి వారిని కలచివేసింది. ఓ బిట్టు రా బిట్టు అంటూ తల్లడిల్లిన తల్లి. నానమ్మ కర్మకాండకు గోదావరికి వచ్చిన సల్లం హార్షవర్ధన్ (20) గోదావరిలో స్నానం కోసం మునిగి గల్లంతయ్యాడు. మందమర్రి మండలం ఊరి రామకృష్ణాపూర్‌కు చెందిన సల్లం నారాయణ సింగరేణి ఉద్యోగి, కాసిపేట గనిలో విధులు నిర్వహిస్తున్నాడు. తొమ్మిది రోజుల క్రితం తన తల్లి పోసమ్మ మృతి చెందగా ఆదివారం కర్మకార్యక్రమాల కోసం భార్య స్వరూప, కూతురు పావని, కొడుకు హార్షవర్ధన్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ముల్కల్ల గోదావరికి వచ్చారు. నారాయణ తన తల్లి కర్మ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో కొడుకు హార్షవర్ధన్ స్నానం కోసం గోదావరిలో దిగగా లోతు ఎక్కువ ఉండడంతో అరుస్తూ నీటిలో మునిగిపోయాడు. కుటుంబ సభ్యులు తేరుకునేలోపే మునిగిపోయాడు. కళ్ల ముందే కొడుకు మునిగి పోతుండడంతో తట్టుకోలేక తల్లి హృదయం తల్లడిల్లింది. గంగమ్మ తల్లికి మొక్కులు మొక్కుతూ రోదిస్తున్న తీరు అక్కడి వారిని కలచివేసినంది. సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మార్వో రాజలింగం, ఎస్సై ఉదయ్ కిరణ్, ఎంపిపి మందపల్ల స్వర్ణలత, సర్పంచ్ మంచాల శ్రీనివాస్‌లు గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా రాత్రి 7 గంటల సమయంలో హార్షవర్ధన్ మృతదేహం లభించింది. హార్షవర్ధన్ సిసిసి సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో మైనింగ్ డిప్లమా మూడో సంవత్సరం చదువుచున్నాడు.

**హెచ్చరిక బోర్డ్ లేకపోవడమే కారణమా..**

జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉండటం, ఘాట్ వరకు రోడ్డు సౌకర్యం ఉండడం, దగ్గరలోనే నీళ్లు ఉండడంతో ముల్కల్ల పుష్కర ఘాట్‌కు నిత్యం వందల మంది పుణ్య స్నానాలు, కర్మ కార్యక్రమాల కోసం వస్తుంటారు. గోదావరిలో లోతు ఎక్కువ ఉండటంతో కనీసం అక్కడం హెచ్చరిక బోర్డ్ కూడా లేకపోవడంతోనే హార్షవర్ధన్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు అంటున్నారు. లోకు ఎక్కువ ఉందని తెలియకపోవడంతో నా కొడుకు నీటిలో మునిగి చనిపోయాడని హార్షవర్ధన్ తల్లి ఆరోపిస్తుంది.

# ప్రపంచంలోకెల్లా గొప్ప విప్లవయోధుడు 'చేగువేరా' వీరుడి కూతురు డా. అలైదా గువేరా

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 22, ప్రభాతవార్త :** సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం! ప్రపంచ శాంతిని కాపాడుకుందామని నినదిస్తూ ప్రపంచ విప్లవయోధుడు చే గువేరా కూతురు డా. అలైదా గువేరా, మనవరాలు ప్రొఫెసర్ ఎస్తేఫానియా గువేరాల హైదరాబాద్ పర్యటనను పురస్కరించుకొని నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ సభ ఆదివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చే గువేరా కూతురు డా. అలైదా గువేరా, మనవరాలు ప్రొఫెసర్ ఎస్తేఫానియా గువేరా మాట్లాడుతూ క్యూబాపై చట్టవిరుద్ధమైన ఆర్థిక దిగ్బంధానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. క్యూబా ప్రజలపై జాతి పుట్టుకపై ఎలాంటి వివక్షత లేదని స్పష్టం చేస్తూ క్యూబాపై ఈ దురాగతం లేకపోతే క్యూబా మరింతగా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. బలమైన సామ్రాజ్యవాద దేశ సరిహద్దుల దగ్గరున్న చిన్న దేశమైన క్యూబా ప్రపంచశాంతిని కాపాడడంలో ఊహించని దానికంటే ఎక్కువపాత్ర పోషించిందని పేర్కొన్నారు. ప్రజలతో ఎల్లవేళలా పరస్పర తత్సంబంధాల కోసం చే గువేరా స్వచ్ఛంద సేవలో కూడా పాల్గొనే వారిని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. వినోద్‌కుమార్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, అరుణోదయ సంస్థ అధ్యక్షురాలు, ప్రజాకళాకారిణి విమలక్క, ప్రజాయుద్ధనౌక గద్దర్, హరగోపాల్, పిఓడబ్ల్యు సంధ్య, డా. సుధాకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. అలైదా గువేరాను ఘనంగా సత్కరించారు.




డా. అలైదా గువేరాను ఘనంగా సత్కరిస్తున్న వినోద్‌కుమార్, వీరభద్రం, వెంకన్న, సాంబశివరావు, విమలక్క తదితరులు

# ఫిబ్రవరి 5 తర్వాత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం

## ఎపిరెవెన్యూ ఉద్యోగుల సంఘం జెఎసి నాయకులు

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో :** ఫిబ్రవరి 5 తర్వాత ఉద్యోగుల సమస్యలు పరిష్క రించకపోతే ఉద్యమం తప్పదని ఏపి రెవెన్యూ ఉద్యోగుల సంఘం జెఏసి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. అనంతపురం జిల్లా కార్యక్రమంలో భాగంగా ఉద్యోగుల సంఘం నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఐఆర్ పెంచి ఫిట్మెంట్ తగ్గించిన దాఖలాలు లేవన్నారు. కొందరు నాయకులు ఉద్యోగులను పలుచన చేసేలా మాట్లాడు తున్నా రని, జనంలో మమ్మల్ని తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యో గులకు ఇవ్వాల్సిన జీతభత్యాలు పెండింగ్ డిఏలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సీఎం జగన్ చెప్పి నట్లు బకాయిలు ఇవ్వలేదని, ఇంకా ఎన్ని రోజులు తాము నిరీక్షించాలని ప్రశ్నించారు. తాము గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, గౌరవంగా తమకు రావాల్సిన బకాయిలని అడుగుతున్నా మన్నారు. వేరే రాష్ట్రాల్లో మాత్రం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నారని దీనిపై ప్రభుత్వం మాత్రం క్లారిటీ ఇవ్వడం లేదన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామన్నారు. ఏమైందని బొప్పరాజు ప్రశ్నించారు. ఫేషియల్ యాప్ తీసుకొని రావడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అయితే దానికి డివైజ్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తమ వ్యక్తిగత అంశాలకు భంగం కలిగించే విధంగాస్మార్ట్‌ఫోన్లను ఉపయో గించాలనడం సరైంది కాదన్నారు. ఉద్యోగ సంఘాల్లో ఐక్యత లేదన్న దాంట్లో నిజం లేదని, ఉద్యమం వస్తే అందరూ కలిసి పోరాడుతామని స్పష్టం చేశారు.

# అగ్నిప్రమాద ఘటనలో గల్లంతైన వారికోసం గాలింపు

**హైదరాబాద్ (అడ్డగుట్ట), జనవరి 22, ప్రభాతవార్త:** సనత్‌నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట్ డివిజన్ మినిస్టర్ రోడ్డులోని రాధా ఆర్కెడ్ భవనం (డెక్కన్ మాల్) అగ్ని ప్రమాద ఘటనలో గల్లంతైన ముగ్గురి ఆచూకీ ఇంకా తెలియరాదు. శనివారం ఒకరి మృత దేహానికి సంబంధించిన ఎముకలు దొరుకగా మరో ఇద్దరి ఆచూకీ దొరకలేదు. ప్రమాదం జరిగి 4 రోజులు గడుసస్తున్న గల్లంతైన వారి ఆచూకీ దొరకకపోవడంతో వారి బంధువులు, భయాందోళన చెందుతున్నారు.

# ట్రాక్టర్ బోల్తాపడి తమ్ముడు మృతి

## అన్న పరిస్థితి విషమం

**బెల్లంపల్లి, ప్రభాతవార్త:** భీమని మండలం, మల్లిడి గ్రామంలో అప్పటిదాకా ఇద్దరూ కలిసే ఉన్నారు. కలిసే పనులను చేశాఉ. విధి వక్రీకరించి ఒకే ప్రమాదంలో తమ్ముడు మృతి చెందగా, అన్నయ్య తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ విషాదకర సంఘటన మల్లిడి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలపిన వివరాల ప్రకారం మల్లిడి గ్రామ శివారులో ఉన్న మణికంఠ రైస్ మిల్లుకు వడ్లను పట్టించేందుకు ఇద్దరు అన్నదమ్ముడు ట్రాక్టర్‌పై బయలుదేరారు. సరిగ్గా రైస్ మిల్లు సమీపానికి రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలోతమ్ముడు గుర్రాల గిరి (28) ట్రాక్టర్ ట్రాలీ క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అన్న రాజకుమార్‌కు తీవ్ర గాయాలు అవడంతో వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆసపత్రికి 108 ద్వారా తరలించినట్లు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన వద్దకు చేరుకొని పోలీసులు వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కన్నెపల్లి ఎస్సై సురేష్ వర్మ తెలిపారు. కాగా సంఘటన స్థలంలో మృతుని తల్లిదండ్రుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే యువకుడు గుర్రాల గిరి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. యువకుడు పోలీసు కావాలనే పట్టుదలతో ఈమధ్యనే కానిస్టేబుల్ ఈవెంట్స్‌కి ప్రిపేర్ కావడం, సెలక్షన్ జరగకముందే యువకుడు మృతి చెందడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదకరఘటన చోటు చేసుకోవడం పట్ల పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. గుర్రాల రాజకుమార్‌కు వివాహం జరిగి మూడు సంవత్స రాలు అవుతుందని, అతనికి భార్య కవిత ఉన్నట్లు తెలిపారు.

# ఐఎఎస్ అధికారి నివాసంలోకి చొరబాటుపై విచారణ



## నిందితులను కస్టడీలోకి తీసుకోనున్న పోలీసులు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** నగరంలోని యూసుఫ్‌గూడలో గల ప్లెజెంట్ వ్యాలీలో వుంటున్న సీనియర్ ఐఎఎస్ అధికారిణి స్మిత సబర్వాల్ ఇంట్లో మూ డు రోజుల క్రితం మేడ్చల్ జిల్లా పౌర సరఫరాల విభాగంలో డిప్యూటీ తహసీల్దార్‌గా వున్న ఆనంద్ బాబు అర్థరాత్రి వేళ చొరబడిన ఘటనను పోలీసు శాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనకు బాధ్యుడైన ఆనంద్ బాబుతో పాటు అతని వెంట వచ్చిన ఓ హోటల్ యజమానిని కూడా జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే . వీరిని రిమాండుకు తరలించడం విదితమే.

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడంతో ఈ ఘటనపై మరిన్ని వివరాలు వెలికి తీసేందుకు అరెస్టయిన డిప్యూటీ తహసీల్దార్‌గా వున్న ఆనంద్ బాబుతో పాటు అతని అనుచరుడికి కస్టడీలోకి తీసుకోవాలని పశ్చిమ మండల పోలీసులు నిర్ణయించారు. స్మిత సబర్వాల్ సిఎం కెసిఆర్ పేషీలో కార్యదర్శి హోదాలో వుండడంతో ఆమె ఇంటి వద్ద భద్రత వుంది. ఇదే సమయంలో ఆమె నివసిస్తున్న ప్లెజెంట్ వ్యాలీ గ్రేటెడ క మ్యూనిటీకి ప్రైవేటు సెక్యూరిటీ కూడా వుంది. రాత్రి 11 గంటల సమయంలో ఆనంద్ బాబు కారులో తన అనుచరుడు హోటల్ యజమానితో ప్లెజెంట్ వ్యాలీకి వచ్చిన సమయంలో అక్కడి ప్రైవేటు సెక్యూరిటీ నిలువరించగా తాను తాను మేడ్చల్ జిల్లా పౌర సరఫరాల విభాగంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్నానని, లోపల వున్న ఓ ఉన్నతాధికారిని కలవాలని, తనకు అప్పాయింట్‌మెంట్ వుందని తన గుర్తింపు కార్డును చూపాడని పోలీసుల విచారణలో తేలింది. దీంతో అక్కడి ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది అతన్ని లోపలికి అనుమతించారు.

అయితే ఈ సమయంలో ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందికి ఆనంద్ బాబు చెప్పిన ఉన్నతాధికారి స్మిత సబర్వాల్ కాదని పోలీ సుల విచారణలో తేలింది. అయితే వేరే అధికారి పేరు చెప్పుకుని లోపలికి వచ్చిన ఆనంద్ బాబు నేరుగా స్మిత సబర్వాల్ ఇంటికి చేరుకుని హంగామా చేశాడు. అయితే ఆనంద్ బాబు వచ్చిన సమయంలో అతను కలిసేందుకు అనుమతి వుందని చెప్పిన ఉన్నతాధికారితో ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది ఫోన్‌లో మాట్లాడి వుంటే పరిస్థితి ఇం తవరకు వచ్చి వుండేది కాదు. అయితే ఈ విషయంలో ప్లెజెంట్ వ్యాలీ ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో ఆనంద్ బాబు వేరే అధికారి పేరు చెప్పు కుని నేరుగా స్మిత సబర్వాల్ ఇంటికి వచ్చాడు.

అయితే ఆ సమయంలో ఆనంద్ బాబుతో పాటు అతని వెంట వచ్చిన అనుచరుడు మద్యం సేవించి లేదని పోలీసుల వి చారణలో తేలింది. కాగా ఈ ఘటనలో కుట్ర కోణం ఏమైనా వుందా...? అ నే అంశాలను వెలికి తీసేందుకు ఆనంద్ బాబును, అతని అనుచరుడిని పోలీసులు కస్టడీ లోకి తీసుకోవాలని నిర్ణయించారు. దీనిపై సోమవారం నాడు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. అనంతరం కోర్టు అనుమతితో చంచల్‌గూడ జైల్లో వున్న ఆనంద్ బాబు, అతని అనుచరుడికి కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. ఇదే సమయంలో ఆనంద్ బాబును, అతని అనుచరుడికి ప్లెజెంట్ వ్యాలీలోకి ప్రైవేటు సెకూ ్యరిటీ అనుమతించడం వెనుక వేరే కారణాలు వున్నాయా...? అనే అంశంపైనా పోలీసులు విచారణ చేబట్టారు.

# తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు భద్రత కరవు

- రోజురోజుకు వారిపై పెరుగుతున్న నేరాలు
- ప్రభుత్వం తీరుపై బిజెపి నేత గూడూరు ఆగ్రహం

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీనియర్ ఐఎఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ నివాసంలో భద్రతా లోపంపై బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సీనియర్ ఐఎఎస్ అధికారి నివాసంలోని వ్యక్తం చొరబడటం రాష్ట్రంలోని మహిళలకు భద్రతలో ఉన్న లోపాన్ని బహిర్గం చేసిందన్నారు. ఈ మేరకు ఆదివారం ఒకనప్రకటన విడుదల చేశారు. సీనియర్ ఐపిఎస్ అధికారి భార్య అయిన సీనియర్ ఐఎఎస్ అధికారిని నివాసంలోకి ఒక వ్యక్తి నిర్భయంగా ప్రశేశించగలిగితే, రాష్ట్రంలోనిఒక సాధారణ మహిళల పరిస్థితి ఏమిటన్నారు. రాష్ట్రంలో పాలనా లోపానిన ఈ ఘటన ఎత్తిచూపుతుందన్నారు. ప్రతి రోజు కనీసం ఒక కేసు నమోదుతున్నప్పటికీ మహిళలపై నేరాలపై సమీక్ష జరగడం లేదన్నారు. మేడ్చేల్ జిల్లాకు చెందిన డిప్యూటీ తహశీల్దార్ ఐఎఎస్ అధికారిణి ఇంట్లోకి అర్ధరాత్రి చొరబడి భయభ్రాంతులకు గురిచేశారన్నారు. ఆమె భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసి అగంతకుడిని పట్టుకునేలా ధైర్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు.

తెలంగాణ పోలీసుల రూపొందించిన నివేదిక ప్రకారం 2022లో తెలంగాణలో మహిళలపై నేరాల పరిస్థితి అంతకుముందు యేడాదితో పోలిస్తే 3.8 శాతం పెరిగిందన్నారు. 2022లో 17,908 కేసులు నమోదు అయ్యాయని, 2021లో 17,253 కేసులు నమోదు అయ్యాయన్నారు. 2022లో మహిళలపై జరిగిన మొత్తం నేరాల్లో 9071 కేసులు వరకట్న వేధింపులు కింద నమోదదయ్యాయని, 4964 కేసులు అగౌరపరిచేలా నమోదు అయ్యాయన్నారు.

అత్యాచారం కింద 2126, హత్య కింద 181 వరకట్న మరణాలు కింద 126 వరకట్న హత్య కింద 40 కేసులు నమోదు అయ్యాయన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మహిళలపైనేరాల సంఖ్య 2021లో 7459 నుంచి 2022 నాటికి 7578కి పెరిగింద న్నారు. వాటిలో అట్రాసిటీ కింద 984 కేసులు, కిడ్నాప్ కింద 360 కేసులు నమోదు అయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని అత్యంత సీనియర్ అధికారి నివాసంలో భద్రత ఉల్లంఘటన జరిగితే, దుడ్డంగుల అడ్డంకులు లేకుండా నివాసంలో ప్రవేశిస్తే, రాష్ట్రంలో ఒంటిరి మహిళలు, బాలికలు భద్రత ఏమిటన్నారు. సీనియర్ ఐఎఎస్ అధికారి ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేస్తున్నారని, అలాంటప్పుడు రాష్ట్రంలోని మహిళల భద్రతకు సిఎం ఎలా హామి ఇస్తారని ప్రశ్నించారు.

# నేడు ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్ జారీ

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ నేడు(సోమవారం) వెలువడే అవకాశం ఉంది. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించిన 37 రోజుల్లో పూర్తి చేసేలా షెడ్యూల్‌ను రూపొందించినట్లు తెలుస్తోంది. ఖాళీల వివరాలను ప్రకటించడం మొదలు.. బదలీలకు దరఖాస్తులు.. వెరిఫికేషన్ అనంతరం బదలీలు. అలాగే పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియ సంబంధించి కూడా ప్రమోషన్లు పొందేవారి సంఖ్య.. దరఖాస్తు.. వెరిఫికేషన్ అనంతరం పదోన్నతులు జారీ. ఇలా మొత్తం ప్రక్రియను 37 రోజులోలోన పూర్తి చేసేలా షెడ్యూల్‌ను జారీచేసే అవకాశం ఉన్నట్టు తెలిసింది. బదలీలకు సంబంధించిన మార్గదర్శకాలను సైతం జారీ చేసే అవకాశం ఉంది.

**2008 డిఎస్సీ వరకు ఉన్న ఎస్‌జిటిలకు ఎస్‌ఎలుగా పదోన్నతులు**

జుపస్సు ప్రస్తుతం ఉన్నస్న పదోన్నతుల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ల నుంచి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు పొందనున్నారు. ఇలా ఎస్‌జీటీ నుంచి ఎస్‌ఏలుగా పదోన్నతులు పొందే వారిలో 2008 డీఎస్సీ ద్వారా ఎస్‌జీటీలు ఉద్యోగాలు పొందిన వారి వరకు ఎస్‌ఏలుగా పదోన్నతులు పొందే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్కూల్ అసిస్టెంట్ నుంచి గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతులు పొందనున్నారు. గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతులు పొందే వారిలో 2002 డీఎస్సీ ద్వారా స్కూల్ అసిస్టెంట్లుగా ఉద్యోగాలు పొందిన వారు.. అలాగే 2003 డీఎస్సీ ద్వారా ఎస్‌ఏలుగా ఉద్యోగాలు పొందిన రిజర్వేషన్ కేటగిరీలకు చెందిన వారికి గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతులు పొందే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

**బదలీలపై..**

బదలీలకు ఎన్ని సంవత్సరాల వారు అర్హులు.. ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నవారు అర్హులనే వాటిపై కూడా మార్గదర్శకాలను జారీ చేసే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను పాఠశాల విద్యా శాఖ అధికారులు రూపొందించారు.. వాటిని షెడ్యూల్‌తో పాటు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 37 రోజుల్లో మొత్తం ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఏ రోజు నుంచి బదలీలు, పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియలో భాగంగా.. పాఠశాలల్లో క్లియర్ వెకెన్సీ లిస్టును, గ్రేడ్–2 హెడ్మాష్టర్స్ మరియు స్కూల్ అసిస్టెంట్ వెకెన్సీ లిస్టును ఒక రోజు ప్రకటిస్తారు. ఆన్‌లైన్‌లో బదలీల కోసం దరఖాస్తులను స్వీకరించడానికి 4 రోజుల సమయం కేటాయిస్తారు. వాటికి సంబంధించిన హార్డ్ కాపీలను సమర్పించడానికి 3 రోజుల సమయం ఇవ్వనున్నారు. ఉపాధ్యాయులు సమర్పించిన సర్టిఫికెట్స్‌ను వెరిఫికేషన్‌ను 3 రోజుల్లో పూర్తి చేస్తారు. డీఈవో ఆఫీసులో సీనియారిటీ లిస్టుతోపాటు ప్రమోషన్లకు అర్హులైన వారి లిస్టును ప్రకటిస్తారు. వాటిపై అభ్యంతరాలను ఒక రోజు స్వీకరిస్తారు. వాటిని ఆర్‌జేడీ స్థాయిలో ఒక రోజు పరిశీలించి పరిష్కరిస్తారు. మరొక రోజు ఫైనల్ సీనియారిటీ, ప్రమోషన్ లిస్టును ప్రకటిస్తారు. గ్రేడ్–2 హెడ్మాష్టర్స్ బదలీలకు వెబ్ ఆప్షన్లకు ఒక రోజు సమయం ఇస్తారు. ఒక రోజు బదలీలు చేస్తారు.

రెండు రోజులు ఎస్‌ఏలు బదలీలకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి మరో రెండు రోజులు బదలీలకు అవకాశం ఇస్తారు. ఎస్‌ఏల బదలీల అనంతరం ఎస్‌ఏలుగా పదోన్నతులు పొందడానికి వెకెన్సీలు లిస్టును ప్రకటిస్తారు. ఎస్‌జీటీ నుంచి ఎస్‌ఏలుగా పదోన్నతులు పొందేవారి నుంచి దరఖాస్తులు. బదలీలకు అవకాశం ఉన్న ఎస్‌జీటీల లిస్టు ఒక రోజు ప్రకటిస్తారు. తరువాత 2 రోజులపాటు బదలీల కోసం దరఖాస్తులను స్వీకరిస్తారు.

ఇలా మొత్తం 32 రోజులోలోన ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయనున్నారు. వీటికి సంబంధించిన షెడ్యూల్‌ను ఒకటి, రెండు రోజుల్లో ప్రకటించనున్నారు.

**37 రోజుల్లో ప్రక్రియ పూర్తి**

**బదలీలకు మార్గదర్శకాలు సైతం జారీచేసే అవకాశం**

## ఆడబిడ్డలు.. తస్మాత్ జాగ్రత్త

ట్విట్టర్‌లో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** సింగరేణి కాలనీలో ఆరు సంవత్సరాల పసిబిడ్డకే కాదు, ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేసే మహిళా ఉన్నతాధికారికి భద్రత లేదని పాలనలో ఉన్నామని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. సీనియర్ ఐఎఎస్ అధికారి స్మిత సభర్వాల్ చేసిన ట్వీట్‌పై పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పందించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. సిఎం కెసిఆర్ పాలనలో మినిమమ్ గవర్నెన్స్, మ్యాగ్జిమమ్ పాలిటిక్స్ ఫలితం ఇది అన్నారు. ఆడబిడ్డలు తస్మాత్ జాగ్రత్త అంటూ ట్వీట్ చేశారు.

**మరో ట్వీట్‌లో కుంభకోణాలపై సిబిఐ విచారణ జరిపించాలి**

విద్యుత్ సంస్థల కుంభకోణాలపై కేంద్రం సిబిఐ విచారణ జరిపించాలంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మరో ట్వీట్ చేశారు. చత్తీస్‌ఘడ్ విద్యుత్ ఒప్పందంలోనూ, యాదాద్రి–భద్రాద్రి నిర్మాణంలో కుంభకోణాలు విద్యుత్ సంస్థల పతనానికి కారణం కాబోతున్నాయని తాము ముందునుంచే చెబుతున్నామన్నారు. ఇదే విషయాన్ని సంస్థల సిఎండి ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డిలు చెప్పకనే చెప్పారని, ఇప్పటికైనా విద్యుత్ సంస్థల కుంభకోణాలపై కేంద్రం సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## గ్రేటర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్‌గవర్నెన్స్ కాన్ఫరెన్సులో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ వాసులకు మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నామని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి అన్నారు. ఆల్ ఇడియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నెన్స్ కాన్ఫరెన్సు లో డిప్యూటీ మేయర్ పాల్గొన్నారు. గోవా పర్యటనలో భాగంగా అక్కడ జరుగుతున్న పలుకార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కాన్ఫరెన్సు లో డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి కెటిఆర్ అభివృద్ధి ఆలోచన, ఆదేశాలకు అనుగుణంగా కొనసాగుతున్నాయన్నారు. రహదారులు, నాలాల అభివృద్ధి తదితర అంశాలపై సమావేశంలో వివరించారు. ట్రాఫిక్ సంబంధించి ఎస్‌ఆర్‌డిపి పనులు చేపడుతున్నామని, అందులోన భాగంగా రెండు లైన్ల నుంచి నాలుగు లైన్ల ఫ్లైఓవర్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అండర్‌పాస్‌లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలను రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా పర్యవరణాన్ని రక్షించేందుకు హరితహారం కార్యక్రమాన్నిన రూపొందించినట్లు తెలిపారు. ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, ఎన్నో అవార్డులు వచ్చాయన్నారు.



## గవర్నర్‌ను అవమానపరచడం సరికాదు

ప్రతిసారి ప్రోటోకాల్ ఉల్లంఘన : మాజీ ఎమ్మెల్సీ రామ్‌చందర్‌రావు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యేడాదికి నాలుగు సార్లు జరగాల్సిన అసెంబ్లీ రెండు సార్లు మాత్రమే జరుగుతుందని, ప్రతి బడ్జెట్ ప్రసంగం గవర్నర్‌తో మొదలు పెడతారని, పార్లమెంటు ఉభయ సభల్లో స్పీకర్ మాట్లాడారని కానీ ఇక్కడ అందుకు భిన్నంగా జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ రాంచదర్‌రావు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతి బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రభుత్వం తీసుకుంటున్న పాలసీ వివరాలను వెల్లడిస్తారన్నారు. ప్రభుత్వం ఇచ్చే స్టేట్‌మెంట్‌ను ప్రభుత్వం తరుపున చదువుతారన్నారు. తెలంగాణలోన మాత్రం గవర్నర్‌కు అవమానపరుస్తున్నారు. గతంలో జరిగిన అసెంబ్లీ సమావేశాలు గవర్నర్ లేకుండానే బడ్జెట్ సమావేశాలను నిర్వహించారన్నారు. ఈసారి రెండవ సారి అన్నారు. ఈసారి కూడా గవర్నర్ ప్రసంగం లేకుండానే అసెంబ్లీ సమావేశాలు నడిచేందుకు సిద్ధమవుతుందన్నారు. గవర్నర్ సైతం నా ప్రభుత్వం అని చెప్తారన్నారు. గవర్నకు బడ్జెట్‌కు పిలవకుండా అవమాన పరుస్తున్నారన్నారు. ఆర్థిక పరమైన బిల్లులను ఆపేది లేదని, తెలంగాణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోనని గవర్నర్‌న స్పష్టం చేశారన్నారు. అసెంబ్లీని ప్రోరోగ్ చేయకుండా, గవర్నర్ ప్రసంగం అవసరం లేదని చెప్తున్నారన్నారు. గవర్నన్ టార్గెట్ చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్ చేస్తున్నారన్నారు. గత అసెంబ్లీ సమావేశంలో ఈటల రాజేందర్‌తో పాటు పలువురుని సస్పెండ్ చేస్తున్నారన్నారు. ఇష్టం వచ్చినట్లు అసెంబ్లీని నడుపుతున్నారన్నారు. ప్రతిపక్షాలు ఉండవద్దు, గవర్నర్ ప్రసంగం ఉండకుండా మీ సభ్యులతో నడుపుకుంటున్నాన్నారు. నిజాం, నిరంకుశ పాలన సాగుతుందన్నారు. తెలంగాణ ప్రజలు ప్రతిఘటిస్తారన్నారు. యాదగిరి గుట్టకు పోతే ప్రోటోకాల్ ఉండదు, సమ్మక సారలమ్మకు వద్దకు వెళితే ప్రోటోకాల్ ఉండదన్నారు. గవర్నర్‌కు ఎందుకు ప్రోటోకాల్ ఉండదన్నారు. గవర్నర్‌ను అవమానపరచడం మంచిది కాదని తాము భావిస్తున్నామన్నారు.

## ఎంఎల్‌సి కవిత పర్యటనలో నిరసనలు

శిలాఫలకంపై కనిపించని పేరు

జడ్పీ చైర్మన్ కించపరచారంటూ ఆగ్రహం

పోటాపోటీగా నినాదాల జోరు

**భూపాలపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:** భూపాలపల్లి పర్యటనకు వచ్చిన ఎంఎల్‌సి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అద్యక్షురాలు కల్వకుంట్ల కవితకు నిరసనలు ఎదుర య్యాయి. భూపాలపల్లి పట్టణంలో టీబీజీకేఎస్ బ్రాంచీ కార్యాలయం నూతన భవన ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంపై ఎంఎల్‌సి, మాజీ తెలంగాణ రాష్ట్ర తోలి సభాపతి సిరికొండ మదుసూదనాచారి పేరు లేకపోవటం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ అనుచరులు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. ఇందుకు ప్రతిగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డికి చెందిన వర్గీయులు నినాదాలు చేయటం ఘర్షణ వాతావరణంకు దారితీసింది. శిలాఫలకంపై ఎందుకు ఎంఎల్‌సి పేరు లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన అనుచరులు పెద్ద ఎత్తున నినాదాలు చేయటంతో పర్యటనకు అవరోదం ఏర్పడింది. అంతేకాకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీచైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి వర్గీయులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో టీబీజీకేఎస్ ఆవరణ నిరసనలతో హోరెత్తింది.

**ఎంఎల్‌సి కవితకు ఇపి ఆపరేటర్ల వినతి పత్రం**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03లో సింగరేణి సంస్థ ద్వారా బొగ్గు ఉత్పత్తి జరపాలని ఈపి ఆపరేటర్లు ఎంఎల్‌సి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అద్యక్షురాలు కవితకు వినతి పత్రం అందజేశారు. కేటికే ఓసీపీ 3లో సింగరేణి సంస్థ ద్వారానే బొగ్గు ఉత్పత్తి చేయాలని, ప్రవేట్ సంస్థలకు అప్పగించరాదని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు ఈపి ఆపరేటర్ల తరపున కుసుమ సుధాకర్ తెలిపారు.

## సినీకార్మికుల గృహాల్లో అక్రమాలు

● చిత్రపురి కాలనీపై నిగ్గుతేల్చిన సహకార శాఖ

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** తెలుగు సినీ పరిశ్రమకు చెందిన కార్మికుల గృహాలకు సంబంధించిన చిత్రపురి కాలనీలో జరిగిన అక్రమాలపై సహకార శాఖ అధికారులు నిగ్గు తేల్చారు. చిత్రపురి కాలనీ హౌసింగ్ సొసైటీలో నిధుల గోల్‌మాల్ జరిగినట్లు విచారణలో వెలుగు చూసింది. తెలుగు సినిమా పరిశ్రమలో పనిచేస్తున్న టెక్నీషియన్లు, ఆర్టిస్టులు, వర్కర్లు తదితర 24 క్రాఫ్ట్‌లకు చెందిన వారికి సొంత ఇల్లును సమకూర్చేందుకు తెలుగు సినీ వర్కర్స్ కోపరేటివ్ హౌసింగ్ షొసైటీ (చిత్రపురి కాలనీ హౌసింగ్ సొసైటీ) ఏర్పాటు చేసుకున్నారు. ఈ సొసైటీలో 4,213 ప్లాట్లు ఉండగా, సహకార సొసైటీ బైలా ప్రకారం సొసైటీలో ఉన్న ప్లాట్ల కంటే 10 శాతానికి మించి ఎక్కువ సభ్యత్వాలు ఇవ్వకూడదనే నిబంధన ఉంది. అయితే ఈ నిబంధనలకు విరుద్ధంగా 5 వేలకు పైగా సభ్యత్వాలు ఇచ్చారు. అంతేకాకుండా అనర్హులైన సభ్యులకు ఇళ్లను కేటాయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సహకార శాఖ అధికారి 51 విచారణకు ఆదేశాలు ఇవ్వడంతో దీంతోపాటు, సెక్షన్ 60 ప్రకారం కూడా విచారణ జరగడంతో నిధుల గోల్‌మాల్ వ్యవహారం బయటపడింది. సినీ కార్మికులకు ఇళ్లను కేటాయించేందుకు ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ ఎటువంటి ధృవీకరణ లేకుండానే 336 ప్లాట్లను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసినట్లు సహకార శాఖ అధికారుల విచారణలో వెలుగులోకి వచ్చింది. తొలిదశలో 336 వరకూ అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు గుర్తించారు. సినీ రంగంతో సంబంధం లేకుండా, కమిటీ సిఫార్సులు లేకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేశారని నిర్ధారణ చేశారు. బినామీ పేర్లు తదితర అవకతవకలకు పాల్పడి అక్రమంగా చేసిన ఈ 336 రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలంటూ సంబంధించిన సబ్ రిజిస్ట్రార్‌కు నోటీసులు జారీ చేశారు.

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి:**

**తెలంగాణ మూవీ ఆర్టిస్టుల సంఘం**

చిత్రపురి కాలనీలో గృహాల కేటాయింపులో జరిగిన అవినీతి అక్రమాలకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ సినిమా అండ్ టీవీ స్టిల్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కర్ణకోట వెంకటేశ్ డిమాండ్ చేశారు. చిత్రపురి కాలనీలో జరుగుతున్న మోసాలు, అక్రమాలపై ఇటీవలకాలంలో తాము ఆందోళనలు, అధికారులకు వినతిపత్రాలు సమర్పించామన్నారు. సినిమా కార్మికులతో సంబంధం లేని బయట వ్యక్తులైన కొందరు ప్రజా ప్రతినిధులు, పార్టీల నేతలు, పోలీసు కుటుంబీకులు వంటి అనర్హులైన వారికి ఇళ్లను కేటాయించడం జరిగిందని చెప్పారు. సినీ కార్మికులకు ఇళ్ల కేటాయింపు కోసం ఏర్పాటు చేయబడిన హౌసింగ్ సొసైటీ వారిని పక్కన పెట్టి చిత్ర పరిశ్రమతో సంబంధం లేని వ్యక్తులకు ఎలా కేటాయించారని, అటువంటి వారిపై చర్యలు తీసుకుని, అక్రమంగా కేటాయింపులు, రిజిస్ట్రేషన్లు జరిగిన ప్లాట్లు, విల్లాలను స్వాధీనం చేసుకుని వాటిని సినీ కార్మికులకు ఇవ్వాలని అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్ డిమాండ్ చేశారు.



## సంతోషకర జీవనానికి ఆవాసం

వాసవీ గ్రూప్ ఆనంద నిలయం

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** సంతోషకరమైన జీవనానికి ఆవాసం ఆనంద నిలయమని దక్షిణ భారతదేశంలో అతి పెద్ద రియల్ ఎస్టేట్ గ్రూప్‌లలో ఒకటైన వాసవి గ్రూప్ వెల్లడించింది. అటువంటి ఆనంద నిలయాన్ని ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రారంభించినట్లు ఆదివారం ఒక ప్రకటనలో ఆ సంస్థ యాజమాన్యం తెలిపింది. ఈ ఆనంద నిలయం ప్రారంభోత్సవంలో నటులు శ్రీలీల, అనుపమ పరమేశ్వరన్, డీజె టిల్లు ఫేమ్ జె సిద్దు పాల్గొనట్లు పేర్కొంది. దాదాపు 100కు పైగా ప్రపంచ శ్రేణి సదుపాయాలు, అత్యుత్తమ కనెక్టివిటీతో రెసిడెన్షియల్ డెవలప్‌మెంట్‌గా వాసవి ఆనంద నిలయాన్ని నప్రారంభించడం జరిగిందని పేర్కొంది. దాదాపు 29.3 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించిన ఈ ఆనంద నిలయంలో 11 టవర్లు, 33 అంతస్తుల ఎత్తు, 8 మిలియన్ చదరపు అడుగులతో 3576 అపార్ట్‌మెంట్లు, 2,3,4 బీహెచ్‌కె, స్కై విల్లాల రూపంలో ఉంటాయని వివరించింది. ఈ గేటెడ్ కమ్యూనిటీలో క్రికెట్, బాట్మింటన్ వంటి క్రీడా సదుపాయల, జిమ్‌లు, స్విమ్మింగ్ ఫూల్స్ ఉంటాయని చెప్పింది. పబ్లిక్ క్లబ్ హౌస్‌లు, బాంక్విట్ హాల్స్, రిక్రియేషనల్, మినీ థియోటర్, యోగా, మీటింగ్ రూమ్‌లు వంటివి ఉంటాయని తెలియచేసింది. ఈ సందర్భంగా వాసవీ గ్రూప్ సీఎండి వై విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇది అత్యంత సౌకర్యవంతమైన ప్రాంతంలో ఉండటంతో పాటు, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలకు సులభంగా చేరుకునే రీతిలో ఉంటుందన్నారు. సంస్థ డైరక్టర్లు అభిషేక్ చందా, సౌమ్య చందా మాట్లాడుతూ ఇది హైదరాబాద్ నగరానికి తలమానికంగా ఉంటుందన్నారు. ఈ నూతన డెవలప్‌మెంట్ కోసం బుకింగ్స్‌ను ప్రారభించామని, ప్రారంభోత్సవ ముందస్తు ధర అడుగు 6,799 రూపాయలకు మొదటి 100 బుకింగ్స్‌కు అందించనున్నామని తెలిపారు.

## ఎఇఇ పరీక్షలో మాల్‌ప్రాక్టీస్ కేసు నమోదు

మొబైల్‌ఫోన్‌తో పట్టుబడిన వైనం

పరీక్షకు 75 శాతం మంది హాజరు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఏఈఈ) పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్షను ఆదివారం తెలంగాణ వ్యాప్తంగా 7 జిల్లాల్లో నిర్వహించారు. పరీక్ష నిర్వహణ సందర్భంగా ఒక అభ్యర్థిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశారు. మధ్యాహ్నం సెషన్‌లో ఒక అభ్యర్థి మొబైల్ ఫోన్‌తో పరీక్షా కేంద్రంలోనికి వెళ్లి పరీక్ష రాస్తుండగా.. అధికారులు గుర్తించి అతనిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశారు. దీంతోపాటు పోలీసులకు తెలిపి కేసు నమోదు చేసినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ప్రకటించింది. పరీక్షకు 75 శాతం మంది హాజర య్యారు. పరీక్షను 7 జిల్లా కేంద్రాల్లోని 176 కేంద్రాల్లో నిర్వహించినట్టు కమిషన్ ప్రకటించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లోని 1540 ఏఈఈ పోస్టుల భర్తీ కోసం సెప్టెంబర్ 3న టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ నంబర్12/2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. పరీక్షకు సంబంధించి 81,548 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 75,265 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగిన పేపర్–1 పరీక్షకు 61,453 మంది (75.36శాతం) హాజరయ్యారు. మధ్యాహ్నం 2.30 గంల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన పేపర్–2 పరీక్షకు 61,279 మంది (75.14శాతం) హాజరయ్యారు. పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించారు. పరీక్షను టీఎస్‌పీఎస్‌సీ కమిషన్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కమాండ్ సెంటర్ నుంచి కమిషన్ ఛైర్మన్ బి జనార్ధన్‌రెడ్డి ఇతర సభ్యులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

## ఆశ్రమ పాఠశాల సమస్యలను పట్టించుకోవాలి

ఐటిడిఎ అధికారులు చొరవ చూపాలి

పాఠశాల నిర్వహకులు, ప్రధానోపాధ్యాయులు సమస్యలు చెబితే పరిష్కరించాలి

కేంద్ర సహాయ సహకార మంత్రి బి.ఎల్.వర్మ

**తాడ్వాయి, ప్రభాతవార్త:** ఏజెన్సీ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం ఐటిడిఏ అధికారులు చొరవ చూపాలని కేంద్ర సహాయ సహకార మంత్రి బిఎల్.వర్మ అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పాఠశాలను సందర్శించడం కోసం పర్యటించిన మంత్రి మండల కేంద్రమైన తాడ్వాయిలోని తాడ్వాయి ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయాలను మంజూరు చేస్తుందని అన్నారు. అదే విధంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పాఠశాల నిర్వహకులు, ప్రధానోపాధ్యాయులు పలుదపాలుగా ఐటిడిఏ అధికారులకు చెప్పినప్పటికి పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా పాఠశాలలో సమస్యలు నెలకొనగా కేంద్ర మంత్రి పీఒకి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఏటూరునాగారంలో ఐటిడిఏ కార్యాలయాన్ని నెలకొలిపి దానీ ద్వారా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా ఆ లక్ష్యాన్ని నెరవేర్చకుండా ప్రాజెక్టు అధికారులు, విద్యా విభాగం అధికారులు తూట్లు పొడుస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మల్లెల రాంబాబు, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, జిల్లా అధ్యక్షులు చింతలపూరి భాస్కర్‌రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాతోదు హుస్సేన్ నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రధాన కార్యదర్శి శనగరపు రమేష్, గందుల కృష్ణ, జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కుందురి నరేష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు చంద మహేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ హనుమంతరెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మదారి శ్రీకాంత్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి పురుషోత్తం, బిజెవైఎం మండల అధ్యక్షులు జిడి.ప్రశాంత్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు తాటి దిలిప్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, జనతా పార్టీ నాయకులు గొప్ప స్వామి, పాయం నవీన్, గౌరబోయిన రాజు, పాయం రవి, ఆళ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో వెంటాడి వేట కోడవళ్లతో యువకుడి దారుణ హత్య

**హైదరాబాద్ (గోషామహల్), జనవరి 22, ప్రభాతవార్త:** పాత కక్షలతో ఓ యువకుడిని గుర్తు తెలియనివ్యక్తులు వెంటాడి, వేట కోడవళ్లతో అతి దారుణంగా దాడిచేసి హత్య చేసిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గోషామహల్ ఎసిపి సతీష్‌కుమార్ కథనం ప్రకారం.. అంబర్‌పేటకు చెందిన జంగం సాయినాథ్(30) గ్లాస్ పంబ్లర్‌గా కోఠి ఇసామియాబజార్‌లో పనిచేస్తున్నాడు. ఆదివారం జియాగూడకు వచ్చాడు.కొందరు గుర్తు తెలియనివ్యక్తులు సాయినాథ్‌ను వెంటాడి, పురానాపూల్ బైపాస్ న్యూరోడ్డుపై పట్టపగలు ముగ్గురు వ్యక్తులు వేటకోడవళ్లతో సాయినాథ్ తలపై, మెడపై దాడిచేశారు.

ఈ దాడిలో తీవ్రగాయాలకు గురై రక్తం మడుగులో పడి ఆ యువకుడు ప్రాణాలను విడిచాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డాగ్‌స్కాడ్స్, క్లూస్ టిమ్ బృందాలను రంగంలోకి దింపారు. మృతదేహానికి శవ పంచనామ జరిపి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ° డిసిపి జోయల్ డేవిస్, ఎసిపి సతీష్‌కుమార్ వచ్చి హత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈకేసును కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు. కాగా హంతకుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు సిఎం కెసిఆర్ సానుకూలమే

● ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్

● తెలంగాణ ఆవిర్భావంలో మాదిగల పాత్ర అత్యంత కీలకం: మంద జగన్నాథం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 22, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ విషయంలో సిఎం కెసిఆర్ సానుకూలంగా ఉన్నారని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ విషయంలో అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, కాని కేంద్రం ఇంతవరకు ఆ విషయంలో నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందర య్య విజ్ఞానకేంద్రంలో మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో మాదిగ, మాదిగ ఉపకులాల మేధా వులకు సన్మానం, సదస్సు ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీని వాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్య క్రమంలో పాల్గొన్న గువ్వల బాల రాజు మాట్లాడుతూ మాదిగ జాతి బలోపేతం కావాలంటే ఈ వర్గం వారిలో ఉన్న ప్రతిభ బయటకు రావాలని, సమాజం గురించి అవ గాహన పెంచుకోవాలని అన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్

సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో మాదిగజాతి అభ్యున్నతి కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిం దని, మాదిగలకు నామినేటెడ్ పదవుల కేటాయింపు విషయంలో సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తానని, కెసిఆర్‌తోనే మాదిగజాతికి న్యాయం జరుగుతుందని అన్నారు. మాజీ మంత్రి సదాలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటు చేసే విషయంలో ప్రత్యేక దృష్టిని సారిస్తానని అన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేకప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో మాదిగల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. తెలంగాణ తొలితరం ఉద్యమంలో టిఎన్.సదాలక్ష్మి క్రీయాశీలక పాత్ర పోషించగా, బిల్లు ఆమోదం సమయంలో లోకసభ స్పీకర్‌గా మీరాకుమారి, కాంగ్రెస్ పార్టీ నాయకురాడు సుశీల్‌కుమార్ షిండేతో పాటు టిఆర్ఎస్ ప్రతినిధిగా నేను చేసిన కృషి దేశచరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఓయూ వర్సిటీ ప్రొఫెసర్ సి.ఖాసీం, ప్రముఖ రచయిత్రి జూపాక సుభద్ర, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృపాకర్ మాదిగ, మాదిగ సంఘాల యునైటెడ్ ఫోరం అధ్యక్షుడు భూమన్న, ఫోరం గౌరవ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి, కార్యదర్శి ప్రొఫెసర్ వాసర్ల నతానియేలు, ఉపాధ్యక్షుడు లాయర్‌మల్లన్న, కోఆర్డినేటర్ బర్రె ఆనంద్, బెజ్జంకి రాంబాబు, ముక్కు నరసయ్య, చిలుకా భాస్కర్, జంగా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రచయిత చిలుకా భాస్కర్ రచించిన 'తూరుపువాడ' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్లను ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమా శ్రీనివాస్ ప్రవేశ పెట్టారు. రూ.5వేలకోట్లతో లీడ్ క్యాప్ కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్ చైర్మన్ పదవిని మాదిగ ఉపకులాలకు కేటాయించాలని,రిజర్వేషన్‌ను 20శాతం పెం చాలని, ఎస్సీ కమిషన్ పదవిని వెంటనే భర్తీ చేసి మాదిగలకు కేటా యించాలని, నామినేటెడ్ పదవులలో మాదిగ, మాదిగ ఉపకులాలకు ప్రాధాన్యత కల్పించి మంత్రివర్గంలో మాదిగలకు చోటు కల్పించాలని సమావేశం తీర్మానించింది.

## 25న జాతీయ ఓటరు దినోత్సవంనాడు ప్రతిజ్ఞ

జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేశ్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా, ప్రభుత్వ, పబ్లిక్ రంగ కార్యాలయాలతో పాటు ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ జనవరి 25వ తేదిన జాతీయ ఓటరు దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహిస్తుందన్నారు. 13వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఓటు వేయడం లాంటిదేమి లేదు, నేను ఖచ్చితంగా ఓటు వస్తాను అనే థీమ్ ప్రకటించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషన్ నేను భారతీయున్ని అనే సాంగ్‌ను కూడా విడుదల చేసిందన్నారు. ఎన్నికల కమిషన్ www.eci.gov.in, www.ecisveep.nic.in వెబ్‌సైట్‌లో వివరాలు లభ్యం అవుతాయన్నారు. భారత ఎన్నికల కమిషన్ సూచించి విధంగా తప్పని సరిగా ప్రతజ్ఞసాంగ్‌ను నిర్వహించిన తరువాత ఫోటోలను సామాజిక మీడియలో #main Bharath hoon , # vote dene jayege హ్యాష్‌ట్యాగ్‌తో పోస్టు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రోలో రిజస్ట్రేషన్ అధికారులు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఓటరుగా నమోదు అయిన వారికి ఓటరు గుర్తింపు కార్డు పంపిణీ, ఎన్నికల ప్రధాన అధికారి న్యూ ఢిల్లీ నుండి ఇచ్చే సందేశం, సీనియర్ సిటిజన్ ఓటర్లకు సన్మానం చేయాలని, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అదికారి జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ ఆదేశించారు.

# 'సలార్' షూటింగ్‌పై నిర్ణయం



పాన్ఇండియా స్టార్ హీరో ప్రభాస్ భారీ క్రేజీ ప్రాజెక్టుల్లో సలార్ కూడ ఉంది.. ఈచిత్రానికి సంబంధించి ఒక ఆసక్తికర అప్‌డేట్ విన్పిస్తోంది.. ఈ ఏడాది ఫిబ్రవరిలో షూటింగ్ మొత్తం పూర్తిచేయాలని ప్రభాస్ నిర్ణయించినట్టు తెలిసింది.. ఆయన అప్‌కమింగ్ సినిమాల షూటింగ్‌లు ఉండటం వలన ఫిబ్రవరిలోగా సలార్ చిత్రీకరణను పూర్తిచేయాలని ఆయన భావిస్తున్నారని సమాచారం.. ఈ సినిమాకు ఆయన దాదాపు 20 రోజుల షూటింగ్ మిగిలి ఉంది.. అంతేకాకుండా సెప్టెంబర్ 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఆ అంచనాలను అందుకోవటానికి మేకర్స్ భారీగా నిర్మిస్తున్నారు.. హాలీవుడ్‌స్థాయిలో యాక్షన్ సీన్స్ ఉండేలా తీర్చిదిద్దుతున్నారు.. ఈచిత్రంలో ప్రభాస్‌కు జోడీగా ప్రముఖ నటి శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# ధనుష్ మూవీ 'కెప్టెన్ మిల్లర్'



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ తాజాగా పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అయితే ఇందులో 'కెప్టెన్ మిల్లర్' అత్యంత క్రేజీగా రూపొందుతోంది. 1930-40 నాటి నేపథ్యంలో తెరకెక్కిన ఈమూవీ భారీ స్థాయిలో రూపొందు



తోంది.. కాగా ఆదివారం ఈచిత్రం యూనిట్ మేకింగ్ గ్లింప్స్‌ను విడుదల చేసింది.. అంతేకాకుండా షూటింగ్ పురోగతిలో ఉందని పేర్కొంది.. ఈ వీడియోలో ఈసినిమా కోసం యూనిట్ ఏ రేంజ్‌లో కష్టపడుతోందనే విషయాన్ని తెలియజేసేలా ఉంది. టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ కీలకపాత్రలో కన్పించనున్నారు.. నివేదిత సతీష్ కూడ నటిస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలింస్ బ్యాంక్రోల్ చేసింది.. ఈచిత్రానికి అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు.. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాదిలోనే తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఓటిటిలోకి సరికొత్తగా..

మాస్‌మహారాజా రవితేజ తాజా చిత్రం 'ధమాకా'.. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలై సూపర్ హిట్‌గా నిలిచింది.. రవితేజ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్ మూవీగా నమోదైంది.. పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈచిత్రం మాస్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవటమే కాకుండా బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లు రాబట్టుకుంది. రూ.100 కోట్ల గ్రామస్ వసూళ్లను సాధించింది. కాగా ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటిటి నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది.. ఈనెల 22నుంచి స్ట్రీమింగ్ అవుతోంది.అర్ధరాత్రి 12 గంటల



నుంచి ఈసినిమా అందుబాటులోకి వచ్చింది.. కొత్త హంగులతో ఓటిటిలోకి ధమాకా అందుబాటులోకి రావటంతో ఆయన అభిమానులకు పండుగ్గా మారింది.. ప్రత్యేకంగా ఈసినిమాలోని డిలీటెడ్ సీన్స్‌ను కూడ ఓటిటిలో యాడ్ చేశారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మించాయి.. రవితేజ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన ఈచిత్రంలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా ప్రేక్షకులకు కనువిందు చేసింది.. ఈచిత్రానికి త్రినాధరరావు నక్కిన దర్శకత్వం వహించగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.

# సోషల్ మీడియాలో తెగవైరల్!



అందాల భామ చంద్రిక రవి తెలుగులో 'చీకటి గదిలో చిలక్కొట్టుడు' మూవీలో కన్పించింది.. కొంచెం గ్యాప్ తీసుకుని నటసింహ నందమూరి బాలకృష్ణ మూవీ వీరసింహారెడ్డిలో ఐటమ్ సాంగ్‌లో కన్పించింది.. ఈచిత్రంలో ఈభామ బాలయ్య సరసన 'మా బావ మనోభావాలు..' అంటూ సాంగ్‌లో చిందేసింది. ఈ సాంగ్‌లో చంద్రిక మాస్ అభిమానులను ఆకట్టుకుంది.. వీరసింహారెడ్డితో ఈమెకు ఎనలేని గుర్తింపు వచ్చింది.. తాజాగా సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫొటోలు తెగవైరల్ అవుతున్నాయి. చీరకట్టులో క్లీవేజ్ షో తో కుర్రాళ్ల మతి పోగొడుతోంది.. ఫ్యాన్స్ తెగ కామెంట్లుపెడుతున్నారు.

# ఏడుగురు సూపర్‌స్టార్స్‌తో..

'లోకనాయకుడు' కమల్‌హాసన్ తాజాగా 'విక్రమ్'తో ప్రేక్షకులను పలకరించారు. దేశవ్యాప్తంగా ఆయన అభిమానులు, సినీ ప్రియులు ఆసక్తి చూపారు. ఇదిలా ఉండగా కమల్‌హాసన్‌తో మరో భారీ ప్రాజెక్టును ప్రముఖ దర్శకుడు మణిరత్నం ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. వీరిద్దరి కాంబినేషన్‌లో 1987లో నాయగన్ సినిమా వచ్చిన సంగతి విదితమే, ఇది ఏంతో సంచలన విజయం సాధించింది.. ఇనేళ్ల సుమారు 37 ఏళ్ల తర్వాత వీరి కాంబినేషన్ రిపీట్ కాబోతోందని తెలుస్తోంది.. ఇప్పటికే అధికారికంగా ఈ కాంబోపై ప్రకటన వచ్చింది.. హీరోయిన్‌గా త్రిష పేరును పరిశీలిస్తు





న్నారనేది సినీటాక్‌గా ఉంది.. ఈ తరుణంలోనే సినిమాలో పాన్‌ఇండియా సూపర్‌స్టార్స్ ఏడుగురు కీలక అతిథి పాత్రల్లో కన్పించనున్నారని తెలిసింది.. తెలుగు,మలయాళ, హిందీ పరిశ్రమ లకు చెందిన స్టార్స్‌ను ఈసినిమా కోసం సంప్రదించే అవకాశాలున్నట్టు తెలిసింది. ఒకే సినిమాలో ఏడుగురు ప్రముఖ స్టార్లు కన్పించనున్నారనే టాక్ మామూలు విషయం కాదు.. దీంతో సౌత్ ఇండియన్ సినిమాలో ఇలాంటి అరుదైన రికార్డును మణిరత్నం దర్శకత్వంలో రూపొందనున్న సినిమాగా ఇది రికార్డుకెక్కనుందని అంటున్నారు. ఈసినిమాను మద్రాస్ టాకీస్, కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్లలో రానుంది.. ఈచిత్రాన్ని కమల్‌హాసన్, యంగ్ హీరో స్టాలిన్ సమర్పణలో రూపుదిద్దుకోనుంది.



## అప్పట్లో చాలాసార్లు చేదు అనుభవం!

టాలీవుడ్ స్టార్ భామ రకుల్‌ప్రీత్‌సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.. ఇపుడు ఇండస్ట్రీలో ఉనన కొంతం మంది హీరోయిన్లు తమ కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న ఇబ్బందులపై మాట్లాడింది.. కెరీర్ ఆరంభంలో చాలా సార్లు సినిమాల్లో ఎంపిక చేసుకుని కొన్నాళ్ల పాటు షూటింగ్ జరిపి చెప్పకుండానే తొలగించి మరో హీరోయిన్‌తో షూట్ చేసేశారు. అలా చాలా సార్లు చేదు అనుభవం ఎదురైందని రకుల్ ఆవేదన వ్యక్తం చేసింది. ఇండస్ట్రీలో బ్యాగ్రౌండ్ లేకుండా వచ్చిన వారికి అవకాశాలు వచ్చినట్టే వచ్చి చేజారుతాయి అంటూ పేర్కొంది.. ఆత్మవిశ్వాసంతో అడుగులు వేశాను కాబట్టే ఈస్థాయికి చేరుకున్నానని వెల్లడించింది.. ఎపుడు కూడ ఇండస్ట్రీలో అవకాశాలు కానీ, మరేదైనా కానీ ఈజీగా దొరకాలని నేను కోరుకోలేదని ఆమె వ్యాఖ్యలు చేసింది.. సినీ పరిశ్రమలోకి కొత్తగా వచ్చే అమ్మాయిలు మరింత ఆత్మవిశ్వాసంతో ప్రయత్నాలు చేయాలంటూ పేర్కొంది..

# 'రంగమార్తాండ' నుంచి సాంగ్



ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం రంగమార్తాండ.. ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ (పాయరి) నేనొక నటుడ్ని విడుదలై మంచి స్పందన అందుకుంది.. కాగా మెగాస్టార్ తనదైన శైలిలో చెప్పిన ఈ పాయ రీను రచయిత లక్ష్మీ భూపాల రచించారు. ఇళయరాజా నేపథ్య సంగీతం అందించారు. తాజాగా ఈచిత్రం నుంచి సెకండ్ సింగిల్ 'నన్ను నన్నుగా' ను విడుదల చేశారు. రాహుల్ సిప్లిగంజ్, శివా త్మిక రాజశేఖర్ ఈ సాంగ్‌లో నర్తించారు.. ఇళయరాజా సంగీతం అందించారు. దివంగత సిరివెన్నెల సాహిత్యం అందించారు.. త్వరలో ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.. రంగస్థల కళాకారు జీవితాల చుట్టూ అల్లిన ఈ కథలో ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, రమ్య కృష్ణ, రాహుల్ సిప్లిగంజ్, శివాని రాజశేఖర్, ఆదర్శ్ బాలకృష్ణ, ఆలీ రెజ, అనసూయ నటిస్తున్నారు.

# నన్ను మరింత ముందుకు నడిపిస్తున్నందుకు..

## భార్యకు సూపర్‌స్టార్ బర్త్‌డే విషెస్





సూపర్‌స్టార్ మహేష్‌బాబు తన భార్య నమ్రత పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్‌డే ఎన్ఎస్జీ ..(నమ్రత శిరోద్కర్ ఘట్టమనేని) నా కోసం అన్ని పనులను ఒక క్రమపద్ధతిలో పెడుతున్నందుకు ధన్యవాదాలు.. అలాగే నన్ను మరింత ముందుకు నడిపిస్తు న్నందుకు ఎపుడూ నువ్వు లాగానే ఉన్నందుకు థాంక్స్.. ' అంటూ మహేష్‌బాబు సోషల్‌మీడియా వేదికగా నమ్రత ఫొటోను షేర్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఫెమినా మిస్ ఇండియా టైటిల్ అందుకున్న నమ్రత శిరోద్కర్ ఆ తర్వాత హిందీ సినిమాలతో సినీరంగ ప్రవేశం చేశారు. కన్నడ, మలయాళ సినిమాలో కూడా నటించారామె. ఆ తర్వాత మహేష్‌బాబు హీరోగా నటించిన 'వంశీ' సినిమాలో టాలీవుడ్‌లోకి ఆమె ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అలా 'వంశీ' సినిమా సెట్‌లో వీరిద్దరూ కలిసి తర్వాతనే వీరిమధ్య ప్రేమ చిగురించింది.. అయిదేళ్ల లవ్ తర్వాత ఓ షూటింగ్ సమయంలోనే ముంబైలో వివాహం చేసుకున్నారు. తదుపరి ఆమె పూర్తిగా సినిమాలకు దూరమయ్యారు. మహేష్‌బాబు షూటింగ్ డేట్స్ చూడటం, అయనకు సంబంధించిన విషయాలపై ఆమె ఫోకస్ పెడుతున్నారు. ఇదిలా

# జపాన్‌లో మరో మైలురాయి



మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోలు గా దర్శక, దిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన లేటెస్ట్ భారీ పాన్ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్..... ఈ భారీ మూవీ ఇపుడు ఆస్కార్ వరకు వెళ్లటానికి దగ్గరలో ఉందనే సంగతి తెలిసిందే. ఇటీవల వరల్డ్ టాప్ దర్శకుడు జేమ్స్ కెమరూన్ ఆచిత్రంపై ఆయన చేసిన కామెంట్స్ మరో స్థాయికి తీసుకెళ్లాయి. కాగా ఈ మూవీ జపాన్‌లో సెన్సేషన్‌ను కొనసాగిస్తోంది.. అక్కడ అల్‌రెడీ ఆల్ టైం ఇండియాస్ హయ్యస్ట్ గ్రాసర్‌గా నిలిచింది.. ఇపుడు మరో భారీ మైలురాయిని అందుకున్నట్టు తెలిసింది.. ఈ సినిమా తాజాగా 600 మిలియన్ జపాన్ యిన్‌స రాబట్టుకున్నట్టు తెలుస్తోంది.

# స్టార్ హీరో సరసన !



ప్రముఖ దర్శకుడు విఘ్నేష్ శివన్ దర్శ కత్వంలో అజిత్ హీరోగా ఓ సినిమా రాబోతున్న విషయం విదితమే.. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయిపల్లవిని ఎంపిక చేశారనే టాక్ ఇపుడు వైరల్ అవుతోంది.. సాయి పల్లవి ఈ సినిమలో నటిస్తుందా? లేదా ? అనే విషయంపై క్లారిటీ రాలేదు. అయితే ఈసినిమా లో ఓ టీచర్ పాత్ర కీలకంగా ఉంటుందని, ఈ పాత్రకు ఆమె అయితే బాగుంటుందని మేకర్స్ నిర్ణయంగా ఉందని తెలుస్తోంది.. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన రానుంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ ఈచిత్రాన్ని నిర్మించుంది.

# 'వారసుడు'పై బ్యూటీ కామెంట్స్



తమిళ స్టార్ హీరో విజయ్ హీరోగా నటించిన తాజా చిత్రం వారసుడు.. ఈచిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించింది.. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొందింది.. దర్శకుడు వంశీ పైడిపల్లి తెరకెక్కించారు.. తమిళంతో పాటు తెలుగులో కూడ విడుదలై మంచి హిట్ అందు కుంది.. ఈచిత్రంలో రష్మిక పాత్ర నిడివి తక్కువగా ఉంటుంది.. కొన్ని కీలక సన్నివేశాలకు మాత్రమే ఆమెకు పరిచయం అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈచిత్రం లో తన పాత్ర పరిమితంపై అమ్మడు ఇటీవల జరిగిన మిషన్ మజ్ను సినిమా ప్రమోషన్స్‌లో ప్రస్తావించింది. 'దళపతి విజయ్ అంటే తనకు చాలా ఇష్టమని, వారసుడు సినిమాలో నటించటమే అదృష్టంగా భావిస్తున్నాను' అని పేర్కొంది. ఈసినిమాలో తాను చేసింది ఏమీ లేదని, అయి విజయ్ సార్‌తో కలిసి నటించానని అన్నారు. ఆయన వద్ద చాలా నేర్చుకున్నానని పర్కొంది.

# బాధిత మహిళల ఆర్థిక స్వావలంబన కోసం..



సాహితీ రంగంలో మహిళల పాత్ర పెరగాలని ఆకాంక్షించే వారిలో రచయిత్రి, సామాజిక కార్యకర్త తేళ్ల అరుణ ఒకరు.. అందుకోసం నవ్యాంధ్ర రచయిత్రుల సంఘాన్ని స్థాపించారావిడ. ఓ స్వచ్ఛంద సంస్థనూ ఏర్పాటు చేసి బాధిత మహిళల ఆర్థిక స్వావలంబన కోసమూ కృషి చేస్తున్నారు. విజయవాడలో జరిగిన ప్రపంచ తెలుగు రచయితల మహా సభల్లో ప్రభుత్వమే వివక్ష చూపితే ఎలా' అంటూ నిలదీసిన అరుణ గూర్చి తెలుసుకుందాం..

'స్టెమ్ రంగాల్లోనే కాదు.. సాహిత్యంలోనూ పురుషాధిక్యతే. స్త్రీలు రచనలు చేయలేరనే చులకన భావం వేళ్లూనుకు పోయింది. నిజానికి ఎవరైనా తొలి పలుకులు నేర్చుకునేది అమ్మ దగ్గరే అని మరిచిపోతున్నారు. ఈ వివక్ష తగ్గతేనే. తెలుగుకు వైభవం' అంటారు అరుణ. ఆమెది ఒంగోలు. తల్లి నారాయణమ్మ. తండ్రి వెంకటేశ్వర్లు, వైద్యుడు. ఆయన భారత్‌లో కమ్యూనిస్టు పార్టీ స్థాపకులు ఎంఎన్ రాయ్ శిష్యుడు. ప్రజావైద్యశాల నిర్వహిస్తూ పేదలకు ఉచిత వైద్యం అందించేవారు. అంటరానతనం నిర్మూలన, వితంతు పుర్వివాహాలు, కులాంతర వివాహాలను ప్రోత్సహించే వారు రచయితలూ, కమ్యూనిస్టు నాయకులతో వారిల్లు కిటకిట లాడుతుండేదట. ఈ వాతావరణమే అరుణని సామాజిక సేవవైపు మళ్లించింది.

**ఆడపిల్ల బాధలు చూసే....** అరుణది కులాంతర వివాహం భర్త కొంపల్లి బాలకృష్ణ లెక్చరర్, రచయిత కూడా. ఆమెను పెళ్లి తరువాత చదువుకునే ప్రోత్సాహించారు. సామాజిక కార్యక్రమాల్లోనూ వెన్నుదన్నుగా నిలిచారు. ఇవన్నీ అరుణ ఆలోచనలనూ, ఆశయాలను మరింత బలంగా మార్చాయి. '1980ల్లో వరకట్న సమస్యలు ఎక్కువ. ఓ సారి మేఘన అనే అమ్మాయిని అత్తమామలు యాసిడ్ తాగించి హత్య చేశారు. ఆ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. దీనిపై 'కాల్చేసిన కోడిపిల్లకి.. ఆడపిల్లకి తేడా లేకుండా చేశారే' అంటూ ఓ కవిత రాశా. అది పత్రికల్లో ప్రచురితమై విశేష ఆదరణ పొందింది. అలా మహిళా సమస్యలే ఇతివృత్తాలుగా రెండు పుస్తకాలు, 200 కవితలు, 150 వ్యాసాలు, 15 కథలు రాశాను. భాష పునరుజ్జీవనానికి ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు, జీవోలు తెలుగులోనే ఉండాలని చెబుతూ కోర్టులో పిటిషన్ వేశాం. ప్రభుత్వం ఒప్పుకున్నా.. ఇప్పటికీ పూర్తి స్థాయిలో అమలు కాలేదు. దీనిపై కోర్టు ధిక్కరణ కేసు వేయనున్నాం' అంటారావిడ.

**ఒక్కతాటిపై నడిపిస్తూ...** సాహితీ రంగంలో మహిళల్ని ప్రోత్సహించాలని కొందరు రచయిత్రులతో కలిసి 2016లో నవ్యాంధ్ర రచయిత్రుల సంఘాన్ని స్థాపించారామె. మహిళలపై అన్ని రంగాల్లోనూ వివక్షను నిరసిస్తూ సభలు, చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో 26 జిల్లాలు చేసిన ప్రభుత్వం ఒక్క జిల్లాకు కూడా మహిళ పేరూ పెట్టలేదన్నది వారి ఆవేదన. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ 'మేం అడగాలా' పేరుతో 70 మంది రచయిత్రుల కవితా సంకలనాన్ని ముద్రించి విస్తృతంగా పంపిణీ చేశారు.

**వేలమందికి ఆశ్రయం....** క్రమంగా అరుణ... పోరాటాలతో పాటూ సేవా కార్యక్రమాల్లోనూ నిమగ్నయ్యారు. భర్త నుంచి విడిపోయిన మహిళలూ, కుటుంబ నిరాదరణకు గురైన, శారీరక, లైంగిక వేదింపులకు గురైన మహిళల్ని ఆదుకునేం దుకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ తోడ్పాటుతో 1995లో ఒంగోలులో 'స్వధార' హోమ్‌ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఆశ్రయం పొందిన వారికి కౌన్సెలింగ్‌తో మానసిక సాంత్వన అందిస్తారు. ఇష్టపడిన వారిని వారి కుటుంబాలతో కలుపుతారు. లేని వారికి.. వారి ప్రతిభ, ఆసక్తి ఆధారంగా శిక్షణనిచ్చి ఉపాధి కల్పిస్తున్నారు. ఇలా ఇప్పటి వరకూ 1700 మందికి ఆశ్రయం కల్పించారు. నలుగురు పిల్లల్ని దత్తత తీసుకుని వారిని బాగోగులు చూస్తున్నారు. మరెంతో మందికి సేవలందించాలన్నదే తన లక్ష్యమంటారు. ❑

# గది హీటర్‌తో జాగ్రత్తలు



**శీతకాలం చలి వణికిస్తోంది. గదిలో వెచ్చదనానికి హీటర్ వినియోగిస్తే మాత్రం జాగ్రత్తలు పాటించాలంటున్నారు నిపుణులు. అప్పుడు వెచ్చగా రాత్రంతా నిద్రలోకి జారుకోవచ్చు. లేదంటే అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉంది.**

- హీటర్‌ను మంచం, సోఫా వంటి ఫర్నిచర్‌ను కనీసం మూడడుగులు దూరంగా ఉంచాలి. వాల్‌పేపర్స్ వేసిన గదిలో అయితే ఆ గోడకు ఇవి దూరంగా ఉండాలి. లేదంటే హీటర్ వేడి ఎక్కువగా ఉన్నప్పుడు ఇవి తేలికగా అంటుకొని మండే ప్రమాదం ఉంది.
- ఈ. ఆయిల్ బేస్ట్ లేదా సెరామిక్, అలాగే బేస్బోర్డ్ లేదా సర్క్యులేషన్.. ఏ తరహా హీటర్‌నూనా గదిలో ఎవరూ లేనప్పుడు ఆఫ్ చేయాలి. ఎవరూ లేకుండా గదిలో హీటర్ ఆన్‌చేసి ఉంచి, ఆ తర్వాత లోపలికి ప్రవేశించినప్పుడు ఊపిరాడకుండా ఇబ్బంది పడాల్సి వస్తుంది. కాన్నిసార్లు గదిలో నిప్పు కూడా చెలరేగొచ్చు.
- ఎక్కువ సేపు వాడుతున్నప్పుడు డివైస్‌లో మరమ్మతు రావొచ్చు. ఇది గుర్తించకుండా ఆఫ్ చేసి ఆన్ చేస్తుంటే హీటర్ నుంచి మంటలొచ్చే ప్రమాదం ఉంది. ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండటం మంచిది.
- రాత్రంతా హీటర్‌ను వేసి ఉంచకూడదు. దీనివల్ల ఊపిరి తీసుకోవడం సమస్యలు ఎదురవుతాయి. వీటిని గుర్తించకపోతే ప్రాణాపాయమూ వాటిలే ప్రమాదం ఉంది. మధ్యలో తగ్గించాలి లేదా ఆఫ్ చేయాలి.
- హీటర్ సరిగ్గా పనిచేయడం లేదని తెలిస్తే గది కిటికీ తలుపులు తీసి ఉంచాలి. లేదంటే శ్వాస సంబంధిత సమస్యలెదురై ఊపిరందకపోవచ్చు. ఇది నిద్రలో ఉన్నప్పుడు జరిగితే ప్రాణానికే ప్రమాదం వాటిల్లుతుంది.
- నిద్రలేచి బయటకు వచ్చేటప్పుడు హీటర్‌ను ఆఫ్ చేయడం మరవకూడదు. చిన్న గదులున్నప్పుడు మరింత జాగ్రత్త వహించాలి. వారికి తగిన, సౌకర్యంగా అనిపించేలా ఉష్ణోగ్రతను సరిచేయాలి. లేదంటే పిల్లలు త్వరగా అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ❑

# ఉల్లినీళ్లతో దగ్గు, జలుబు దూరం

అసలే చలికాలం. కొత్త ఏడాది సంబరాలంటూ చల్లగాలికి తిరగడం, తీపి పదార్థాలు తినేసుంటారు. జలుబు, దగ్గు పలకరించకుండా ఉంటాయా? దానికి సహజ పరిష్కారంగా ఉల్లినీళ్ల ప్రయత్నించమంటున్నారు నిపుణులు.



రెండు పచ్చి ఉల్లిపాయల్ని చిన్న ముక్కలుగా తరిగి, ఒక స్టీలు గిన్నెలో ఉంచండి. దానికి లీటరుపైగా నీళ్ల చేర్చి.. ఒక గంట వదిలేయండి. తర్వాత ఆ నీటిని తాగితే సరి. లేదా ఆ మిశ్రమాన్ని రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచి, మరుసటి రోజు చల్లదనం తగ్గాకైనా తీసుకోవచ్చు. ఉల్లిలో సల్ఫర్ అధికం. ఇది శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ని తగ్గించడంలో సాయపడుతుంది. అలా జలుబు, దగ్గు తగ్గుతాయి. అయితే దీన్ని రుజువు చేసే శాస్త్రీయ ఆధారాలైతే లేవు. దీనివల్ల శరీరానికి మేలేకానీ సైడ్ ఎఫెక్ట్స్ ఏమీ ఉండవు. పైగా ఇన్‌ఫ్లమేషన్, నొప్పి వంటివి తగ్గించడంలో ఉల్లి బాగా సాయపడుతుంది. కాబట్టి, జలుబుకు వ్యతిరేకంగానూ పని చేస్తుందంటారు నిపుణులు. ఉల్లిలో ఫైబర్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి6 వంటివి మెండు. ఇవి శరీరంలో కొత్త కణాల ఉత్పత్తికి సాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు, సల్ఫర్ క్యాన్సర్‌కి వ్యతిరేకంగా పోరాడటమే కాదు రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉండటానికి, ఎముకల ఆరోగ్యానికి సాయపడతాయి. జుట్టు ఆరోగ్యంగా పెరగడంలోనూ సాయపడతాయి. సల్ఫర్ అలర్జీలు ఉన్నవారు మాత్రం దీనికి దూరంగా ఉంటే సరిపోతుంది.

# పోషకాల విందు

**నోరూరించే పిండి వంటలూ కాలానుగుణంగా పండే పంటలూ రుచి చూడకుండా ఉండలేం. మితంగా తింటే చాలు బోలెడు పోషకాలను అందిస్తాయివి. మరి అవేంటో ఆ ప్రయోజనాలేంటో తెలుసుకుందామా !**



**పరమాన్నం..** పండుగలకు పరమాన్నం/పొంగలి తప్పనిరి పండుకుంటాం. పాలూ, బెల్లం, బియ్యం, యాలకుపొడి వేసి చేసే ఈ వంటకం ఉడికేటప్పుడు గరిటెడు బదులు చెరకు ముక్కలతో తిప్పుతూ ఉంటారు. దీంతో దీనికి మరింత రుచి వస్తుంది. చెరకు జీర్ణశక్తికి మేలు చేస్తుంది. ఒంట్లోని వేడిని తగ్గిస్తుంది. ఇందులో వాడే పాల నుంచి క్యాల్షియం, ఫాస్ఫరస్ మెగ్నీసియం.. తక్షణ శక్తిని అందిస్తాయి. ఎముకలూ, దంతాల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇక, ఉడికించిన అన్నం నుంచి జింక్, మాంగనీస్ అధికంగా లభిస్తాయి. పరమాన్నంలో బెల్లందే కీలక పాత్ర. ఇందులోని ఖనిజాలు రోగ నిరోధక శక్తిని పెంచి, జీర్ణవ్యవస్థను మెరుగ్గా పనిచేసేలా చేస్తాయి. రక్తహీనతనూ దరిచేరనివ్వవు. యాలకులు నోటి దుర్వాసన దూరం చేస్తాయి.

**అరిసెలు....** సంక్రాంతి పండగ వచ్చిందంటే చాలు మొదట గుర్తొచ్చేవి అరిసెలే. బెల్లంతో చేసిన అరిసెలు ఆరోగ్యానికి శ్రేష్ఠం. వీటి తయారీలో కొత్త బియ్యపు పిండి, నూనె, బెల్లం, నువ్వులు వాడతారు. ఇందులో వాడే బెల్లం రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు శరీరంలో ఉన్న వ్యర్థాలను తొలగిస్తాయి. వీటిలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. ఐరన్‌తో పాటు పలు పోషకాలూ శరీరానికి లభిస్తాయి.



**సున్నుండలు.....** పండక్కి వచ్చే కొత్త అల్లుళ్లను మెప్పించడానికే కాదు.. ఆటలతో అలసిపోయే చిన్నారు లకూ, పనులతో ఒత్తిడికి గురయ్యే మహిళలకూ తక్షణ శక్తినీ, పోషకాలనూ పుష్కలంగా అందించే స్వీటు సున్నుండ. దీని తయారీకి వాడే మినపప్పులో శరీరానికి కావలసిన ప్రొటీన్లూ, కొవ్వులూ, కార్బొహైడ్రేట్లూ పుష్కలంగా దొరుకుతాయి. ఇవి రోజంతా ఉత్సాహంగా ఉండగలిగే శక్తిని అందిస్తాయి. శరీర జీవక్రియా రేటుని మెరుగు పరుస్తాయి. బెల్లం రక్తాన్ని శుద్ధిచేస్తే, నెయ్యి ద్వారా ప్రొటీన్లు, అందుతాయి. హార్మోన్లను సమతుల్యంగా ఉంచడంలో సున్నుండలు బాగా పనిచేస్తాయి.



**గుమ్మడి పులుసు /కలగూర కూర....** సాధారణంగా ఎప్పుడూ గుర్తుకురాని గుమ్మడి చాలా ప్రాంతాల వారికి ఏ పండక్కి కచ్చితంగా గుర్తిస్తుంది. పోషకాలన్నీ పొట్టలో నింపేసుకొన్న ఈ కాయతో పులుసూ, కూర వంటివి చేస్తారు. దీనిలో మెగ్నీషియంతో పాటూ ఐరన్, విటమిన్ ఎ,డి,ఇ,కె వంటివెన్నో దొరుకుతాయి. హార్మోన్లను సమతుల్యం చేసి రోగనిరోధక వ్యవస్థని బలపరుస్తాయి. ఇక, కొన్ని ప్రాంతాల్లో కలగూరనూ వండుతారు. ఈకాలంలో దొరికే కూరగాయలన్నీ కలిపి వండటం వల్ల విటమిన్లూ, పోషకాలూ, ఖనిజాలు వంటివన్నీ శరీరానికి సక్రమంగా అందుతాయి. ఇవి జీవ క్రియలు చక్కగా జరిగేలా చూస్తాయి.



**గారెలు .... .** పండక్కి చేసుకునే పిండివంటల్లో గారెలు లేకపోతే ఎలా? చిల్లు గారెల్ని నాటుకోడి మాంసంతో నంజుకుని తింటుంటే ఆ రుచే వేరు కదా! చికెన్ సంగతి అలా ఉంచితే గారెల రుచీ, పోషకాల గురించి ఎంత చెప్పినా తక్కువే. మాంసకృత్తులతో పాటూ ఖనిజాలూ ఎక్కువ మోతాదులో ఉండే ఇవి రెండు తింటే చాలు పొట్ట నిండిన భావన కలుగుతుంది. అచ్చంగా మినపప్పుతో చేసే ఇవి తక్షణ శక్తినీ, ఎముక కండరా లకూ బలాన్ని స్తాయి. ❑

# ప్రసంగ నైపుణ్యాంలలో శిక్షణ

చిన్నారులకు చిన్నప్పటి నుంచే ప్రసంగ నైపుణ్యాలను నేర్పించాలంటున్నారు నిపుణులు. అది వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని సూచిస్తున్నారు. ఎలా శిక్షణనివ్వాలో చెబుతున్నారిలా.

**రాయడంలో...** మనసులోని ఆలోచనలు వ్యక్తీకరించడం చిన్నారులకు రావాలి. ఇందుకోసం ముందుగా తమ అభిప్రాయా లను ఓ కాగితంపై వరుసగా రాయమని చెప్పాలి. ఇలా చేస్తే సరైన పదాలు వినియోగించడం అలవడుతుంది. చిన్న చిన్న పొరపాట్లున్నా విమర్శించకూడదు. ప్రశంసించి సరైన పదాలుంటే మరింత బాగుంటుందని చెప్పాలి. అలా కొత్త పదాలను నేర్పాలి. ఆ తర్వాత ఆ వ్యాసాన్ని చూస్తూ చూదవడం కాకుండా మాట్లాడుతున్నట్టు చెప్పేలా నేర్పాలి. అదే ప్రసంగం అని చెప్పాలి. ఇలా చేస్తుంటే వారి ఆలోచన లను ఇతరులెందుట స్పష్టంగా, సూటిగా చెప్పడానికి సంకోచిం చరు. ఇది వారికి మంచి వ్యాయామంలా మారుతుంది.



**పలు రకాలుగా.. వేదిక ఏదైనా సరే..** అందరినీ నవ్వించేలా, అలాగే అసలైన విషయాన్ని వారికి చేరవేసేలా మాట్లాడటం ఓ కళ అని పిల్లలకు తెలియజేయాలి. ప్రసంగం మధ్యలో సందర్భోచితంగా ఓ కథను చెప్పడం నేర్పాలి. అలా ఓ ప్రసంగంలో పలు రకాల హావభావాలుండాలనే నియమం ఉంటుందని అవగాహన కలిగించాలి. ఇందుకోసం సమయం ఉన్నప్పుడల్లా వారితో కథలు చెప్పించాలి. ఇది మాట్లాడే నైపుణ్యాలను పెంచుతుంది. ఇవన్నీ భయాన్ని దూరం చేసి ఎంతమంది ఎదుటైనా ధైర్యంగా మాట్లాడగలిగేలా చేస్తాయి.

**ఇంటికే..** కొందరు పిల్లలు ఇంట్లో అందరి ఎదుట గట్టిగా, ధైర్యంగా మాట్లాడతారు. తీరా బయటకెళ్లేసరికి భయం ఆవరిస్తుంది. లేదా సిగ్గుపడుతూ వెనుకడుగు వేస్తుంటారు. ఇటువంటి వారికి రోజూ చిన్న వ్యాయామంగా స్నేహితుల ముందు ఏదైనా ఒక విషయంపై మాట్లాడమని చెప్పాలి. ఆ అంశంపై ముందుగా వివరాలు సేకరించడం నేర్పాలి. నిర్ణీత సమయం అని లేకుండా సరదాగా సాగేలా చూస్తే చాలు. క్రమేపీ వారిలో కూడా భయం పోతుంది. మంచి వక్తలుగా మారతారు. ❑

**చెలి చిట్కా**

ఉల్లిపాయలు ఎక్కువ తరగాల్సి వస్తే వాటిని గోరు వెచ్చని నీళ్లలో మునిగేవరకు ఉంచి కాసేపయ్యాక తీస్తే పొట్టు సులువుగా వచ్చేస్తుంది. కళ్లూ మండవు.

# మందారంతో జుట్టు బలంగా..

జుట్టు ఆరోగ్యం కోసం కొబ్బరినూనె వాడుతుంటాం. అయితే మందార పూలతో చేసే ప్యాక్‌లు కురుల్ని బలంగా చేస్తాయి. వారానికోసారి అయినా, జుట్టుకోసం మనకు అందుబాటులో ఉండే మందారాలతో హెయిర్ ప్యాక్స్ తయారుచేసు కోవచ్చు. మందారం ప్యాక్స్‌తో జుట్టు మరింత ఆరోగ్యకరంగా ఉంటుంది.



- సూర్యకాంతిలో ఎండబెట్టిన పది మందారం పూలను తీసుకోవాలి. కొంచెం కొబ్బరి నూనెను గోరు వెచ్చగా వేడి చేసి అందులో పూలను వేయాలి. వీటికి మెంతులు జతచేసి మిక్స్ చేయాలి. రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయాన్నే ఇందులోకి రెండు టేబుల్ స్పూన్ల ఆయుదం నూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కదుళ్లకు తగిలేట్లు పట్టించాలి దీనివల్ల జుట్టు పెరుగుతుంది.
- రెండు మందారాలు, ఏడు మందారం ఆకులను గ్రైండ్ చేసుకోవాలి. ఆ పేస్ట్‌లోకి గోరు వెచ్చగా కాచిన మూడు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేయాలి. దీనికి మూడు టేబుల్‌స్పూన్ల ఉసిరిపొడిని జతచేయాలి. ఈ మిశ్రమాన్ని పట్టిస్తే జుట్టు మృదువుగా తయారవుతుంది. జుట్టులో ఇన్‌ఫెక్షన్స్, చుండ్రు ఉన్నా తొలగిపోతాయి
- టేబుల్ స్పూన్ మెంతుల్ని మంచి నీళ్లలో నానబెట్టాలి. ఉదయాన్నే లేచాక పది మందారం పూలతో కలిపి మెంతులనూ పేస్ట్ చేయాలి అందులోకి అరకప్పు మజ్జిగ వేసి ఆ పేస్ట్‌ను జుట్టుకు పట్టించుకుంటే. జుట్టురాలే సమస్య తగ్గిపోతుంది.
- పదిహేను మందార పూలను పేస్ట్ చేసి అందులోకి అరకప్పు గోరింటాకు పొడి, కాసింత పెరుగు కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించాలి. ఇలా చేయడం వల్ల తెల్ల వెంట్రు కలు రాకుండా నివారించొచ్చు. ❑

# మృదువైన చర్మం. ఇలా సొంతం !



**చలిగాలుల వల్ల చర్మం పొడిబారినట్లుగా కనిపించడం సహజం. ప్రత్యేకించి చర్మంలోని తేమ స్థాయి తగ్గినా ఇలా కనిపించే అవకాశం ఉంటుంది. అయితే అందు బాటులో ఉండే కొన్ని సహజసిద్ధ పదార్థాలను ఉపయోగించి ఈ సమస్య నుంచి ఉపశమనం పొందచ్చుంటున్నారు నిపుణులు.**

**సీ సాల్ట్ ఆలివ్ ఆయిల్...** రెండు చెంచాల ఆలివ్‌నూనెలో చెంచా సీసాల్ట్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో పొడిబారిన చర్మం ఉన్నచోట మృదువుగా రుద్దుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. దీనివల్ల చర్మంపై పేరుకొన్న మృతకణాలు తొలగిపోవడమే కాకుండా చర్మం మృదుత్వాన్ని కూడా సంతరించు కుంటుంది. ఈ చిట్కాని వారానిక ఒకటి లేదా రెండు సార్లు చొప్పున క్రమం తప్పకుండా అనుసరిస్తే మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చు.



**స్ట్రాబెర్రీ ! తేనె....** తేనె చర్మానికి చక్కటి మృదుత్వాన్ని అందిస్తుంది. మరి, దీన్ని చేతులకు ఉపయోగిం చడం కోసం బాగా పండిన స్ట్రాబెర్రీ ఒకటి తీసుకొని దానిని మెత్తగా చేసుకోవాలి. అందులో రెండు చెంచాల తేనె వేసి బాగా కలిపి ఈ పేస్ట్‌ని పొడిబారిన చర్మం ఉన్నచోట అప్లై చేసుకోవాలి. ఐదు నిమిషాల పాటు మృదువుగా మర్దన చేసుకొని తర్వాత శుభ్రం చేసుకోవాలి. తద్వారా మృదువైన, కోమలమైన చర్మం మన సొంతం చేసుకోవచ్చు.



**కీరాదోసజొజోబా ఆయిల్..** ముందుగా కీరాదోస తొక్క చెక్కి దానిని మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఇలా సిద్ధం చేసుకున్న కీరాదోస గుజ్జు రెండు చెంచాలు తీసుకొని అందులో అరచెంచా (6-7 చుక్కలు) జొజోబా ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో పొడిబారిన చర్మంపై మృదువుగా ఐదు నిమిషాలపాటు రుద్దుకోవాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

**వీటిని ఉపయోగించవచ్చు.....** పొడిబారిన చర్మాన్ని తిరిగి మృదువుగా మార్చడానికి, చేతులను మృదువుగా ఉంచడానికి కేవలం పైన చెప్పుకున్న పదార్థాలే కాదు. మిల్క్ క్రీమ్, ఆర్గాన్ ఆయిల్, వరిపిండి, పెరుగు, మయోనైజ్, కాఫీ పొడి, బాదం నూనె, క్యారట్, పుదీనా రసం.. మొదలైనవి కూడా ఉపయోగించవచ్చు. ఈ చిట్కాలన్నీ కేవలం చేతులకే కాదు.. ముఖం.. మెడపై కూడా ప్యాక్స్‌లా అప్లై చేసుకున్నా ఆశించిన ఫలితం పొందచ్చు. ❑

# శివార్చన..


ఆధ్యాత్మికం

శివ అంటే మంగళక రమని, శుభకరమని అర్థం. తేజోలింగ రూపంలో శివుడు అర్ధరాత్రి ఆవిర్భవించిన రోజు మంగళకరమైన మహాశివరాత్రి. అందుకే ఆ రాత్రి జాగారానికి విశేష మైన ప్రాముఖ్యత వుంది. ఉత్తరాయ ణం, మాఘమాసం చతుర్ధశినాడు వచ్చే శివరాత్రిని మహా శివరాత్రి అని పిలువబడు తోంది. మిగతా పదకొండు శివరాత్రులను మాస శివరాత్రులంటారు. శివుడు లింగరూపంలో ఉద్భవించిన పుణ్యదినం మహాశివరాత్రి. అభిషేకప్రియు డయిన శివునికి తుమ్మిపూలు, జిల్లేడు పూలతోపాటు బిల్వదళా లంటే ఇష్టం. అంతేకాకుండా చతుర్ధశి తిధి ఆయనకు అత్యంత ప్రీతికరమైనది. మహాశివ రాత్రి నాడు శివునికి అభిషేకం, పగలు ఉపవాసం, రాత్రి జాగారణ చేసి భక్తితో కొలిచిన వారికి అనంతమైన పుణ్య ఫలాలు, సకల శుభాలు కలుగుతాయని చెబుతారు. అయితే కేవలం ఉపవాసం ఉంటూ జాగారం చేస్తే సరిపోదు. అనుక్షణం ఓం నమఃశ్శివాయ అనే శివపంచాక్షరి మంత్రాన్ని పఠిస్తూ.. మనసును పవిత్రంగా, ప్రశాంతంగా ఉంచుకోవాలి. మనసులో నేనే గొప్ప అనే అహంకారాన్ని పెట్టుకుని ఎన్ని పూజాలు చేసినా ఫలితం ఉండదు. అహంభావాన్ని వదలి, అహంకారాన్ని వీడి అందరిని సమభావంతో ప్రేమిస్తే శివుని కరుణా కటాక్షం తప్పక లభిస్తుంది. పూజా సమయంలో లింగాష్టకాన్ని పఠిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి. శివ రాత్రి రోజంతా శివాలయాలలో శంభో శంకర, హరహర మహాదేవ, ఓం నమఃశ్శివాయ అనే పంచాక్షరీ మంత్రంతో మారుమోగుతాయి. 'ఓం నమఃశ్శివాయ' అనే పంచాక్షరీ మంత్రం అజ్ఞానంధకారాన్ని పోగొట్టి మోక్షానిస్తుంది. ఈరోజు భక్తుల హృదయాలు శివతత్వంతో నిండిపోతాయి.




# ఐసిసిర్యాంకుల్లో టీమిండియా దూకుడు!

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ జట్టుపై వరుసగా రెండు వన్డేలు గెలిచిన టీమిండియా ఐసిసి ర్యాంకుల పరంగాకూడా దూసుకుపోతోంది. సిరీస్‌ను కోల్పోయిన కివీస్ వన్డేల్లో రెండోస్థానానికి పడిపోయింది. తాజాగా ఐసిసి విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో భారత్‌మూడోస్థానానికి ఎగబాకింది. ప్రస్తుతం ఇంగ్లండ్ 113 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంటే కివీస్, భారత్‌లు కూడా 113 పాయింట్లతో సమంగా ఉన్నప్పటికీ కొద్దిపాటి తేడాతో రెండుమూడుస్థానాల్లోకొనసాగుతున్నాయి. ఆస్ట్రేలియా 112, పాకిస్థాన్ 106 పాయింట్లతో టాప్ ఐదుస్థానాల్లో ఉన్నాయి. భారత్‌కివీస్ రెండో వన్డేకుముందు న్యూజిలాండ్ 115 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండేది. భారత్ 111 పాయింట్లతో ఐదోస్థానంలోకొనసాగేది. అయితే కివీస్ ఓడిపోవడం భారత్ విజయం సాధించడంతో ఇంగ్లండ్‌కు కలిసొచ్చింది. కివీస్‌ఖాతాలో రెండుపాయింట్లు కోతపడగా టీమిండియాకి 2పాయింట్లు అదనంగా యాడ్ అయ్యాయి. దీనితో భారత్‌మూడోస్థానంలోకి దూసుకువచ్చింది. కివీస్‌రెండోస్థానంలోకి పడిపోయింది. 24వ తేదీ జరిగే చివరి వన్డేలోనూ టీమిండియా విజయంసాధిస్తే అగ్రస్థానంలోకి దూసుకువెళుతుంది. అలాగే వచ్చేనెలలో ఆస్ట్రేలియాతోజరిగే నాలుగు టెస్టులసిరీస్‌నూ భారత్ సొంతంచేసుకుంటే సుదీర్ఘఫార్మాట్‌లోనూ అగ్రస్థానంలోకి వచ్చే ఛాన్స్ ఉంది. కివీస్‌పై డబుల్‌సెంచరీసాధించిన శుభ్‌మన్‌గిల్ 6724 పాయింట్లతో ఏకంగా పదిర్యాంకులు ఎదబాకి 26వ స్థానంలోకి వచ్చాడు. స్టార్‌బ్యాటర్ విరాట్‌కోహ్లీ 750పాయింట్లతో నాలుగుస్థానాలు మెరుగుపడి నాలుగోస్థానంలోకివచ్చాడు. టి20ల్లో మాత్రం సూర్యకుమార్ యాదవ్ 908 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.




## బయోపిక్‌నుంచి తప్పుకుంటున్నా!

### పాక్ మాజీ పేసర్ షోయబ్ అఖ్తర్

**కరాచి:** రావల్పిండి ఎక్స్‌ప్రెస్‌గా ముద్రపడిన పాకిస్థాన్ పేసర్ షోయబ్ అఖ్తర్ బయోపిక్ తీస్తుండటంపై ఆయన అగ్రహం వ్యక్తంచేసారు. తన జీవితకథ ఆధారంగా రావల్పిండి ఎక్స్‌ప్రెస్ బయోపిక్‌నిర్మిస్తున్నారు. ఏడాదిచివరిలో ఈచిత్రం విడుదకావాలి. అయితే ఈప్రాజెక్టునుంచి తానువైదొలుగుతున్నట్లు అక్తర్‌ప్రకటించాడు. రావల్పిండి ఎక్స్‌ప్రెస్ రన్నింగ్ అగనెస్ట్‌ది ఆడ్స్ పేరిట చిత్రాన్ని ప్రకటించారు.

మోషన్‌పోస్టర్‌కూడా అక్తర్ విడుదలచేసాడు. ఈ చిత్రం ఈ ఏడాది నవంబరు 13న విడుదకావాల్సి ఉంది. అయితే ఈలోపే అక్తర్ ప్రాజెక్టు నుంచి తప్పుకుంటున్నట్లు సోషల్‌మీడియాలోప్రకటించాడు. మరోవైపు ఈబయోపిక్‌కొనసాగించినా తనపేరుపయోగించినా తన జీవితానికి సంబంధించిన ఘటనలు వాడుకున్నా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించాడు చాలారోజులపాటు జాగ్రత్తగాపరిశీలించిన తర్వాతనే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. రావల్పిండిఎక్స్‌ప్రెస్‌నుంచివైదొలుగుతున్నాను. రకచ్చితంగా ఇది నా కలల ప్రాజెక్టే ఇందులో కొనసాగడానికే ప్రయత్నించా కానీ అనుకున్నట్లు జరగలేదు. ఒప్పంద ఉల్లంఘనలుజరిగాయి. విభేదాలు పరిష్కరించలేదు. దీనితో నేను ఈ చిత్రంతో నాబంధాన్ని తెంచుకుంటున్నాను చట్టపరమైన అన్ని నిబంధనలు పాటించాకే ఈప్రాజెక్టునుంచి వైదొలిగినట్లు వెల్లడించారు. 46 టెస్టులు, 163 వన్డేలు,1 5 టి20లు ఆడిన అఖ్తర్ క్రికెట్‌లో ఆతడు సాధించిన వికెట్ల కంటే ఆతడు వేసిన అత్యంత వేగవంతమైన బంతులద్వారానే పేరుతెచ్చుకున్నాడు. ఆతడు 161.3 కిలోమీటర్ల వేగంతో బంతిని విసిరిన రికార్డు అక్తర్‌పేరిట ఉంది. అందుకే ఆతడిని రావల్పిండి ఎక్స్‌ప్రెస్ అని పిలుస్తారు.

## ఆసీస్‌గ్రాండ్‌స్లామ్‌లో ఇగాస్వీటెక్ ఓటమి!



**మెల్‌బోర్న్:** టెన్నిస్‌కు పెట్టిందిపేరుగా నిలిచిన ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరుగుతున్న ఆసీస్ ఓపెన్‌గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో సంచలనాలు నమోదవుతున్నాయి. పురుషులసింగిల్స్‌లో ఇప్పటికే డిఫెండింగ్ ఛాంపియన్ రాఫెల్‌నాదల్ ఓటమి చవిచూడగా మహిళల సింగిల్స్ విభాగంలో వరల్డ్‌నంబర్ వన్‌క్రీడాకారిణి ఇగా స్వీటెక్ కూడా అదే బాటలోనడిచింది. ఆదివారంజరిగిన నాలుగో రౌండ్‌లో స్వైటెక్ 4:6, 4:6 తేడాతో ఎలెనా రెబాకినా చేతిలో ఓటమిపాలయింది. కేవలం గంటన్నరలోనేముగిసిన ఆట విజేతను తేల్చింది. తొలిసెట్ కోల్పోయిన స్వీటెక్ రెండోసెట్లో పుంజుకుంటుందని అంచనా వేసారు. పేలవమైన ఆటతీరుతో మూల్యం చెల్లించింది. రెబాకినా గత ఏడాది వింబుల్డన్ గెలిచి సత్తా చాటింది. ఆసీస్ ఓపెన్‌లోనూ అదేజోరుచూపిస్తోంది. రెబాకినా జెలెనా ఓస్టాపెంకో, కోకోగాఫ్‌లమధ్య జరిగేమ ఆ్యచ్ విజేతతో క్వార్టర్‌ఫైనల్స్‌లో తలపడుతుంది. అటుపురుషుల సింగిల్స్‌లో గ్రీస్ ఆటగాడు స్టెఫానో సిట్సిపాస్ క్వార్టర్స్‌కు ప్రవేశించాడు. మూడోసీడ్ సిట్సిపాల్ ఆదివారం ఐదుసెట్లపాటు కొనసాగిన మ్యాచ్‌లో6:4,6:4, 3:6, 4:6, 6:3 తేడాతో ఇటలీకి చెందిన జానిక్ సిన్నర్‌పై గెలిచాడు. తొలిరెండుసెట్లు సులువుగా నెగ్గిఇన సిట్సిపాస్‌కు తర్వాత రెండుసెట్లలో సిన్నర్‌నుంచి మంచి ప్రతిఘటన ఎదురయింది. సిన్నర్ వరుసగా రెండుసెట్లు నెగ్గి మ్యాచ్‌ను ఐదోసెట్‌కు లాక్కెళ్లాడు. అయితే సిట్సిపాస్ తనట్రేడ్‌మార్క్‌పవర్‌గేమ్‌తో సిన్నర్‌నుంచి మ్యాచ్‌ను లాగేసుకోగలిగాడు. చివరిసెట్‌లో భార్కీసర్వీసులు బలమైన గ్రౌండ్‌షాట్లతో సిన్నర్‌ను అచేతనంగా మార్చగలిగాడు.

## 'రెండో వన్డే ఓటమి కివీస్‌ను వెంటాడుతోంది'



రాయ్‌పూర్: భారత్‌తోజరిగిన రెండో వన్డేలో న్యూజిలాండ్ అత్యంత ఘోరంగా ఎదుర్కొన్న ఓటమి వారిని వెంటాడుతుందని మాజీ క్రికెటర్ ప్రముఖ బ్యాటింగ్‌కోచ్ సంజయ్ బంగర్ అన్నారు. కేవలం రెండు వికెట్లునష్టానికి 179 పరుగులుచేసి టీమిండియా విజయం సాధించింది. దీనిపై బంగర్ మాట్లాడుతూ ఇలాంటి ఓటములుఏజట్టుకైనా పీడకలలేనని అన్నాడు. ఇవి చాలా కాలం ఆ జట్టును వెంటాడి తీరతాయని అన్నారు న్యూజిలాండ్ అంటేనే సీమ్‌పిచ్‌లు గుర్తొస్తాయని, అలాంటిజట్టును భారత పేసర్లు ఇబ్బందిపెట్టడం అనేది చాలా కఠినమైన వాస్తవమని బంగర్‌చెప్పాడు. కివీస్‌జట్టు జీర్నంచేసుకోడం కుదరదని, వరుసగా రెండు మ్యాచ్‌ల్లో భారత పేసర్లు ఆజట్టును ఇబ్బందిపెట్టడం సాధారణవిషయం కాదని అన్నాడు. కివీస్ బ్యాటర్లకు భారత బౌలర్లందరూ చిక్కులు తెచ్చారని, భవిష్యత్తులో రెండు జట్లు ఏదైనా నాకౌట్‌మ్యాచ్ ఆడితే ఈపీడకల వాళ్లను కూర్చోనీయదని అన్నారు. ఇది ఆటగాళ్ల మనసులపై మానసికఒత్తిడిని పెంచుతుందన్నాడు. భారత జట్టును ఓడించడం అసాధ్యం అనిపిస్తుందని అన్నాడు. ఇలాంటి విజయాలు ఓడిన జట్టుపై చాలా కాలం ప్రభావంచూపిస్తాయని బంగార్ వివరించాడు. భారత పేసర్లు తమను ఇబ్బందిపెట్టారన్న నిజం కివీస్‌జట్టు చాలాకాలం జీర్ణించుకోలేదని, వరుసగా రెండు మ్యాచ్‌ల్లో భారత పేసర్ల దెబ్బకు ఆ జట్టు విలవిల్లాడటం ఆజట్టు ఇపుడిపుడే మరిచిపోలేదని స్పష్టంచేసాడు.

# 5జితో భారీగా పెరిగిన కాల్‌డ్రాప్స్!

**ముంబై, జనవరి 22:** 5జి మొబైల్ నెట్‌వర్క్ వినియోగదారులు ప్రతి ఇద్దరిలో ఒకరు కాల్ డ్రాప్స్, కనెక్షన్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుతం టెలికం కంపెనీలు సాధ్యమైనంత ఎక్కువగా 5జిని అన్ని




ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయి. కానీ నాణ్యత విషయంలో వినియోగదారుల అంచనాలను ఏ మాత్రం అందుకోలేకపోతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాలకు మాత్రమే పరిమితమైన ఈ సమస్యలు ఇప్పుడు ఢిల్లీ, ముంబై సహా మెట్రో నగరాలకు కూడా విస్తరించాయని వినియోగదారులు పేర్కొంటున్నారు. దేశంలోని 185 జిల్లాల్లో మొత్తం 34 వేల మంది మొబైల్ వినియోగదారులపై లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సర్వే నిర్వహించింది. వారిలో 11వేల మంది 5జి వినియోగదారులు కాగా మిగిలిన వారు 3జి/4జి ఉపయోగిస్తున్నారు. మొత్తం 5జి వినియోగదారుల్లో వారిలో సగం మంది తమ కాల్స్‌లో 25 శాతానికిపైగా కాల్ కనెక్షన్, కాల్ డ్రాప్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు అందులో చెప్పారు. తమ కాల్స్‌లో 50శాతానికిపైగా ఇదే విధమైన నాణ్యతా ఇబ్బందులు అనుభవిస్తున్నట్లు సర్వేలో పాల్గొన్న సగం మంది పేర్కొన్నారు. సేవల్లో నాణ్యతా లోపంపై టెలికం కంపెనీలు లోతైన విశ్లేషణ చేసుకోవాల్సిన అవసరం ఉందని సర్వే అభిప్రాయ పడింది. వివిధ రకాల సేవల వినియోగంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలంది. అక్టోబర్‌లో 5జి సేవలు ప్రారం భించినప్పుడు, 58 శాతం మొబైల్ వినియోగదారులు కాల్ కనెక్షన్, కాల్ డ్రాప్ విషయంలో మెరుగుదలని ఆశిస్తున్నట్లు చెప్పారు. 51శాతం మంది డేటా వేగం కోసం ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారని వెల్లడించింది. 5జి అనంతరం డేటా వేగం మెరుగుపడినట్లు అనేక మంది భావించడం శుభసూచికంగా కనిపిస్తుండగా, నాణ్యత విషయంలోనే ప్రభు త్వం, టెల్కోలు తగు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. టెలికం ఆపరేటర్లతో టెలికమ్యూనికేషన్స్ విభాగం అధికారులు గత నెలలో సమావేశం నిర్వహించారు. సేవలు, ప్రమా ణాల నాణ్యతను మెరుగుపరచాలని కంపెనీలను కోరారు. ప్రభుత్వ తరఫున పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఫోన్ల నాణ్యతాలోపం, చట్టవిరుద్ధంగా అక్రమ బూస్టర్ లు, జామర్ల వినియోగమూ కాల్ డ్రాప్స్, డేటా సేవలపై తీవ్ర ప్రభావితం చూపుతున్నట్లు టెల్కోలు అభిప్రాయ పడ్డారు.

## నిమిషం ఇంటర్ నెట్ ఆగితే ఎంతో నష్టం!

**న్యూఢిల్లీ, జనవరి 22:** భోజనం లేకుండా మనిషి బతకొచ్చేమో కానీ సోషల్ మీడియాపుణ్యమా అని ఇంటర్ నెట్ లేనిదే క్షణం గడపడం లేదు. అదే కొంతకాలం పాటు పూర్తిగా అంతర్జాల సేవలు ఆపేస్తే, తలచుకోవడానికే భయమేసోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్నెట్ షట్ డౌన్‌కు సంబంధించిన డేటాను 'టాప్10విపిఎన్' అనే సంస్థ విశ్లేషించింది. ఆయా సమయాల్లో అంతర్జాల వినియోగం నిలిపివేయడం వల్ల ఎంత మేర నష్టం జరిగిందో పేర్కొంటూ ఓ నివేదికను విడుదల చేసింది. కోట్లాది మంది వినియోగిస్తున్న గూగుల్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టా సేవలు ఆగిపోతే అన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం పడిపోతుందో చుద్దాం. భారత్‌లో 2022కిగానూ 1,533 గంటలు ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడం వల్ల 184మిలియన్ డాలర్లకుపైగానష్టపోయినట్లు టాప్10 విపిఎన్ తెలిపింది. అంటే మన కరెన్సీలో దాదాపు నిమిషానికి లక్షా 63వేల రూపాయలన్న మాట. 2021లో 1,157 గంటలకుగాను ఈ ఖర్చు 582.8 మిలియన్ డాలర్లుగా తేలినట్లు పేర్కొంది.




ప్రపంచ వ్యాప్తంగా 2022లో 50వేల95 గంటలకుగాను మొత్తం 23.8బిలియన్ డాలర్లు ఖర్చయినట్లు పేర్కొంది. 2021తో పోలిస్తే ఇది 45 శాతం అధికం కావడంవిశేషం. ఇందులో మొదటి స్థానాన్ని రష్యా ఆక్రమిం చగా, ఇరాన్, కజకిస్థాన్‌లు వెనువెంటనే ఉన్నాయి. పరిస్థితులకు అనుగుణంగా ఇంట ర్నెట్ షట్‌డౌన్‌పై ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేస్తుంటాయి. ఆయా జిల్లాలు,నగరాలు, గ్రామాల్లో కూడా అల్లర్లు, శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశమున్న చోట ప్రభుత్వాలే అంతర్జాల వినియోగాన్ని కొంత కాలం పాటు పూర్తిగా అడ్డుకుంటాయి. 2019నుంచి చూస్తే 53 దేశాల్లో ప్రధానంగా 380 సార్లు ఇంటర్నెట్ షట్‌డౌన్‌లు జరిగాయి. తద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు 41.5 బిలియన్ డాలర్ల నష్టం జరిగినట్లు అంచనా. దేశంలో 2022కి గాను 120 మిలియన్ల, 2021లో 59 మిలియన్ల జనాభా ఈ ఇంటర్నెట్ సేవలు నిలిపివేత వల్లప్రభావితమయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా ఈసంఖ్య 710మిలియన్లుగా ఉంది. 2021తో పోలిస్తే 41శాతం అధికం. మొత్తం సోషల్ మీడియా 82 గంటలు బ్లాక్ చేయబడగా, ఎక్కువగా నిలిపి వేసిన సామాజిక మాధ్యమంగా ట్విట్టర్ రికార్డు సృష్టించింది.

వాణిజ్యం

## టెక్నాలజీపై స్టాక్ బ్రోకర్ల ఫోకస్

**న్యూఢిల్లీ, జనవరి 22:** వ్యాపార సేవల్లో టెక్నాలజీ వినియోగాన్ని గణనీయంగా పెంచుకోవడంపై అత్యధిక శాతం స్టాక్ బ్రోకర్లు దృష్టిపెడుతున్నారు. ఇందులో భాగంగా తమ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) బృందంలో ఉద్యోగుల సంఖ్యను పెంచుకునే యోచనలో ఉన్నారు. బ్రేకరేజీ సంస్థల సమాఖ్య అసోసియేషన్ ఆఫ్ నేషనల్ ఎక్ఛేంజెస్ మెంబర్స్ ఆఫ్ ఇండియా (ఎఎన్ఎంఐ) నిర్వహించిన సర్వేలో సుమారు 71శాతం బ్రోకరేజీలు ఈ అభిప్రాయాల ను వెల్లడించాయి. ఎఎన్ఎంఐలో 900 సంస్థలకు సభ్యత్వం ఉంది. స్టాక్ బ్రోకింగ్ పరిశ్రమలో ఆర్థిక సాంకేతికత ల పాత్ర, వాటి వల్ల ఒనగూరుతు న్న ప్రయోజనాలపై ఎఎన్ఎంఐ గత నెలలో స్టాక్‌టెక్ సర్వేను నిర్వహించింది. అధునాత రీతు ల్లో సైబర్ దాడులు తరచుగా జరుగుతున్న నేపథ్యంలో వాటి బారిపడకుండా తమను, కస్టమర్లను రక్షించుకునేందుకు ఆర్థిక సంస్థలు టెక్నాలజీపై మరింతగా ఇన్వెస్ట్ చేయాల్సి వస్తోందని ఇందులో వెల్లడైంది. గతేడాది 39శాతం స్టాక్‌బ్రోకింగ్ కంపెనీలు ఐటి సంబంధ సమస్యలు ఎదుర్కొన్నాయి. ఎక్కువగా సాంకేతికతతో పనిచేసే ఫిన్‌టెక్ కంపెనీలు పెరుగుతుండడంతో వాటితో దీటుగా పోటీపడేందుకు సాంప్రదాయ ఆర్థిక సంస్థలు కూడా తమ టెక్నాలజీ సామర్థ్యాలను



పెంచు కోవాల్సి వస్తోంది. 2022-23లో సగటున 30శాతం పెట్టుబడులు సాంకేతికతపైనే వెచ్చించవచ్చని అంచనాలు ఉన్నాయి. సర్వే ప్రకారం వ్యాపార ప్రక్రియల్లో 33శాతం భాగం ఫిజికల్ నుంచి డిజిటల్‌కు మారాయి. డిజిటల్‌కు మారడం వల్ల ట్రేడింగ్ లావాదేవీల సమర్థత, వేగం పెరగడం, వ్యయాల తగ్గుతుండడం, అందుబాటులో ఉండే పరిస్థితి మెరుగుపడడం వంటి అంశాలు ఇందుకు కారణం.

## ప్రభుత్వ బ్యాంకుల్లో 'ఇన్వెస్కో' పెట్టుబడులు

**ముంబై, జనవరి 22:** ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ డిసెంబరు 2022లో బ్యాంకు ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకుల్లో వాటాలను కొనుగోలు చేసింది. డిసెంబర్ 31, 2022 నాటికి అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ షేర్ హోల్డింగ్ డేటా ప్రకారం, ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 56,061 బ్యాంకు షేర్లను కొనుగోలు చేసింది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 3,21,764 షేర్లను కొనుగోలు చేసింది. ఈ రెండు స్టాక్‌లు కాకుండా, ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ తన పోర్ట్‌ఫోలియోలో మరో ఆరు స్టాక్‌లను జోడించింది. ఆరు కొత్త పోర్ట్‌ఫోలియో స్టాక్‌లలో గెయిల్, బెర్గర్ పెయింట్స్, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఉన్నాయి. గత కొన్ని నెలల్లో పిఎస్‌యు బ్యాంకు షేర్లు పెట్టుబడిదారులకు భారీ రాబడిని అందించాయి. డాలర్ రేట్లు పెరగడం వల్ల క్రెడిట్ లైన్ కోసం విదేశాలకు మారిన పెద్ద కార్పొరేట్లు తమ ప్రాజెక్టు లకు క్రెడిట్ లైన్ కోసం ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకుల వైపు చూడవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బిఐ రెపోరేటు పెంచు తుండడంతో పిఎస్‌యు బ్యాంకులకు సంబంధించి మార్కెట్ సెంటిమెంట్లు సానుకూలంగా ఉన్నాయి. 2023 బడ్జెట్‌కు ముందు పిఎస్‌యు బ్యాంకు షేర్లలో పెరుగుదలను ఆశిస్తున్నట్లు మోతీలాల్ ఓస్వాల్‌లోని డెరివేటివ్ అండ్ టెక్నికల్ అనలిస్ట్ చెప్పారు.

## మారిన ఫిక్స్‌డ్ డిపాజిట్ రూల్స్..

**న్యూఢిల్లీ, జనవరి 22:** బ్యాంకింగ్ రంగం లో అన్ని రకాల విధాన పరమైన నిర్ణయాలను రిజర్వ్ బ్యాంకు తీసుకుంటుంది. అయితే ఈ క్రమంలో బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూల్స్ మారిన విషయం చాలా మందికి తెలియదు. గతంలో డిపాజిట్ చేసిన కాల వ్యవధి పూర్తైతే బ్యాంకు ఆటోమెటిక్‌గా అదే కాలానికి వాటిని తిరిగి రీ డిపాజిట్ చేసేది. దీనివల్ల పెట్టుబడిదారులకు ప్రయో జనం కలిగేది. కానీ మారిన రూల్స్ ప్రకారం ఇలా చేస్తే నష్టపోవాల్సి ఉంటుంది. భారత సెంట్రల్ బ్యాంకు గతకొన్ని నెలలుగా తన వడ్డీరేట్లను పెంచుకుంటూ పోతోంది. అయితే ఈ సమయంలో వడ్డీ నష్టపోకుండా ఉండాలం టే మారిన ఫిక్స్‌డ్ డిపాజిట్ రూల్స్ మనం తప్పక తెలుసుకోవాల్సిందే. లేదంటే నష్టాన్ని తప్పక భరించాల్సి ఉంటుంది. ఆర్‌బిఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ నియమాలను మార్చింది. మారిన నిబంధనల ప్రకారం, ఇప్పుడు మీరు మెచ్యూరిటీ పూర్తయిన తర్వాత ఆ డబ్బు మొత్తాన్ని క్లెయిమ్ చేయకపోతే దానిపై గతంలో కంటే తక్కువ వడ్డీ పొందుతారు. అది మీ మామూలు సేవింగ్ అకౌంట్ బ్యాలెన్స్‌పై బ్యాంకు చెల్లించే తక్కువ వడ్డీకి సమానమైనదిగా ఉంటుంది. ప్రస్తుతం వడ్డీరేట్లు టర్మ్ డిపాజిట్లపై గరిష్టంగా 9% వరకు ఉండగా, సేవింగ్స్ ఖాతాలకు చెల్లించే వడ్డీ దాదాపు 4% వరకు ఉంది. రిజర్వ్ బ్యాంకు తెచ్చిన మార్పులు దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వాణిజ్య బ్యాంకులు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు, సహకార బ్యాంకులు, ప్రాంతీయ బ్యాంకుల్లో చేసే డిపాజిట్లకు వర్తిస్తుం ది. మారిన రూల్స్ ప్రకా రం డిపాజిట్ కాలం ముగిసిన తర్వాత డిపా జిటర్ దానిని క్లెయిమ్ చేయకపోతే దానికి సేవిం గ్స్ అకౌంట్‌కు చెల్లించే వడ్డీరేటు లేదా మెచ్యూర్డ్ ఎఫ్‌డిలకు సూచించిన వడ్డీరేటులో ఏది తక్కువై తే దానిని సదరు బ్యాంకు చెల్లిస్తుంది. దీని వల్ల మన డబ్బు బ్యాంకు వద్దే ఉన్నప్పటికీ, వడ్డీ ఆదాయాన్ని నష్టపోవాల్సి ఉంటుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.